సంపుటి: 78 సంచిక: 18 పుటలు: 52

జాగృతి

వెల: ₹20/-

కలి 5127 - శ్రీ విశ్వావసు మాఘ బహుళ చతుర్దశి

16-22 ఫిబ్రవరి 2026

వికసిత భారత్ ఆర్థికవ్యవస్థలో

ఆలయ వృత్తుల పునరుజ్జీవన విప్లవం

ఆ వైకల్యాలకు బాల్యం బలికారాదు!

PRIMARY Child Deve

సక్షమ్ తెలంగాణ ప్రాంత సంరక్షక్ డాక్టర్ వేదప్రకాశ్‌తో ముఖాముఖి..

సమదృష్టి, క్షమతా వికాసం మరియు అనుసంధాన్ మండలి

సక్షమ్

Regn.No: 75/2018

(దివ్యాంగుల కోసం పనిచేస్తున్న అఖిల భారత సంస్థ)

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.250/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.151/-

వెల : ₹.800/900 : 999/1200

వెల : ₹.100/-

వెల : ₹.150/-

వెల : ₹.99/-



వెల:₹.1598/- సెట్



వెల:₹.449/-



వెల :₹.450/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

హింస నుంచి శాంతి వైపు.. బస్తర్ పండుమ్

బస్తర్ పండుమ్ ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగే ఒక ప్రముఖ ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవం. స్థానిక ఆదివాసీ జీవన విధానాలను సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన గొప్ప వేదిక. ఇది ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఆదివాసీ యువతను వారి మూలాలతో మళ్లీ అనుసంధానం చేసే ఒక మాధ్యమంగా పనిచేస్తుంది. ఇది 2024లో మొదలైన ఈ ఉత్సవం త్వరగా బస్తర్ ప్రాంతానికి ఒక ముఖ్యమైన సాంస్కృతిక వేదికగా మారింది. 2026లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు దశల్లో జరిగింది. జనవరి నుండి ఫిబ్రవరి వరకు వివిధ స్థాయిల్లో పోటీలు జరిగాయి. 12 సాంస్కృతిక విభాగాల్లో పోటీలు జరిగాయి. ఇందులో బస్తర్ సాంప్రదాయ నృత్యాలు, పాటలు, సంగీత వాయిద్యాలు (మందర్, ఫ్లూట్ వంటివి), నాటకాలు, వేషధారణ, సాంప్రదాయ ఆహారాలు, హస్తకళలు (చెక్క, వెదురు, లోహాలతో తయారుచేసినవి), అడవి ఆధారిత మందులు, సంప్రదాయాలు వంటివి ఉన్నాయి. మునుపటి సంవత్సరాల్లో 7 విభాగాలు మాత్రమే ఉండగా, 2026లో 5 కొత్త విభాగాలను జోడించారు. దీనివల్ల ఆదివాసీ కళలు, సంస్కృతి మరింత విస్తృతంగా ప్రదర్శితమయ్యాయి. ఈ ఉత్సవంలో ఏడు జిల్లాలు, 1,885 గ్రామ పంచాయతీలు, 32 బ్లాక్‌ల నుండి దాదాపు 55,000 మంది పాల్గొన్నారు. 84 బృందాలకు చెందిన 700 మందికి పైగా కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఇది బస్తర్ ప్రాంతంలో భారీ ఉత్సాహాన్ని సృష్టించింది. ఈ ఉత్సవం మాతృదేవత మా దంతేశ్వరి ఆలయ పవిత్ర భూమిపై జరిగింది. ఇది బస్తర్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచింది. హింస నుండి శాంతి, సంస్కృతి వైపు ప్రయాణాన్ని సూచిస్తుంది.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

భారత సైనికదళాల మాజీ ప్రధానాధికారి జనరల్ మనోజ్ ముకుంద్ నరవణే అచ్చుకాని పుస్తకం ఇప్పుడు పార్లమెంట్‌లో యుద్ధం సృష్టించింది. అపజయం తప్పని ఈ యుద్ధాన్ని విపక్షనేత రాహుల్ గాంధీ మొదలుపెట్టారు. భారత్–చైనా సరిహద్దులలోని గల్వాన్‌లోయలో పొరుగు దేశ సైనికులను తిప్పికొట్టి, (2020) సాధారణ పరిస్థితులు సృష్టించినందుకు సైన్యాన్ని అభినందించాలా? అందుకు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రభుత్వాన్ని అభిశంసించేందుకు సందు చూడాలా? ఈ ఇంగిత జ్ఞానం పూర్తిగా నశించినందువల్లనే ప్రతిపక్షం ఆరురోజుల పాటు సభా సమయాన్ని వృధా చేసింది. 'ఫోర్ స్టార్స్ డెస్టినీ' పేరుతో జనరల్ నరవణే పుస్తకంలో కనిపించిన ఒక వాక్యానికి పూర్తిగా వక్రభాష్యం చెప్పిన రాహుల్, మరో అవాంఛనీయ చర్చకు కారణమయ్యారు. సరిహద్దులను కాపాడే సైనికులను నాడు అవమానించి, వారి విజయానికి కారణమైన ప్రభత్వాన్ని నేడు పార్లమెంట్‌లో దోషిగా నిలిపేయత్నం చేస్తున్నారు. ఫిబ్రవరి 2న ఈ రగడ మొదలయింది.

స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాల తీవ్ర అభ్యంతరాల మధ్య కూడా, సభా నిబంధనలను పూర్తిగా గాలికి వదిలి, ఆ పుస్తకంలోని కొన్ని వాక్యాలను రాహుల్ చదివి వినిపించారు. ఇంకా అచ్చుకాని పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించడం నిబంధనలకు వ్యతిరేకమని స్పీకర్, మంత్రులు పదే పదే చెప్పారు. అయినా రచ్చబండ దగ్గరి చిల్లర నాయకుడిలాగే రాహుల్ తన ధోరణిని వీడలేదు. అక్కడి పరిస్థితికి తగిన విధంగా మీరే నిర్ణయం తీసుకోవలసింది అంటూ ప్రభుత్వం తనను ఆదేశించిందని జనరల్ నరవణే రాశారు. దీనికే మోదీ ప్రభుత్వం సైన్యం మీదకు బాధ్యతను నెట్టివేసి చేతులు దులిపేసుకుందని రాహుల్ కాకిగోల చేశారు. ఈ పనికిమాలిన, జాతి వ్యతిరేక వాదనకు మిగిలిన విపక్షాలు వహ్వా అంటున్నాయి. దీనికి విపక్షం ఇస్తున్న జుగుప్సాకర సమాధానం–ఇది సైనిక వ్యవహారాలలో పారదర్శకత కోసం ప్రయత్నమట. అందుకు చర్చ మార్గమట.

తాను రచన పూర్తి చేశానని, ప్రచురణ గురించి చర్చలు నడుస్తున్నాయని సాక్షాత్తు జనరల్ నరవణే ప్రకటించారు. నరవణే రచన ఇంకా ఏ రూపంలోను వెలువడలేదని ముద్రణకు సిద్ధపడిన పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా సంస్థ ఫిబ్రవరి 9న వివరణ ఇచ్చింది. అసలు అచ్చుకాని ఈ పుస్తకం రాహుల్ చేతికి ఎలా వచ్చిందన్న

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు మాఘ బహుళ చతుర్దశి

లోపలి పేజీలలో...

6లో

ముఖపత్ర కథనం

వికసిత భారత్ ఆర్థికవ్యవస్థలో ఆలయ వృత్తుల పునరుజ్జీవన విప్లవం

ధారావాహిక నవల

23 గణపతిదేవుడు

- మత్తి భానుమూర్తి

20లో

ముఖాముఖి

ఆ వైకల్యాలకు బాల్యం బలికారాదు!

26లో

జాగృతి

సంపాదకీయం

ప్రశ్నకు దీనితో పదును పెరిగింది. ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రతిపక్షనేతకు మాట్లాడే అవకాశం లేదని కాంగ్రెస్ మిత్రపక్షాలు చెబుతుంటే, ఆ పార్టీ నేత పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. అది ఇంకా అచ్చుకాకున్నా, ఇలాంటి ఒక పుస్తకం ఉన్నదీ అని యువతకు తెలియచేయడానికే పార్లమెంట్‌లో ప్రదర్శించానని ఆయన ఉవాచ. ఈ అబద్ధాల కోరును నమ్మి సభలో అల్లరకు దిగిన ఎనిమిది మంది ఎంపీలు బహిష్కరణకు గురయ్యారు. బడ్జెట్ చర్చకు సమాధానం ఇవ్వవలసిన ప్రధాని మోదీ మీద ఫిబ్రవరి 4న అవాంఛనీయ చర్యకు దిగడానికి కొందరు ప్రయత్నించారని, అందుకే ప్రధాని సభకు హాజరు

విలువలు లేని విపక్షం

కాకుంటే మంచిదని సలహా ఇవ్వవలసి వచ్చిందని స్పీకర్ ప్రకటన కూడా దీని కొనసాగింపు. ఫిబ్రవరి 10వ తేదీన కూడా మరొక ఎనిమిది మంది కాంగ్రెస్ మహిళా ఎంపీలు ప్రధాని స్థానం దగ్గరకు వచ్చి రచ్చ చేసి, స్పీకర్‌కు అందిన సమాచారం అబద్ధం కాదని రుజువు చేశారు. దీనికి పరాకాష్ట స్పీకర్ మీద అవిశ్వాస తీర్మానం యోచన.

భద్రతా దళాల అధికారుల అనుభవాలు, యుద్ధం వివరాలు వంటి అంశాలతో రచనలు కొత్త కాదు. అయితే అవి రక్షణ మంత్రిత్వ శాఖ పరిశీలన తరువాత మాత్రమే అచ్చుకు అనుమతి పొందే సంప్రదాయం ఉంది. అలాంటిది, జనరల్ నరవణే పుస్తకం కొన్ని వెబ్‌సైట్‌లలో పీడీఎఫ్ రూపంలో ఎలా అందుబాటులోకి వచ్చిందో తప్పక దర్యాప్తు చేయవలసిందే. ఇందులో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల బాధ్యత ఎంత? ప్రచురణకర్తల సంజాయిషీ వంటివి తప్పనిసరిగా జాతికి తెలియవలసిందే. ఈ పుస్తకం లభ్యత మీద కొన్ని సందేహాలు ఉండక తప్పదు. ఇదే పుస్తకం అందుబాటులో ఉందనీ, ధర రూ. 699 అనీ జనవరి, 2024లో కొన్ని చోట్ల సమాచారం వచ్చినా, ఇప్పుడు కనపడడం లేదని వార్తలు వచ్చాయి. కాబట్టి ఈ చౌర్యం గురించి చేపట్టబోయే దర్యాప్తునకు ప్రాధాన్యం ఉంది. పైగా రక్షణ రంగం, సరిహద్దులు, అగ్నిపథ్ పథకం, కొన్ని సైనిక, రాజకీయ నిర్ణయాల గురించిన ప్రస్తావనలు ఉన్న పుస్తకం. ఇలాంటి పుస్తకాలు గతంలోను వచ్చాయి. ఇదే ఆఖరిదీ కాదు. యుద్ధ అనుభవాలు, సరిహద్దు వాతావరణంలో ఎదురయ్యే అనుభవాలు నమోదు కావడం అనివార్యం. కానీ వీటికి వక్రభాష్యాలు వెలగబెట్టి, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడం ద్రోహం. ఒకటి వాస్తవం. రాహుల్ ఒక పుస్తకం పార్లమెంట్‌లో ప్రదర్శించారు. కానీ బీజేపీ సభ్యుడు నిశికాంత్ దూబె పది పుస్తకాల పేర్లు చెప్పారు. అవన్నీ కాంగ్రెస్ పార్టీ పరువును పాతాళానికి నెట్టినవే. ఎడ్వినా, నెహ్రూల గురించిన పుస్తకం అందులో ఒకటి. ఇంకా అచ్చుకానప్పటికీ నరవణే పుస్తకం మీద హక్కులు తమవే కాబట్టి, అందులో ఒక్క వాక్యమైనా తమ అనుమతి లేకుండా వినియోగించుకుంటే చట్టబద్ధమైన చర్యలు తప్పవని పెంగ్విన్ ఇండియా ప్రకటించింది. అదెలాంటి చర్య తీసుకుంటుందో చూడాలి. ఇంత నీతిమాలిన చర్యకు పాల్పడిన తరువాత రాహుల్ ఇంకా సభలో తలెత్తుకుని తిరగగలరా? అన్న ప్రశ్న అనవసరం. ఇంతకు ముందు కోర్టులు ఆయన వాచాలత్వం గురించి ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినప్పటికీ ఆయన నిస్సిగ్గుగా దులిపేసుకున్నారు. ఏమైనా గల్వాన్‌లో చైనా, చట్టసభలో కాంగ్రెస్ ఓడిన మాట నిజం

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే రోజుకి అంతర్జాతీయ మీడియాలో ఒక వార్తను ప్రచురించే ఏర్పాటు చేసి, సభా కార్యకలాపాలకు అడ్డంపడే దుశ్చర్యను కొన్నేళ్ల పాటు సాగించిన చరిత్ర కాంగ్రెస్‌ది. అవన్నీ అబద్ధాలనే తేలాయి. రాహుల్ వంటి బాధ్యత లేని నాయకుడికి ఇదీ అలాంటి వాటి మధ్య ఒకటి కావచ్చు. కానీ ఇలాంటివి దేశానికి మంచిది కాదు. కాబట్టి రాహుల్ వంటి నాయకుడు కూడా దేశానికీ, రాజకీయాలకీ మంచిది కాదు. అంటే కాంగ్రెస్ ముక్త భారత్‌కు తక్షణమే వాస్తవరూపం ఇవ్వాలి. ★

38లో

కథ

కిక్

- పుట్టగంటి గోపీకృష్ణ

(ఈ వారం 'గళమెత్తిన గతం' ఇవ్వలేకపోతున్నాం)

కేరళలో పెరుగుతున్న బీజేపీ పలుకుబడి (జాతీయం) - 12
క్వాంటం వ్యాలీ ఓ సువర్ణ అధ్యాయం (ఆంధ్రప్రదేశ్) - 14
సమగ్ర వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం (బడ్జెట్ 2026-27) - 16
వికసిత భారత్ కోసమే జీ రామ్ జీ (ఉపాధి) - 18
విద్యావిధాన స్ఫూర్తితో అమ్మభాషలో బోధన (ప్రత్యేక వ్యాసం) - 24
ఒప్పందాల యుగపురుషుడు మోదీ (సౌరమానం) - 30
భారత్-యు.ఎస్. ఒప్పందానికి... (అంతర్జాతీయం) - 32
భారతీయ ధార్మిక న్యాయవ్యవస్థ కావాలి (స్వధర్మం) - 34
భవితకు దారిదీపం ఆర్ఎస్ఎస్ (ఆర్ఎస్ఎస్-100) - 36
ఆధునికుల విచారధార (మార్క్సిజం-శ్రీరామరాజ్యం-23) - 42
ప్రపంచ టెన్నిస్ యువరాజు అల్ కరాజ్..! (క్రీడ) - 43
వైకల్యం మనసుకు కాదన్న 'చిదంబరం' (సినిమా) - 50

దేవాలయం అంటే కేవలం భక్తి కాదు-ఉపాధి, సంస్కృతి, శాస్త్రం, సేవల సమ్మేళనం. ఉదాహరణకి- నూరు వృత్తులకు కేంద్రమైన తిరుమల ఆలయం ఒక మహానగరానికి సమానమైన జీవన వ్యవస్థ. తిరుమలను నిశితంగా

వికసిత ఆలయ

విషయ నేపథ్యం

రెండు, మూడు దశాబ్దాలుగా పలు సందర్భాల్లో తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్యదర్శనం కోసం ఆ తిరుమల గిరిమార్గంలో అలిపిరి నుంచి శేషాద్రి వరకు 18 కి.మీ. దూరం ప్రయాణిస్తూనే ఉన్నా, ఈ మధ్య ప్రయాణించినప్పుడు కొన్ని ఆలోచనలు పుట్టాయి. వాటి ప్రతి రూపమే ఈ వ్యాసం.

1. అవతారిక

భారతీయ నాగరికతలో ఆలయం ఒక సంపూర్ణ జీవన కేంద్రం. ప్రాచీన కాలంలో రాజులు, గ్రామాలు, వృత్తులు, విద్యా సంస్థలు- అన్నీ ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని అభివృద్ధి చెందాయి.

భారతీయ జీవనంలో వృత్తులకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఒకరి వద్ద సేవ చేసేకన్నా కుటుంబ వృత్తులకే ప్రాధాన్యం ఇచ్చేవారు. కుటుంబ వృత్తులకే కులవృత్తులని కూడా పేరు. కులం అంటే ఆనాడు నేటి అర్థంలో ఉండేది కాదు. ఒకే వృత్తికి చెందిన కుటుంబ సమూహాలకే కులం అని పేరు.

ఆచార్య రాణి సదాశివమూర్తి
ఉపకులపతి,
శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, తిరుపతి

ఆ కులాల గురించి తెలుసుకుంటే భారతీయ ప్రాచీన ఆర్థిక వ్యవస్థలో వృత్తులకు గల ప్రాముఖ్యం తెలుస్తుంది.

అందుకు వృత్తి అంటే ఏమిటో ముందుగా తెలుసుకోవాలి.

జీవికా, జీవనోపాయము,ఆజీవము, వార్తా, వృత్తిః, వర్తనమ్, జీవనము అనేవి అమరకోశంలో వృత్తి శబ్దానికి పర్యాయ వాచకములుగా కనిపిస్తాయి. వీటన్నింటికీ జీవితాన్ని ఇచ్చేదే వృత్తి అని అర్థం.

దీనిని దృష్టిలో పెట్టుకునే అమరకోశంలో నృవర్గలో ఎన్నో కులవృత్తులను ప్రస్తావించారు. వాటిలో కొన్ని ముఖ్యమైన వృత్తులను ఇక్కడ ఉదాహరణకు తెలుసుకోవచ్చు.

అమరసింహుడి పురాతన సంస్కృత నిఘంటువు అయిన అమరకోశ, దానిలోని నృవర్గ (మానవ తరగతి), లోని అనేక వృత్తులను వర్గీకరిస్తుంది. ఈ గ్రంథం అత్యంత ప్రత్యేకత కలిగిన సమాజాన్ని ప్రతిబింబిస్తుంది, దీనిని వ్యాఖ్యాత క్షీరస్వామి మరింత వివరంగా వివరించారు. అమరకోశ ప్రకారం వారు వారు చేసే పనులను ఆధారం చేసుకుని వర్గీకరించిన వివిధ వృత్తులు ఇక్కడ ఉన్నాయి :

1. విద్య, ధర్మం

ఉపాధ్యాయులు/గురువులు: ఉపాధ్యాయ (గురువు), అధ్యాపక (బోధకుడు), ఆచార్య (గురువు), గురువు అనేవి విద్య బోధన చేసే గురువుల వృత్తులు. అలాగే స్త్రీల విషయంలో కూడా!

ఉపాధ్యాయనిలు: ఉపాధ్యాయి, ఉపాధ్యాయ, ఆచార్య అని వారిని వ్యవహరించారు. అలాగే పూజారులు/బ్రాహ్మణులు: ద్విజుడు, అగ్రజన్మ, భూసురులు వంటివారు వివిధ శాస్త్రాలను, విద్యలను బోధన చేసేవారు, వేద పారాయణం, యాగాలు నిర్వహించడంలో నిమగ్నమై వారు ఉన్నారు.

2. పరిపాలన, సైనిక దళాల విషయంలో-

రాజు/పాలకులు: రాజు, నృపుడు, పాలకుడు, ప్రభువు, సామంతరాజు, మంత్రి, సేనాధిపతి, దళపతి, కోశాధికారి, క్షత్తా అంటే ద్వారపాలకుడు/పరిచారకుడు, కంచుకీ వంటివారు.

సైనిక దళాలు: సూత (రథసారథులు),చారణ (అనుకరణ/నటుడు), సంసప్తకులు వంటి ప్రతిజ్ఞ చేసిన యోధులు.

అధికారులు: పాలపాల (సూపరింటెండెంట్), అధ్యక్ష (సూపర్‌వైజర్) దూత (దూత), నగర రక్షకుడు వంటి వారు.

3. వాణిజ్యం, వ్యవసాయం

రైతులు: కృషీవల, కర్షక, కృషకాదులు,

వ్యాపారులు/వ్యాపారులు:వైదేహక, ఆపణిక (దుకాణదారు), విక్రేత వంటి వారు.

వంటశాలలో: పౌరోగవ అధ్యక్షుడు, సూద

చూసిన వారికి ఆలయ ఆధారిత వృత్తులు యువతకు ధర్మసమ్మతమైన, స్థిరమైన ఉపాధి మార్గాలు అని అర్థం అవుతుంది. ఇలాంటి మహోన్నత ఆలయాలు ఈ వేదభూమిలో ఎన్ని ఉన్నాయి! ఆ ఆలయాల నిర్మాతల ఆశయాలను ఆచరణలోకి తీసుకువస్తే వికసిత భారత్‌కు గొప్ప సేవ అవుతుంది. ఎవరికీ చేటు చేయకుండా, భారతీయ జీవన వ్యవస్థను స్థిరంగా నిలిపిన కులవృత్తులను పునరుజ్జీవింప చేయడం ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు కల్పించే చర్య కాగలదు. కింది తరగతుల వారి ఆత్మ గౌరవాన్ని కూడా నిలిపే ఆ వృత్తులు నిజానికి పురాతన భారతీయ సృజనాత్మక ప్రతిభకు సాక్ష్యంగా కూడా ఉంటాయి. కాబట్టి కులవృత్తులను ఆదుకునే దిశగా కూడా దేశం ఆలోచించాలని అంటున్నారు ఈ వ్యాసకర్త.

భారత్ ఆర్థికవ్యవస్థలో వృత్తుల పునరుజ్జీవన విప్లవం

నిపుణుడు, పాచకుడు, సూపకారుడు, వల్లవులు, ఔదనికులు, అపూపికులు, కాందవికులు, భక్ష్య కారులు, అంధసికులు వంటివారు అందరూ పాకశాస్త్ర నిపుణులు.

పశువుల కాపరులు/పాడి పరిశ్రమ: గోపులు, గోపాలకులు, గోధుక్కులు (అంటే ఆవుల నుండి పాలు పితికేవారు)

నిర్దిష్ట వాణిజ్యం చేయువారు: వణిజులు, శౌండికులు, తైలికులు, (నూనె అమ్మేవారు), వైతంసికులు (మాంసం అమ్మేవారు).

4. చేతివృత్తుల వారు

నిర్మాణం: పాలగంధులు (తాపీపని వారు), స్థపతులు, శిల్పులు,

వస్త్రాలు: తంతువాయులు (నేత కార్మికులు), తున్నవయులు (దర్జీవారు), రజకులు, నిర్ణేజకులు

లోహ/కళాకారులు: కుంభకారులు (కుమ్మరి వారు), శౌల్బికులు (రాగి పనివారు), కరులు (సాధారణ పనివారు), లోహకారులు (కమ్మరివారు), శస్త్రమారజులు (కవచాలు చేసేవారు).

ఆభరణాలు/ప్రత్యేకత: మాలకారులు (పూల వ్యాపారులు), శాంఖికులు (షెల్ కట్టర్లు), వైకాటికులు (ముత్యాలు/పూసలలో ప్రత్యేకత కలిగిన ఆభరణాల వ్యాపారులు).

5. సేవలు, ప్రదర్శకులు

ప్రదర్శకులు: చారణులు (అనుకర్తలు), మార్దాంగికులు (మృదంగ వాదకులు), వేణు వాదకులు (వేణువు వాయిద్యకారులు), గాయకులు, నటులు, నర్తకులు, కవులు తదితరులు.

సేవా ప్రదాతలు: దివాకీర్తులు (క్షురకులు), భారవాహులు, చోరులు (దొంగలు), భృతకులు (సేవకులు), లేఖకులు, దాసులు (బానిసలు).

దూతలు: కరణులు (రాయబారులు), వార్తాహరులు

రాజ సేవకులు: వైతాళికులు, ఘంటికులు (ఘంటలను మ్రోగించువారు) మాగధులు (రాజును స్తుతించే గాయకులు).

ఆలయాలలో కులవృత్తులు: ఈ వృత్తులన్నీ మనకు ఆలయాలలో ప్రాచీనకాలం నుంచి ఉపయోగించిన సంప్రదాయ కులవృత్తులు. ఇక్కడ మరో మారు గుర్తు పెట్టుకోవాల్సిన విషయం, కులమన్నది నేటి సమాజంలో అందరినీ వేరు పరచటానికి విదేశీయ చరిత్ర కారులు ప్రసిద్ధిని కలుగజేసిన అర్థంలో కాదు. భారతీయ శాస్త్ర సంప్రదాయంలో ఆలయం ఒక సామాజిక–ఆర్థిక కేంద్రమనే భావన స్పష్టంగా వ్యక్తపరిచేది కులం.

విమానార్చనాకల్పం మొదలైన గ్రంథాలలో విష్ణు దేవాలయ రహిత గ్రామంలో నివసించవద్దని నిషేధించారు. అలాగే వివిధ వృత్తులవారు గ్రామంలో ఏ ఏ దిక్కులలో నివసించాలో చెప్పారు. విమానార్చనాకల్పంలోని ఈ వాక్యాలు ఈ విషయాన్ని స్పష్టపరుస్తాయి.

"విష్ణు పూజా విహీనే (గ్రామే).. .. న జాత్వపివశేత్.." అని చెప్పి ఆ గ్రామంలో విష్ణు దేవాలయం నిర్మించి .. **"తదర్చకానాంతత్పార్శ్వే స్థానం, నాఖ్యైశాన్యాం సభాస్థలం, ఆగ్నేయ్యాం గోస్థాగారం, నైఋత్యాం ఆపణం, పైశాచబాహ్యే ప్రాచ్యాంకులాలోర్ధ్వనా పితాంబష్ఠానాం, యామ్యేతంతువాయ చక్రిణాం, వారుణే క్రయవిక్రయ కారిణాం వణిజాం, సౌమ్యే ద్విజ భృత్యానాం, వాదిత్రజీవినాం, ఆగ్నేయ్యాంక్రోశమాత్రేతక్షకాదీనాం, వాయవ్యే మృగవ్యాధ శాకునికాధోనాపితానాం .. .. ప్రకల్పయేత్."** అని చెప్పారు.

అలా ఒక గ్రామం అంటే అన్ని వృత్తుల వారు ఉండేదే అని సూచన చేశారు. విష్ణుపూజ లేని గ్రామంలో నివసించవద్దన్నారు. గ్రామంలో విష్ణు దేవాలయం నిర్మించాలి అని చెప్పి ఆ ఆలయం ప్రక్కనే అర్చకుల నివాసాలు ఉండాలట. ఆ ఆలయనాభికి ఈశాన్యంలో సభాస్థలం ఉండాలట. ఆగ్నేయంలో గోశాల, నైరుతిలో ఆలయ ద్రవ్యాలను అమ్మే దుకాణం, పైశాచ బాహ్యమైన తూర్పు భాగంలో కుమ్మరివారు, క్షురకులు, మూలికా వైద్యులు, దక్షిణంలో నేత పనివారు, పశ్చిమంలో వ్యాపారులు, ఉత్తరాన ద్విజ సేవకులు, తూర్య, నాదస్వర, కాంస్య, చర్మ వాద్య నిపుణులు, ఆగ్నేయం నుంచి క్రోశ దూరంలో వడ్రంగి వారు, వాయవ్యంలో వ్యాధాదులు .. ఇలా గ్రామాన్ని నిర్మించుకోవాలి అని చెప్పారు. అక్కడ సూక్ష్మంగా గమనించవలసింది గ్రామం అంతా ఒక ఆలయంపై ఆధారపడి జీవించాలి అని చెప్పటం. అది మన పూర్వుల గ్రామ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఆలయాలను నిర్మించడం అనే ఒక మహత్తరమైన ఆశయం కనబడుతుంది.

ఇంత ప్రశస్తమైన కులవృత్తులకు గొడుగు పట్టి పోషిస్తున్నది మన భారతీయ ఆలయ వ్యవస్థ.

మనదేశంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు, యాభై ఒక్క శక్తి పీఠాలు, 108 వైకుంఠాలు, ఇవికాక ప్రతి వీధివీధిలో, వాడవాడలో, పల్లెపల్లెలో, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, నగరంలో, నదీ తీరాలలో, పర్వతాలలో, పర్వతాగ్రములలో లక్షలాది దేవాలయాలు, చిన్నవి, పెద్దవి ఉన్నాయి. వాటిలో శివాలయాలు, విష్ణ్వాలయాలు, శక్తి ఆలయాలు, గణపతి ఆలయాలు. కుమారస్వామి ఆలయాలు ఇలా ఎందరో దేవతల ఆలయాలు ఉన్నాయి. ప్రతి ఆలయానికి ఎంతో ఆదాయాన్ని సమకూర్చే వ్యవస్థ కూడా ఉంది. ఈ ఆలయాలన్నీ కేవలం భక్తి, భక్తులు అనే రెండు అంశాల చుట్టూ తిరగటమే కాక ఈ కుల వృత్తుల పోషణ ద్వారా అనాదిగా భారతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయటానికి దోహదం చేస్తున్నవి. ఈనాడు కూడా ఈ ఆలయ సంస్కృతిని రక్షించుకోవటం ద్వారా భారతీయ ఆర్థిక వ్యవస్థను ఎంతో ముందుకు తీసుకుని వెళ్లవచ్చును.

నేటికీ తిరుమల వంటి మహాక్షేత్రం ఈ భావనకు ప్రత్యక్ష ఉదాహరణ. రోజూ లక్షలాది భక్తులు సందర్శించే ఈ క్షేత్రం ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తోంది.

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం భారతదేశంలోని అత్యంత మహత్తర ధార్మిక కేంద్రాలలో ఒకటి. ఇది భక్తి కేంద్రం మాత్రమే కాక, వందలాది వృత్తులు, నైపుణ్యాలు, సేవలను పోషిస్తున్న విశాల సామాజిక-ఆర్థిక వ్యవస్థ. తిరుమలగిరి ఏవిధంగా ఈ వృత్తులను పరిరక్షిస్తోందో ఇక్కడ గమనించవచ్చు.

అలిపిరి - తిరుమల సుగమ మార్గం

అలిపిరి నుంచి తిరుమలకు భక్తులు ప్రయాణించే టప్పుడు కనబడే తారు రోడ్డు. సుఖప్రయాణానికి అనువుగా ఆధునిక మార్గాన్ని నిర్మించారు. అలా నిర్మించడానికి, నిర్మించిన మార్గాన్ని 365 రోజులూ సంరక్షణ చేయటానికి బాగుచేత పనులకు గాను ఎందరో శ్రామికులకు,



సూపర్‌వైజర్లకు, ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు మరెందరికో ఉద్యోగులకు ఉపాధిని కలుగజేస్తున్నది. ఆ రోడ్డు పై పయనించే వాహనాల చోదకులకు, పెద్ద వాహనాలకైతే కండక్టర్‌లు వంటి వారికి, క్లీనర్లకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి.

అలాగే మార్గమధ్యంలో ఏ విధమైన ప్రమాదాలు జరిగినా వెంటనే అందుకోవటానికి రక్షక భట వ్యవస్థ ఉన్నది.

కొండచరియలు విరిగిపడితే ఆ రాళ్లను, మట్టిపెళ్లలను తొలగించి, మార్గం ఇరువైపులా కొండచరియలను గట్టి పరచటానికి తాపీపని వారు, సహాయక సిబ్బంది ఉపాధిని పొందుతున్నారు.

అలాగే మార్గానికి ఇరువైపులా అద్భుతమైన వృక్ష సముదాయం వాటికి నీరు పోసి పెంచే వృక్షం సంరక్షకులు, అదేవిధంగా అద్భుతమైన తిరుమల లోయలో కనువిందు చేసే జీవవైవిధ్య సౌందర్యం. దాన్ని కనురెప్పలు పడకుండా కాపాడే అటవీశాఖ శ్రామికులు, అటవీశాఖ అధికారులు. అలాగే తిరుమల మార్గంలో, నడక దారిలో, తిరుమలలో కనబడే పాములను తొలగించటానికి సుశిక్షితులైన స్నేక్ క్యాచర్స్. ఇలా తిరుమల మార్గం ఎందరికో ఉపాధిని కలుగ చేస్తోంది.

అయితే ఇక్కడ ఈ మార్గం వల్ల కనుమరుగై పోయి, క్షీణించి పోయిన, క్షీణించి పోతున్న వృత్తులు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని: ఈ బస్సులు, కార్లు, ఇతర వాహనాలు లేని రోజుల్లో నడవలేని వారిని కొండపైకి మోసుకుంటూ వెళ్లే డోలీ వాహకదార్లు, అలాగే ఎడ్లబండ్లు, గుర్రపు బండ్లు వాటి నిర్వాహకులు మాయమైపోయారు.

గమనించవలసిన విషయం

ఇప్పటికీ కేదార్నాథ్, అమర్నాథ్ యాత్రలలో డోలీలు, పిట్టూలు, గుర్రాలు తదితర సంప్రదాయ రవాణా సౌకర్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. వారు కేదార్నాథ్‌కు ఆధునిక మార్గ సదుపాయాలను ఏర్పాటు చేయనివ్వకుండా ఆందోళన చేస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్నారు.

అలాగే ఈ శేషాచల పర్వత శ్రేణిలో లభించే అరుదైన ఔషధాలను సేకరించే ఆటవిక సంప్రదాయ వైద్య నిపుణులు కనబడటం లేదు. అలాగే ఇక్కడ పూర్వం నివసించిన అటవీ ఉత్పత్తులను జనావాసాలకు అందించే గిరిజన వాడల వారు ఎక్కడికో వలస వెళ్లిపోయారు. ఇవన్నీ పర్యావరణానికి ముప్పు కలుగనివ్వని మాయమైపోయిన వృత్తులు.

ఇక కొండమీదకు చేరిన దగ్గరనుంచి ఏదో తెలియని అనుభూతికి లోను చేసే ఒక అపురూపమైన, చల్లని వాతావరణం. ఇక్కడ కనబడే వృత్తులను పరిశీలిస్తే ఇదికూడాపాతకొత్తల మేలి కలయిక.

ఉద్యానశాఖ

ఇక్కడ కనబడే సుందర ఫల, పుష్ప, ఔషధ ఉద్యాన వనాలు ఉద్యాన పాలక శాఖకు, ఉద్యాన పాలకులకు, వారి సహాయకులకు ఉపాధిని కలుగజేస్తున్నాయి. అలాగే అడుగ డుగునా కనబడే రక్షకభటులు కలియుగ దైవం శ్రీని వానుని ప్రత్యక్ష సైన్యమే.

వాహనశాఖ

ఇంకా అతి విశాలమైన నగర శోభతో పరిఢవిల్లే తిరుమల గిరుల్లో ఒక చోట నుంచి మరోచోటకు పయనించటానికి ఎన్నో చిన్న పెద్ద వాహనాలు, ఉచిత రథాలు.. ఆ రథం చోదకులు, కండక్టర్‌లు, మెకానిక్‌లు, బస్‌డిపోల నిర్వాహకులు, ఇతర సిబ్బంది ఇరవై నాలుగు గంటలు, 365 రోజులు ఒక ప్రత్యేకమైన వ్యవస్థే.

వాణిజ్య సముదాయం

అలాగే అన్నివైపులా విస్తరించిన అనేక రకాలైన దుకాణాలు. నిత్యావసర వస్తువుల దుకాణాలు, ఆహార, ఫలహార శాలలు, వస్త్ర దుకాణాలు, శ్రీవారి చిత్రపటాలు, హారాలు, గాజులు, వివిధ అలంకారాల దుకాణాలు, స్త్రీ, బాల, వృద్ధ, పురుషులకు కావాల్సిన అన్ని విధాల వస్తు సముదాయాలను అందించే

దేవాలయ సేవ క్షీణిస్తే, కుటుంబ పరంపరల వృత్తులు నశిస్తాయి

ప్రాచీన స్మృతిగ్రంథాలలో ఆలయ-సంబంధ వృత్తుల పోషణ ధర్మంగా పేర్కొన్నారు:

దేవాయతనకర్మాణి యే కుర్వంతి నరోత్తమాః।
తేషాంజీవికయా రాజ్యం ధర్మేణైవ ప్రవర్తతే।।

ఆలయ సేవలకు సంబంధించిన కర్మలు నిర్వహించే ఉత్తమ నైపుణ్యంకలవారి వలన రాజ్య ఆర్థిక-ధార్మిక వ్యవస్థ నడుస్తుంది.అని చెప్పారు.

విష్ణుధర్మోత్తర పురాణం ఆలయాన్ని కళా-వృత్తుల కేంద్రంగా నిర్వచిస్తుంది:

"శిల్పం చ నృత్యం గీతం చ దేవాయతన సంశ్రయమ్।"

శిల్పం, నృత్యం, సంగీతం అన్నీ ఆలయాన్ని ఆశ్రయించి వికసిస్తాయి అని చెబుతోంది.

ఆగమ గ్రంథాలు ఆలయ సేవకుల జీవనాధారాన్ని దేవతా విధిగా స్పష్టం చేస్తాయి.

వైఖానస ఆగమం ఇలా పేర్కొంటుంది:

అర్చకఃపరిచారశ్చమాలాకారఃతథైవ చ ।
దేవసేవాప్రసఙ్జనపోషణీయాఃప్రయత్నతః ।।

అర్చకులు, పరిచారకులు, మాలాకారులు మొదలైన ఆలయ సేవకులను దేవసేవ కారణంగా సముచితంగా పోషించాలి. వారిని పోషించడం రాజుల బాధ్యతగా చెప్పారు.

పాంచరాత్ర ఆగమంలో వృత్తి నాశనానికి హెచ్చరిక ఉంది:

దేవసేవాక్షయే జాతే నశ్యన్తి కుల పరంపరాః।

దేవాలయ సేవ క్షీణిస్తే, కుటుంబ పరంపరల వృత్తులు నశిస్తాయి. పూర్తి వేద పారాయణ కుటుంబాలు, సంప్రదాయ శిల్పకళలు, చెక్క నూనె, దీప తయారీ వంటి వృత్తులు నశించే ప్రమాదంలో ఉన్నాయి.

మహాభారతం- శాంతి పర్వంలో:

ధర్మో హి జీవికానాం మూలమ్।

ధర్మమే జీవికలకి మూలం అని చెబుతోంది. అంటే వృత్తి పాలనమంటేనే ధర్మమని చెప్పారు.

నారదస్మృతి యువత వృత్తి శిక్షణపై చెబుతుంది:

స్వకర్మనిరతః సిద్ధిం యువా ప్రాప్నోతి మానవః।

తన వృత్తిలో నిమగ్నుడైన యువకుడు సిద్ధిని పొందుతాడు.

స్వేస్వేకర్మణ్యభిరతఃసంసిద్ధింలభతేనరః.
స్వకర్మనిరతః సిద్ధిం యథావిన్దతి తచ్ఛృణు। శ్రీమద్భగవద్గీత ।18.45।

ఇదే విషయాన్ని భగవద్గీత మానవులు తమకు విహితమైన కర్మలను ఆచరించటం చేతనే సిద్ధిని పొందుతున్నారు. అని చెబుతోంది.. ఉదాహరణగా ధర్మవ్యాధుని చరిత్రను చూపుతున్నది.



దుకాణాలు... ఇది ఒక మహా వాణిజ్య సముదాయం.

నివాస, పారిశుద్ధ్య వ్యవస్థ

ప్రతి రోజు సుమారు లక్ష నుంచి లక్షాయాభై వేల మంది, ఒక్కొక్క సారి రెండు, మూడు లక్షల మంది వరకు భక్తులకు నివాస వ్యవస్థ, దానికి దీటుగా పారిశుద్ధ్య వ్యవస్థ అందులో పనిచేసే నిర్వాహకులు, సేవకులు, కార్మికులు తదితరులు. ఇలా తిరుమల ఒక మహా నగరమే.

వైద్య ఆరోగ్య శాఖ

తిరుమలలో అకస్మాత్తుగా ఎవరికైనా అనారోగ్యం చేస్తే వెంటనే స్పందించేందుకు సంచార వైద్య వాహనాలు ఉన్నాయి. వాటితో పాటు ఒక వైద్యశాల ఉంది. కొండ దిగువన శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ వందలాది మంది వైద్య నిపుణులతో కూడుకుని ఉన్నది. ఇలా వైద్య వృత్తిలో కూడా ఈ తిరుమల ఆలయాన్ని ఆధారం చేసుకుని జీవించేవారు వేలమంది ఉన్నారు.

పర్యాటకశాఖ

తిరుమల అంటే శ్రీవారి ఆలయం మాత్రమే కాదు. అక్కడ వేలాది సంవత్సరాల చరిత్ర కల జాపాలి తీర్థం, పాప వినాశం, ఆకాశగంగ, వేణు గోపాలస్వామి ఆలయం వంటివి, 108 పుణ్య తీర్థాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. పవిత్రతకు, ప్రకృతి సౌందర్యానికి ఆకారమైన ఆ పుణ్య క్షేత్ర సముదాయాన్ని గురించి వివరించే గైడ్స్, తదితరులు కూడా ఉన్నారు.

నట, గాయక, పండిత వైతాళికులు

ఇక ఆలయం పరిసరాల్లోకి వెడితే ఆస్థాన మంటపంలో కానీ నాదనీరాజనం మంటపంలో ప్రవచనాలు, హరికథలు, నృత్య, గాన సభలు జరుగుతూ ఎందరో పండితులు, పౌరాణికులు, కళాకారులు, వ్యాఖ్యాతలు తిరుమల గిరులలో భక్తి లోకాన్ని సృష్టించే విధాతలుగా మనకు కనబడుతారు.

అర్చక, పరిచారకాదులు

అంతరాలయంలో చూస్తే "అర్చకస్తు స్వయం విష్ణుః చరరూపీ న సంశయః" అన్న ఆగమ వాక్యంలో చెప్పిన విధంగా ఎటుచూసినా నడిచే విష్ణు స్వరూపులైన అర్చకోత్తములు, వేదపండితులు, ఏకాంగులు, మాలాకార్లు, పరిచారకులు, జియ్యంగార్లు, ఆలయ నిర్వహణా సిబ్బంది, రక్షక భటులు, శ్రీవారి సేవకులు వంటివారు ఎందరో కనబడుతారు.

ప్రసాద-అన్నదాన వ్యవస్థ

శ్రీవారికి ఆయా సమయాలలో నైవేద్య సమర్పణ కోసం అనేక రకాలైన ప్రసాదాలను నిర్మించే పోటు నిపుణులు, పరిచారకులు, అలాగే అన్నదాన వ్యవస్థ కోసం వంట వారు కనబడుతారు.

పర్యావరణ సంరక్షణ

అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం వైజ్ఞానిక వేత్తలను కూడా ఇక్కడ నియమించారు.

పురావస్తు సంరక్షకులు

ఆయా శతాబ్దాలలో శ్రీవారికి ఎందరో మహారాజులు, జమీందారులు, సామాన్య భక్తులు సమర్పించిన ఎన్నో విలువైన వస్తువులను పురావస్తు సంగ్రహాలయంలో భద్రపరిచారు. దానికోసం అక్కడ కూడా ఎందరికో ఉపాధి లభిస్తోంది.

ఇవన్నీ సమన్వయంగా పనిచేయడం వల్ల తిరుమల ఒక భక్తి ప్రధానమైన, స్వయం సమృద్ధ ఆర్థిక వ్యవస్థగా, భారతీయ సంస్కృతిని ఒక ఉదాత్తమైన రీతిలో రక్షించే మహానగరంగా విలసిల్లుతోంది.

తిరుమల ఆలయ ఆధారిత వృత్తుల వర్గీకరణ

పై అనుభవాన్నిబట్టి తిరుమలను నిశితంగా పరిశీలిస్తే నూరుకు పైగా వృత్తులన్నీ మనకు కనబడుతున్నాయి.

తిరుమల ఆలయాన్ని ఆధారం చేసుకొని జీవిస్తున్న 100 వృత్తులు

I. ఆగమ-వేద-పూజా వృత్తులు (1-15)

అర్చకులు, పరిచారకులు, వైఖానస ఆగమ పండితులు, ఋగ్వేద, యజుర్వేద,సామవేద, అథర్వణ వేద పండితులు, దివ్య ప్రబంధ గోష్ఠిసభ్యులు, సుప్రభాత సేవ పండితులు, తోమాల సేవ పండితులు, ఏకాంత సేవ పండితులు, యాగ-హోమ కర్తలు, మంత్రశాస్త్ర నిపుణులు, న్యాస-తంత్ర విధాన పండితులు,ఆలయ శాస్త్ర వ్యాఖ్యాతలు.

II. ఆలయ కళలు-శిల్ప వృత్తులు (16-30)

రాయి శిల్పులు, వంచలోహ విగ్రహ తయారీదారులు, స్థపతులు (ఆలయ వాస్తు నిపుణులు), సుద్ద శిల్ప కళాకారులు, గోడచిత్ర (మ్యూరల్) కళాకారులు, చెక్క శిల్పులు, యంత్ర శిల్పులు, కలశ తయారీ దారులు, ధ్వజస్తంభ శిల్పులు, ఆలయ పునరుద్ధరణ నిపుణులు, లోహ శుద్ధి కార్మికులు, శిల్ప కళ గురువులు, వారసత్వ సంరక్షణ నివుణులు, ఆలయ రంగుల తయారీదారులు, శిల్పకళ శిక్షణ కేంద్ర నిర్వాహకులు.

III. అలంకరణ-వస్త్ర-ఆభరణ వృత్తులు (31-40)

మాలాకారులు (పుష్పమాలలు), పుష్ప అలంకరణ నిపుణులు, కిరీటం తయారీదారులు, బంగారు ఆభరణ శిల్పులు, వెండి ఆభరణ శిల్పులు, ఆలయ వస్త్ర అలంకరణ నిపుణులు, పట్టు వస్త్ర నేతవారు, పత్తి వస్త్ర నేతవారు, సంప్రదాయ రంగుల డైయర్లు,

ఆలయ దర్జీలు.

IV. నైవేద్యం-ప్రసాదం-పాకశాల వృత్తులు (41-55)

పాకశాల బ్రాహ్మణులు. లడ్డూ ప్రసాద తయారీ దారులు, సాత్విక వంటకారులు, మిఠాయి తయారీ దారులు, అన్నదానం వంటకారులు, పాకశాల పర్యవేక్షకులు, ఆహార నాణ్యత పరిశీల కులు, గోదాముల నిర్వాహకులు, నెయ్యి శుద్ధి నిపుణులు, పాలు సరఫరాదారులు, బియ్యం శుద్ధి కార్మికులు, ధాన్య నిల్వ సిబ్బంది, వంట పాత్రల సంరక్షకులు, పాకశాల శుభ్రత సిబ్బంది,

ప్రసాద ప్యాకేజింగ్ సిబ్బంది

V. వ్యవసాయం-గోశాల-సరఫరా వృత్తులు (56-65)

గోపాలులు (గోశాల కార్మికులు),పశువైద్యులు, పుష్ప సాగుదారులు, తులసి తోట నిర్వాహకులు, సేంద్రీయ రైతులు, కూరగాయ సరఫరాదారులు, సుగంధ ద్రవ్య వ్యాపారులు, నూనె చెక్కు కార్మికులు, ఎరువుల సరఫరాదారులు,నీటి సరఫరా కార్మికులు.

VI. సంగీతం - నృత్యం - ఉత్సవ వృత్తులు (66-72)

నాదస్వర వాదకులు, తవిలు వాదకులు, వేద స్వర శిక్షకులు, ఆలయ సంగీతకారులు, భరతనాట్యం నర్తకులు, నాట్యశాస్త్ర పండితులు,ఉత్సవ సమన్వ యకులు,

VII. పరిపాలన - భద్రత - సేవా వృత్తులు (73-85)

ఆలయ పరిపాలనా అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది, లెక్కలు-ఆడిట్ అధికారులు, హుండీ లెక్కింపు సిబ్బంది, కొనుగోలు అధికారులు, ఆలయ భద్రతా సిబ్బంది, పోలీసు విభాగ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ నిపుణులు, క్యూలైన్ నిర్వహణ సిబ్బంది, శ్రీవారి సేవకులు (వాలంటీర్లు), సమాచార కేంద్ర సిబ్బంది ,భక్తుల మార్గదర్శకులు.

VIII. వైద్యం-పరిశుభ్రత-సంక్షేమం (86-92)

డాక్టర్లు, నర్సులు, అత్యవసర వైద్య సిబ్బంది, ఆయుర్వేద వైద్యులు, శుభ్రత కార్మికులు, వ్యర్థ నిర్వహణ సిబ్బంది, ఆరోగ్య పర్యవేక్షకులు,

IX. సాంకేతికత-మీడియా - ఆధునిక వృత్తులు (93-100)

ఐటి సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్లు,క్యూ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ నిపుణులు, బయోమెట్రిక్ సిస్టమ్ ఇంజనీర్లు,

మొబైల్ యాప్ అభివృద్ధిదారులు,సైబర్ భద్రత నిపుణులు, డేటా విశ్లేషకులు, ఫోటోగ్రాఫర్లు / వీడియో గ్రాఫర్లు,ఆలయ మీడియా-ప్రచార నిర్వాహకులు.

ఒక ముఖ్యమైన మాట

ఈ 100 వృత్తులు కలిసే తిరుమల ఆలయం ఒక మహానగరానికి సమానమైన జీవన వ్యవస్థగా మారుతుంది. తిరుమలను నిశితంగా చూసిన వారికి దేవాలయం అంటే కేవలం భక్తి కాదు-ఉపాధి, సంస్కృతి, శాస్త్రం, సేవల సమ్మేళనం. ఆలయ ఆధారిత వృత్తులు యువతకు ధర్మసమ్మతమైన, స్థిరమైన ఉపాధి మార్గాలు అని అర్థం అవుతుంది.

అయితే ఇక్కడ బాధాకరమైన విషయం, నేటి ఆధునిక జీవన విధానంలో మనం మన ప్రాచీన కుల, కుటుంబ వృత్తులను పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఎన్నో విలువైన వృత్తులు అంతరించి పోతున్నాయి. దీనిని అధిగమించటానికే తిరుమల ఆలయం ఒకే సంస్థగా ధర్మం, ఉపాధి, సంస్కృతి, ఆర్థిక వ్యవస్థలను ఏకకాలంలో పోషిస్తోంది. దీనిని సరైన విధానాలతో అభివృద్ధి చేస్తే, ఇది భారతదేశంలో సాంస్కృతిక ఆధారిత ఉపాధి నమూనాగా మారగలదు. ఈ బాటలోనే యావద్భారతావనిలో ప్రతి గ్రామంలో, పట్టణంలో, నగరంలో ఆలయాలను అభివృద్ధి పరచుకోవాలి. అప్పుడు ప్రతి ఆలయం భక్తులకే కాదు, లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. పారంపర్య వృత్తులను కాపాడుతూ, ఆధునిక ఉపాధి రూపాలు సృష్టించడం ఈ కాలానికి అవసరం.



ఆలయ పరిరక్షణ = వృత్తి పరిరక్షణ = సంస్కృతి పరిరక్షణ అనే లక్ష్యంతో భారతీయ ఆలయ వ్యవస్థ ఒక నవ భారీ పరిశ్రమగా మారాలి. ఆలయ వ్యవస్థను యువతకు ఆకర్షణీయంగా మార్చాలంటే: సంప్రదాయ విద్య, ఆధునిక నైపుణ్యాల సమ్మేళనం అవసరం. ఆలయ నిర్వహణ కోర్సులు, ప్రాచీన వృత్తులలో శిక్షణను ఇచ్చే కోర్సులు, హెరిటేజ్ కన్జర్వేషన్ డిప్లొమాలు. డిజిటల్ డాక్యుమెంటేషన్, మీడియావంటివాటిని కల్పించాలి. ఇవి యువతకు స్థిరమైన ఉపాధిని కల్పించగలవు.

ఈ దిశగా ప్రభుత్వాలు, ఆలయ సంస్థలు, విద్యాసంస్థలు, యువత సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. అలా చేస్తే వికసిత భారత్ భవిష్యత్ ఆర్థిక వ్యవస్థలో ఆలయాలు ఎంతో ఆశావహమైన, విప్లవాత్మక మైన మార్పులకు నాంది పలుకుతాయి. ఒక నాడు సస్య విప్లవం, పారిశ్రామిక విప్లవం చోటు చేసుకున్న రీతిలో ఇప్పుడు భారతీయ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా దేవాలయ ఆధారిత వృత్తుల పునర్జాగరణ ఒక విప్లవంగా రావాలి.

దేవాలయో రక్షతి రక్షితః ★

కేరళలో పెరుగుతున్న

కేరళలో ప్రజలు రాజకీయ మార్పు కోరుతున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. కాంగ్రెస్, కమ్యూనిస్టుల గ్రూపులకు ప్రత్యామ్నాయం కోరుతున్నారా? అంటే అవుననే పరిణామాలు కనిపిస్తున్నాయి. మార్పు అనివార్యం అనేది కమ్యూనిస్టుల మాట. కమ్యూనిస్టుల తీరుతో ఆ పార్టీ నేతలు విసిగిపోయి కాషాయ తీర్థం పుచ్చుకుంటున్నారు.

దేశంలో వామపక్షాల అడ్డాగా ఉన్న కేరళలో 2024 ఎన్నికల్లో త్రిసూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి నటుడు సురేష్ గోపీ ఎన్నికయ్యారు. వామ పక్షాల గుప్పిట్లో ఉన్న తిరువనంతపురం కార్పొరేషన్‌పై ఇటీవల బీజేపీ పతాకం ఎగురవేసింది. విద్యార్థులు కూడా వామపక్ష విద్యాసంఘాల నియంతృత్వ ధోరణితో విసిగిపోయారు. అందుకే విద్యాసంస్థల్లో కూడా బీజేపీ అనుబంధ విద్యాసంఘం ఏబీవీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇవన్నీ కాషాయ అనుకూల పవనాలే!

బలపడుతున్న కాషాయం

కేరళ రాష్ట్రంలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ గ్రూపులే అధికారం సాగించాయి. కాంగ్రెస్ సారథ్యంలో యూడీఎఫ్, సీపీఎం సారథ్యంలో సీపీఐ, ఇతర రాజకీయ పార్టీలతో ఎల్‌డీఎఫ్ ఉన్నాయి. ఎల్‌డీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో సీపీఎం నాయకుడు పినరయి విజయన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. యూడీఎఫ్ తరపున శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వి.డి.సతీశన్ వ్యవహరిస్తున్నారు. కాగా, ఎన్‌డీఏ గ్రూపు తరపున ప్రస్తుతం శాసనసభలో ఎవరూ లేరు.

ఇక సురేష్‌గోపి ఎన్నికైన త్రిసూర్ లోక్‌సభ స్థానం కేరళలో ఎన్‌డీఏ బలపడుతోందనడానికి ఓ తార్కాణం. 1996లో 5.96 శాతం, 1998లో 8.07% ఓట్లు ఉండగా, 2009లో 6.7%, 2014లో 11.15%, 2019లో 28.19%, 2024లో 37.8% ఓట్లను ఎన్‌డీఏ సాధించింది. 2009 ఎన్నికల కన్నా 2014 ఎన్నికలకు 4.45%, 2019 ఎన్నికలకు 17.04 శాతం ఓట్లను అధికంగా సాధించింది. 2024 ఎన్నికల్లో 9.61 శాతం ఓట్లను అధికంగా తెచ్చుకుని త్రిసూర్‌లో కాషాయ పతాకాన్ని ఎగురవేసింది. ప్రతి ఎన్నికకూ బీజేపీ ఓట్లు, ఓట్ల శాతం పెరుగుతుండడం గమనార్హం. 2019 ఎన్నికల్లో ఓటమి చూసిన సురేష్ గోపీ 20224 ఎన్నికల్లో గెలిచారు. ఈ నియోజకవర్గంలో 9.75 శాతం ఓట్లను కోల్పోయిన కాంగ్రెస్ తృతీయ స్థానంలో నిలిచింది.

తిరువనంతపురం కార్పొరేషన్‌లో..

గత ఏడాది జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరువనంతపురం కార్పొరేషన్‌ను బీజేపీ గెలుచుకోవడాన్ని చారిత్రాత్మక విజయంగా పేర్కొనాలి. ఇప్పటి వరకు సీపీఎం, కాంగ్రెస్, ప్రజాసోషలిస్ట్, ఇతర పార్టీల ఏలుబడిలో ఉన్నా, 1973 నుంచి ఇప్పటి వరకు సీపీఎం వరుసగా గెలుస్తూ వచ్చింది. గత ఏడాది ఈ కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో 50 స్థానాలను బీజేపీ గెలవడం జాతీయ మీడియాను ఆకట్టుకుంది. పాలక్కాడ్ మునిసిపాలిటీని నిలబెట్టుకుంది. ఓడిన చోట్ల కూడా ఓట్లశాతం గణనీయంగా పెరిగింది.

విద్యాసంస్థల్లో ఏబీవీపీ ప్రభంజనం

ఇటీవల త్రిపునితురలోని ప్రభుత్వ సంస్కృత కళాశాలలో జరిగిన విద్యార్థుల ఎన్నికల్లో ఏబీవీపీ అభ్యర్థులు విజయం సాధించారు. దశాబ్దాలుగా పాతుకుపోయిన సీపీఎం విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ ఐను ఇంటికి పంపించారు. త్రిపునితుర ప్రభుత్వ సంస్కృత కళాశాలలో సాధించిన విద్యార్థి విజయం కన్నా గొప్పగా చెప్పుకోవలసినది పెరవూర్ ప్రభుత్వ ఐటీఐలో ఏబీవీపీ అభ్యర్థుల విజయం. గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడు శ్యామాప్రసాద్‌ను దారుణంగా హత్య చేసారు. ఇటీవల జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐను ఓడించి, ఎన్నిక జరిగిన ఆరు స్థానా ల్లోనూ ఏబీవీపీ అభ్యర్థులే ఎన్నికవడం ప్రత్యేకంగా పేర్కొనాలి. ఆరు స్థానాల్లోనూ ఏకగ్రీవంగా ఎన్ని కవడం విశేషం. ఐటీఐ ఛైర్మన్‌గా కె.ఎం.అశ్వంత్, జనరల్ సెక్రటరీగా కె.అశ్వంత్, కౌన్సిలర్‌గా ఎం.పి.స్నేజా, మ్యాగజైన్ ఎడిటర్‌గా పి. శివదత్, జనరల్ కెప్టెన్‌గా సి.అతుల్, ఫైన్ ఆర్ట్స్ సెక్రటరీగా ఎ.ఆనంద్ ఎన్నికయ్యారు. అయితే, 2018లో కక్కయంగడ్ ఐటీఐ విద్యార్థి, ఆర్ఎస్ఎస్ ముఖ్య శిక్షక్ శ్యామాప్రసాద్‌ను ఎస్‌డీపీఐ కార్యకర్తలు దారుణంగా హత్య చేశారు. ఈ హత్యకు సంబంధించి పరాక్కుండంకు చెందిన ముహమ్మద్, మినిక్కోల్ సలీం, నీవేలి అమీర్, పాలయోడ్‌కు చెందిన

బీజేపీ పలుకుబడి

గత కొన్నేళ్లుగా యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌లలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. సీపీఎం మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేంద్రన్ జనవరి 18న బీజేపీలో చేరారు. తిరువనంతపురంలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ఆయనకు పార్టీ సభ్యత్వం మంజూరు చేశారు. సీపీఎంతో రాజేంద్రన్‌కు ఎంతో అనుబంధం ఉంది.

షాహిమ్ అనే నలుగురు ఎస్‌డీపీఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. పెరవూర్‌లో ఐటీఐలో ఎస్ఎఫ్ఐ, ఇతర గ్రూపులు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక వైఖరి కారణంగానే, ఏబీవీపీ అభ్యర్థులను విద్యార్థులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ, సీపీఎం నాయకులు బెదిరించినా విద్యార్థులు వెనుకంజ వేయలేదని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. ఏబీవీపీ అభ్యర్థుల ఎన్నిక మారుతున్న యువతరానికి, నవ ఓటర్ల అభిమతానికి ప్రతీకగా చూడాలి.

బీజేపీలో చేరికలు

గత కొన్నేళ్లుగా యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌లలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. సీపీఎం మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేంద్రన్ జనవరి 18న బీజేపీలో చేరారు. తిరువనంతపురంలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ఆయనకు పార్టీ సభ్యత్వం మంజూరు చేశారు. సీపీఎంతో రాజేంద్రన్‌కు ఎంతో అనుబంధం ఉంది. మూడుసార్లు శాసనసభ్యుడిగా, రాజేంద్రన్ ఇడుక్కి జిల్లా పంచాయతీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అభ్యర్థి ఎ.రాజాకు వ్యతిరేకంగా పని చేశారని పార్టీ సస్పెన్షన్ విధించడంతో, ఆయన పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇడమలకుడి, దేవికులం తదితర ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. అట్టప్పాడికి చెందిన సీపీఎం నాయకుడు వి.ఆర్. రామకృష్ణన్ జనవరి 8న బీజేపీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగుబాటు అభ్యర్థిగా పోటీ చేయడంతో ఆయనను సీపీఎం అగలి కార్యదర్శి జంషీర్ ఫోన్‌లో బెదిరించారు. ఆరేళ్లు ఏరియా కార్యదర్శిగా, పన్నెండేళ్లు జెల్లిప్పర స్థానిక కార్యదర్శిగా రామకృష్ణన్ పనిచేశారు. బీజేపీలో వామపక్ష నాయకులు, కార్యకర్తలు చేరడం కొన్నేళ్ల కిందట నుంచి జరుగుతోంది. 2021లో తిరువనంతపురంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సమక్షంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యుడు ముకుల్ ప్రభాకరన్‌తో పాటు వామపక్షాలకు చెందిన 98 మంది సభ్యులు బీజేపీలో చేరారు. జనతాదళ్ (సెక్యులర్), లోక్‌తాంత్రిక్ జనతాదళ్, జనతాదళ్ (యునైటెడ్) నాయకులు కూడా రెండేళ్ల కిందట బీజేపీలో చేరారు. 2024లో అల్లపుళకు చెందిన సీపీఎం నాయకుడు బిపిన్ సి బాబు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీలో చేరడానికి ముందు బిపిన్ మాట్లాడుతూ, సీపీఎం లౌకిక స్వభావాన్ని కోల్పోయిందని, ఆ పార్టీని 'మతతత్వ శక్తులు' నియంత్రిస్తున్నాయని అన్నారు. సీపీఎం మంగళపురం ఏరియా కమిటీ మాజీ కార్యదర్శి మధు ముల్లాస్సేరి, ఆయన కుమారుడు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మిధున్ ముల్లాస్సేరి బీజేపీలో చేరారు.

కాంగ్రెస్ నుంచి చేరికలు

కాంగ్రెస్ నుంచి పలువురు కీలక నాయకులు బీజేపీలో చేరారు. వారిలో అనిల్ ఆంటోనీ, సి రఘునాథ్, కాలికట్ విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఎం.జేఅబ్దుల్ సలాం, మాజీ పతనంతిట్ట డిసిసి ప్రధాన కార్యదర్శి బైజు ఉన్నారు. వీరిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏకే ఆంటోనీ కుమారుడు అనిల్ ఆంటోని ఉన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగానికి జాతీయ సమన్వయకర్తగా ఆయన ఉన్నారు. రఘునాథ్ కన్నూర్ డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి. అదనంగా పూంజర్ మాజీ ఎమ్మెల్యే పిసి జార్జ్ తన కేరళ జనపక్షం (లౌకిక)ను బీజేపీలో విలీనం చేశారు. వక్ఫ్ చట్ట బాధిత క్రైస్తవ సంఘాలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపాయి. 400 ఎకరాలకు సంబంధించి వక్ఫ్‌కు, స్థానిక క్రైస్తవులకు మధ్య వివాదం ఉంది. ముస్లింలకు వామపక్ష ప్రభుత్వ మద్దతు ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రైస్తవులు అధికంగా ఉన్న ఎర్నాకులం జిల్లాలోని పల్లిపురం పంచాయతీ పరిధిలోని మునంబం కడపపురం వార్డు ఎన్నికను బహిష్కరించాలని తొలుత భావించారు. తర్వాత వారు ఎన్నికలో పాల్గొన్నారు. ఫలితంగా సీపీఎం అభ్యర్థి రాకీ బినోయ్‌పై బీజేపీ అభ్యర్థి కుంజిమోన్ అగస్టీన్ 31 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. తిరువనంతపురం కార్పొరేషన్ తర్వాత అందరి దృష్టినీ ఆకర్షించినదీ వార్డు ఎన్నిక. మారుతున్న పరిణామాలు గమనిస్తుంటే, కేరళ ప్రజలు మార్పు కోరుతున్నారని అనిపిస్తోంది. యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌లకు ప్రత్యామ్నాయం తాము అనే నమ్మకాన్ని ప్రజల్లో బీజేపీ నేతలు కలిగించగలిగితే ఈ ఏడాది జరిగే ఎన్నికల్లో అధికార పగ్గాలు అంది పుచ్చుకోవచ్చు. ప్రజలు సిద్ధంగా ఉన్నారు కాబట్టి కాషాయ నేతలదే ఇక ఆలస్యం!

హేమచందర్ కాలిపాక
సీనియర్ జర్నలిస్ట్, 94400 21108

క్వాంటం వ్యాలీ ఓ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా క్వాంటం వ్యాలీ భారత సాంకేతిక చరిత్రలో సువర్ణ అధ్యాయంగా ప్రారంభమైంది. ఇది భవనాల నిర్మాణానికో, పరిపాలన సౌలభ్యానికో పరిమితం కాదు. రాబోయే తరాలకు దిశానిర్దేశం చేసే అత్యున్నత సాంకేతిక పరిజ్ఞాన వేదిక. ఫిబ్రవరి 8,2026 న కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'అమరావతి క్వాంటం వ్యాలీ' కి చేసిన శంకుస్థాపన కేవలం ఒక శిలాఫలక ఆవిష్కరణ మాత్రమే కాదు. అది ప్రపంచ సాంకేతిక పటంలో భారతదేశాన్ని, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టే మహత్తర ఘట్టం.

అమరావతిలోని క్వాంటం వ్యాలీ శంకుస్థాపన సభాప్రాంగణం ఆ రంగానికి చెందిన సీనియర్ ప్రముఖులు, రాష్ట్ర సీనియర్ అధికారులు, వేలాది మంది విద్యార్థులు, యువకులు, రాజధాని రైతుల సమక్షంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. యువత కేరింతల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్., శాస్త్ర-సాంకేతిక శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరండికర్, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటి, ఐబీఎం రీసెర్చ్ ఇండియా ప్రతినిధి డాక్టర్ అమిత్ సింఘీ, టిసిఎస్ ప్రతినిధి డాక్టర్ హారిక్ విన్, ఎల్‌అండ్‌టీ ప్రతినిధి శ్రీ ఎం.వీ. సతీష్ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి, "డబుల్ ఇంజిన్" అభివృద్ధి విధానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

ఇది కేవలం ఒక భవన శంకుస్థాపన మాత్రమే కాదని,భారత క్వాంటం భవిష్యత్తుకు పునాది రాయి అని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభివర్ణించారు. ప్రత్యేక జాతీయ క్వాంటం మిషన్ కలిగిన దేశాల సరసన ఈ రోజు భారత్ నిలిచిందని పేర్కొన్నారు. 'సుమారు రూ.6,000 కోట్ల కేటాయింపుతో ఈ మిషన్ 17 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 43 సంస్థల్లో విస్తరించి ఉంది. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, క్వాంటం సెన్సింగ్, మెట్రాలజీ, క్వాంటం మెటీరియల్స్, పరికరాలపై దృష్టి సారించే నాలుగు థీమాటిక్ కేంద్రాల నిర్వహణలో ఇది ఉంటుంది. ఎనిమిది సంవత్సరాల్లోపు 1,000 ఫిజికల్ క్యూబిట్‌లతో క్వాంటం కంప్యూటర్‌లను అభివృద్ధి చేయడం, సురక్షితమైన గ్రౌండ్-టు-గ్రౌండ్ క్వాంటం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయడం, సుదూర క్వాంటం కమ్యూనికేషన్‌ను ప్రారంభించడం, 2 వేల కిలోమీటర్లలో ఇంటర్-సిటీ క్వాంటం కీ పంపిణీని సాధించడం జాతీయ లక్ష్యాల్లో భాగంగా ఉన్నాయి' అని కేంద్ర మంత్రి వివరించారు. రేపటిలో జీవిస్తూ, ఎల్లుండి గురించి కలలుకనే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు. గతంలో హైటెక్ సిటీ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన చంద్రబాబు దార్శనికతను గుర్తు చేసిందని, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ ద్వారా మరో విప్లవానికి నాంది పలికారని జితేంద్రసింగ్ అన్నారు.

క్వాంటం టెక్నాలజీ అంటే... ఎందుకు అంత ప్రత్యేకం?

సాధారణ ప్రజలకు, విద్యార్థులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలంటే... మనం ప్రస్తుతం వాడుతున్న కంప్యూటర్లు, సూపర్ కంప్యూటర్లు 'బిట్స్' ఆధారంగా పనిచేస్తాయి. అంటే సమాచారాన్ని సున్నా లేదా ఒకటి రూపంలో నిల్వ చేస్తాయి. కానీ క్వాంటం కంప్యూటర్లు "క్యూబిట్స్" ఆధారంగా పనిచేస్తాయి. ఇవి ఏకకాలంలో సున్నా, ఒకటిగా కూడా ఉండ గలవు. దీనివల్ల సాధారణ సూపర్ కంప్యూటర్లు కొన్ని వేల సంవత్సరాల్లో చేయగలిగే గణనలను, క్వాంటం కంప్యూటర్లు కేవలం కొన్ని నిమిషాల్లో లేదా సెకన్లలో పూర్తి చేయగలుగుతాయి. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చెప్పినట్లుగా, క్వాంటం టెక్నాలజీ అనేది ఇప్పుడు ఒక ఐచ్ఛికం కాదు, అది ఒక వ్యూహాత్మక అవసరం. ప్రపంచవ్యాప్తంగా చైనా, అమెరికా వంటి దేశాలు ఈ రంగంలో పోటీపడు తున్నప్పుడు, భారత్ వెనుకబడిపోకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. ఆరు వేల కోట్లతో "జాతీయ క్వాంటం మిషన్"ను చేపట్టింది. అందులో భాగంగానే అమరావతిని ఎంచుకోవడం విశేషం.

మానవాళికి వరం

ఈ సాంకేతికత కేవలం కంప్యూటర్ల వేగాన్ని పెంచడానికే పరిమితం కాదు. దీని ఉపయోగాలు అత్యంత విస్తృతమైనవి. విప్లవాత్మకమైనవి.

1.వైద్య రంగం (హెల్త్ కేర్): క్వాంటం టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులకు చికిత్స చేయడంలో

సువర్ణ అధ్యాయం

విప్లవాత్మక మార్పులు వస్తాయి. శరీరంలోని ఇతర ఆరోగ్యకరమైన అవయవాలకు, కణజాలానికి ఎటువంటి హానీ కలగకుండా, కేవలం కణితులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని రేడియేషన్ చికిత్స అందించడం సాధ్యమవుతుంది. దీనివల్ల రోగులు త్వరగా కోలుకుంటారు.

2.రక్షణ రంగం– సైబర్ సెక్యూరిటీ: దేశ రక్షణ వ్యవస్థలో ఇది కీలక పాత్ర పోషించనుంది. శత్రు దేశాలు మన సమాచారాన్ని దొంగిలించకుండా లేదా హ్యాక్ చేయకుండా "క్వాంటం ఎన్‌క్రిప్షన్" ద్వారా అభేద్యమైన భద్రతను కల్పించవచ్చు. ఈ ఎన్‌క్రిప్షన్‌ను ఛేదించడం ప్రస్తుతమున్న ఏ సూపర్ కంప్యూటర్‌కూ సాధ్యం కాదు.

3. కమ్యూనికేషన్: ఉపగ్రహాల ద్వారా జరిగే సమాచార మార్పిడిని, గ్రౌండ్–టు–గ్రౌండ్ కమ్యూనికేషన్‌ను అత్యంత సురక్షితంగా మార్చవచ్చు. సుదూర ప్రాంతాలకు కూడా క్షణాల్లో సురక్షితమైన సమాచారాన్ని పంపగలగడం దీని ప్రత్యేకత.

4. ఔషధ తయారీ : కొత్త రకాల మందులను, రసాయనాలను కనుగొనడంలో క్వాంటం సిమ్యులేషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇది ఫార్మా రంగంలో సమరీరీల మార్పులకు దారితీస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌కు, అమరావతికి ఒనగూరే ప్రయోజనాలు

క్వాంటం వ్యాలీ ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ఆర్థిక, సాంకేతిక మలుపు. అమరావతిలో క్వాంటం వ్యాలీ స్థాపన రాష్ట్రానికి అనేక విధాలుగా ప్రయోజనకరం. వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అధునాతన సాంకేతిక రంగంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి తయారవుతుంది. పరిశోధన అభివృద్ధి రంగంలో రాష్ట్రం ముందంజలోకి వెళుతుంది. దేశీ విదేశీ పెట్టుబడులు రాష్ట్రంలోకి ప్రవహిస్తాయి. విద్యా సంస్థలకు అత్యాధునిక పరిశోధన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. విద్యార్థులు ప్రపంచస్థాయి సాంకేతికతతో పరిచయం సాధిస్తారు. స్టార్టప్ సంస్కృతి బలపడుతుంది. ఆవిష్కరణలకు ప్రోత్సాహకరమైన వాతావరణం ఏర్పడుతుంది. రాష్ట్రం సమగ్ర ఆర్థిక అభివృద్ధి సాధిస్తుంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో రాష్ట్రంలోని ఆసుపత్రులు అత్యాధునిక చికిత్సలను అందించగలుగుతాయి. వ్యవసాయ రంగంలో కృషి రంగంలో వాతావరణ అంచనాలు మెరుగుపడతాయి. పంట నష్టాలను తగ్గించడానికి మెరుగైన సలహాలు లభిస్తాయి. రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో రాష్ట్రం ముఖ్య పాత్ర పోషిస్తుంది.

అంతర్జాతీయంగా పెట్టుబడుల వెల్లువ

శంకుస్థాపన రోజునే 15 ప్రతిష్ఠాత్మక సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు ఉన్నాయి. ఐబీఎం–టీసీఎస్ క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకావడం వల్ల ప్రపంచ స్థాయి పరిశోధనలు అమరావతిలోనే జరుగుతాయి. క్వాంటం హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, సెక్యూరిటీ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఐక్యూ లీప్, క్యూబిట్ ఫోర్స్ వంటి సంస్థలు ముందుకు రావడం శుభపరిణామం. సాంకేతికత కొత్తదైనప్పుడు, దానికి సంబంధించిన నిపుణుల కొరత ప్రపంచ వ్యాప్తంగా ఉంటుంది. అమరావతి ఈ కొరతను తీర్చే హబ్‌గా మారనుంది. "వాషింగ్టన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టెమ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ రీసెర్చ్" (వైజర్) సంస్థ రాబోయే ఐదేళ్లలో 31 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తామని ప్రకటించడం సాధారణ విషయం కాదు. దీనివల్ల రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. క్వాంటం టాలెంట్ హబ్ ద్వారా మన యువత అంతర్జాతీయ స్థాయి పోటీని తట్టుకునేలా తయారవుతారు. ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి వంటి విద్యాసంస్థల భాగస్వామ్యంతో పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయి. ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్ తరహాలో అమరావతిలో కూడా అంకుర సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేసే వ్యవస్థ ఏర్పడుతుంది.

గతంలో ఐటీ రంగంలోకి భారత్ ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, క్వాంటం టెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాల్లో భారత్ ఇప్పుడు ముందంజలో ఉంది. అమరావతిలో ఈ ఎకో-సిస్టమ్ అభివృద్ధి చెందడం వల్ల, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున ఊతం లభిస్తుంది. హార్డ్‌వేర్ తయారీ, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ద్వారా రాష్ట్రం ఎగుమతుల కేంద్రంగా మారే అవకాశం ఉంది.

నాయకత్వ దార్శనికత - కేంద్ర ప్రభుత్వ సహకారం

ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సత్సంబంధాలు కీలక పాత్ర పోషించాయి. విశాఖపట్నంలో రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జాతీయ సముద్ర విజ్ఞాన కేంద్రం ప్రాజెక్టును, ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే పూర్తి చేయడాన్ని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఉదహరించారు. ఇది పరిపాలన సామర్థ్యానికి నిదర్శనం. చంద్రబాబు నాయుడు ఐటీ రంగాన్ని ప్రోత్సహించడంలో చూపించే చొరవ, దానికి తోడు కేంద్రం అందిస్తున్న 'నేషనల్ క్వాంటం మిషన్' నిధులు ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలబెట్టనున్నాయి అమరావతి క్వాంటం వ్యాలీ కేవలం ఒక ప్రభుత్వ ప్రాజెక్టు కాదు, అది ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తుకు భరోసా. 'వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ఒక కీలక భాగస్వామిగా మారుతోందన దానికి ఇది నిదర్శనం. క్వాంటం టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగంలో అడుగుపెట్టడం ద్వారా, రాబోయే రోజుల్లో రక్షణ, వైద్య, వ్యవసాయ, సమాచార రంగాల్లో విప్లవాత్మక మార్పులకు అమరావతి కేంద్రం కానుంది. ప్రపంచం మొత్తం క్వాంటం కంప్యూటింగ్ వైపు చూస్తున్న తరుణంలో, ఆ టెక్నాలజీకి చిరునామాగా అమరావతి మారడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. సరైన ప్రణాళిక, ప్రభుత్వ చిత్తశుద్ధి, పారిశ్రామిక వర్గాల సహకారంతో అమరావతి త్వరలోనే "గ్లోబల్ క్వాంటం క్యాపిటల్"గా అవతరించడం ఖాయంగాచెప్పవచ్చు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

సమగ్ర వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం

ప్రపంచంలోనే అత్యధిక జనాభా (148 కోట్లు) కలిగిన దేశం భారత్. శరవేగంతో దూసుకుపోతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందిన దేశం కూడా. మిగిలిన అంశాలు ప్రాధాన్యం వహిస్తున్నప్పటికి, భారత్ అభివృద్ధి ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. గ్రామాభ్యుదయంతో దేశప్రగతి ముడిపడి ఉందన్నదీ మరొక వాస్తవం. ఆహార అవసరాలకే కాదు, గ్రామ వికాసానికీ, గ్రామీణ యువతకు తగిన ఉపాధి కల్పనకూ, దేశ ఆర్థిక ప్రగతికీ ఇప్పటికి కీలకమైనది వ్యవసాయరంగమే. ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రతిపాదించిన గత బడ్జెట్‌ల మాదిరిగానే, తాజా బడ్జెట్‌లోను ఇందుకు సంబంధించి స్పృహ సుస్పష్టంగా కనిపిస్తున్నది.

పై వాస్తవాల ఆధారంగానే గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయరంగానికి ఏటా బడ్జెట్‌లో సముచిత కేటాయింపులు జరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ ప్రగతి పథంలో దూసుకుపోయేందుకు వీలుగా బడ్జెట్‌లో ఏటా కొన్ని ప్రాధాన్యతా రంగాలను గుర్తించి, వాటికి తగిన కేటాయింపులు జరిపి, ఆయా విశిష్ట విభాగాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఇలా సముచిత రీతిన బడ్జెట్ కేటాయింపులు చేయడం, ప్రాధాన్యతా రంగాలతో దిశానిర్దేశం చేయడం వల్లనే నేడు దేశం ఆహారధాన్యాల ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతిని సాధించింది. మన ప్రజల ఆహార అవసరాలను తీర్చటమేగాక, పలు దేశాలకు అవసరమైన ఆహారధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి చేరడం ముదావహం. పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యానవన పంటలలోను ప్రగతిని సాధించేందుకు గతంలోను తగిన విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. దీనితో ఆయా పంటల ఉత్పత్తిని పెంచేందుకు అవసరమైన చర్యలు మొదలైనాయి. ఫలితం, ఆయా పంటల్లో స్వయంసమృద్ధి సాధించే దిశగా వ్యవసాయం రంగం సాగుతున్నది. ఈ సంవత్సరం బడ్జెట్ (2026-27)లోను వ్యవసాయ రంగవృద్ధినీ, గ్రామీణాభివృద్ధినీ ద్విగుణీకృతం చేసేందుకు దోహదంచేసే విధంగా వ్యవసాయరంగానికి రూ.1,62,671 కేటాయించారు. ఇది గత సంవత్సరం కన్నా 7% (2025-26 రూ. 1,51,853) మిన్న.

పంటల వైవిధ్యంతో పాటు, హెచ్చు విలువ గల పంటల ఉత్పత్తులను పెంపొందించేందుకు వీలుగా బడ్జెట్‌లో నిధుల కేటాయింపుతో పాటు, అవసరమైన కార్యాచరణ, దిశా నిర్దేశం కనిపిస్తాయి. రైతుల ఆర్థిక పరిపుష్టికి, ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన వ్యూహమిది. గత సంవత్సరపు కేటాయింపులతో పోల్చితే 5.4 శాతం పెంపుతో బడ్జెట్ ఉన్నప్పటికి రివైజ్‌డ్ బడ్జెట్‌లో సూచించిన గణాంకాలను విశ్లేషిస్తే పెరుగుదల గణనీయంగా లేదనే భావించాలి. కాని హెచ్చు విలువలతో కూడిన పంటల విస్తృతికి, అదనపు విలువలతో కూడిన ఇప్పటి ఉత్పత్తులకు అవసరమైన వసతుల కల్పనకు తగిన విధంగా ఈ బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఉండడం ముదావహం. ఈ కేటాయింపుల వల్ల అధిక విలువలు కలిగిన పంటలకు సమగ్ర సాంకేతికతను జోడించి, వాటి ఉత్పత్తులను ఉచిత రీతిలో పెంచాలన్న ఉద్దేశం రైతుల ఆర్థికాభివృద్ధికి ఉద్దేశించినదే. బడ్జెట్‌లో ప్రస్తావించిన పలు అంశాలు క్లుప్తంగా:

– కొబ్బరి ఉత్పాదకతను పెంపొందించేందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే వెసులుబాటు. ఉప ఉత్పత్తులకు మరింత విలువను తెచ్చేందుకు రైతులు లాభాలను ఆర్జించేందుకు తగిన ప్రణాళిక(లను) ప్రతిపాదించారు.

– అనువైన ప్రదేశాల్లో జీడిమామిడి, కోకా (Coca) శ్రీగంధం, కొన్ని గింజల (almonds) సాగుకు ప్రోత్సాహకాలు. వాటి ఉత్పత్తులను, ఉప ఉత్పత్తులను పెంపొందించడం.

– పశు సంవర్ధక శాఖలో పలు విభాగాలలో, ఉత్పత్తుల స్థాయి పెంపొందించేందుకు నిధులు, మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు ప్రకటించడం హర్షదాయకం. ఈ ప్రక్రియలోనే రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించటం ద్వారా ఆశించిన వృద్ధి జరుగుతుందని ఆశించవచ్చు. ఈ ప్రక్రియలను సముచిత రీతిలో అమలు చేస్తే ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశించవచ్చు.

– పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, ఇతర సేవలను ఇతోధికంగా విస్తరించి, అందజేసే ప్రతిపాదన కూడా చేశారు. తగిన మౌలిక సదుపాయాలు, రుణ సదుపాయంతో కూడిన సబ్సిడీ విధానం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రవేశపెడతారు. ఈ సదుపాయాలు కల్పనకు అంతర్జాతీయ సంస్థల సహాయాన్ని, సాంకేతిక సలహాలు తీసుకుంటారు.

– కోళ్ల పెంపకాన్ని విస్తృతం చేసి, ఉద్యోగావకాశాలను మెరుగుపరిచేందుకు ఆయా ప్రాంతాల్లో ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహిస్తారు.

– పశువుల ఉత్పత్తులు, కోళ్లు, పాలు వంటి ఉత్పత్తులను, ఉప ఉత్పత్తులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించేందుకు తగిన సిబ్బంది, మౌలిక సౌకర్యాల కల్పన విషయంలో ఉత్పత్తిదారుల సంఘాలకు చేయూతనిస్తారు.

– చేపలు, మత్స్య ఉత్పత్తుల వృద్ధికి దేశవ్యాప్తంగా 500 జలాశయాలను, అమృత్ సరోవరాల్లో అన్ని మౌలిక సదుపాయాలతో ప్రోత్సహిస్తారు.

– వీటిని మార్కెట్ సదుపాయాలతో జతపరచి, ఔత్సాహిక కంపెనీలను (Start-ups), మహిళా సంఘాలను, చేపల పెంపకం దారుల సంఘాలను అనుసంధానించి, మంచి ఉత్పత్తులను / ఉప ఉత్పత్తులను పెంపొందించినట్టయితే రైతులకు లబ్ధి చేకూరుతుంది. ఆయా రంగాల్లో ఉత్పాదకత పెరగడం వల్ల రైతుల ఆదాయం 16 శాతం వరకు వృద్ధి అవుతుందని అంచనా.

– పంట మార్పిడిని, హెచ్చు విలువ గల్గిన పంటల సాగును ప్రోత్సహించి అందుకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా ఉపయోగించుకుని రైతులు లబ్ధి పొందడానికి కొబ్బరి, జీడిమామిడి, కోకా, శ్రీగంధం మొదలైన వాటిని, గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందడుగు వేసేందుకు నిధులను కేటాయించాలి.

– ప్రపంచంలోనే కొబ్బరి ఉత్పత్తులకు మన దేశం పెట్టింది పేరు. కొబ్బరి సాగును ప్రోత్సహించే పనిలో ముదిరి, నిరుపయోగంగా ఉన్న చెట్లను మార్చేందుకు సమగ్ర ప్రోత్సాహక పథకాలను అమలుచేస్తారు. సుమారు రూ.350 కోట్ల వరకు ఇందుకు కేటాయింపులు జరిగాయి. తద్వారా ఒక కోటి మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి చేయూతనివ్వాలని సంకల్పించటం హర్షదాయకం. ఇందుకు ఎంపిక కాబోతున్న కోటి మంది కొబ్బరి రైతుల్లో 90% మంది దక్షిణాది రాష్ట్రాల వారే కావటంతో ఈ ప్రాంత కొబ్బరి రైతులను ఆనందింప చేస్తున్నది.

– జీడిమామిడి, కోకా పంటల ఉత్పత్తులలో కూడా గణనీయమైన ప్రగతిని సాధించడం, నాణ్యమైన ఉప ఉత్పత్తులను పెంచి ఎగుమతులను ద్విగుణీకృతం చేసి రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేయాలన్న సంకల్పం కూడా ప్రభుత్వానికి ఉంది.

– మన ఆచార వ్యవహారాలలో కీలకంగా ఉండే, సాగుదారుల కుటుంబాల ఆర్థిక వెసులు బాటుకు ఉపయుక్తమైన శ్రీ గంధం సాగును, విలువలతో కూడిన దేశీయ బ్రాండ్‌లను ప్రోత్సహించాలని ప్రతిపాదించడం కూడా స్వాగతించదగిన చర్య.

– వాలనట్స్, ఆల్మోండ్స్, పైన్‌నట్స్ వంటి గింజల సాగును ప్రోత్సహించి రైతు ఆదాయాన్ని పెంపొందించేందుకు బడ్జెట్ సాయపడుతుంది. అందుకు తగిన సదుపాయాలను కల్పించేందుకు కేటాయింపులు జరగటం సంతోషదాయకం.

– భారత్–విస్తార్ కార్యక్రమం మరొకటి. దీని ద్వారా సేద్యం గురించి, అందుకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం గురించి రైతులందరికీ సకాలంలో పరిజ్ఞానం అందించే సమగ్ర సమాచార వ్యవస్థ ఇది. A1 సాంకేతికతను ఉపయోగించి, రైతులతో పలు భాషల్లో సంభాషించి, వారికి అవసరమైన పరిజ్ఞానం అందించేందుకు చర్యలు తీసుకొనడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలు బడ్జెట్‌లో చేర్చడం స్వాగతించవలసిన విషయం. ఇది రైతులకు ఎంతో మేలు చేసేదే. వ్యవసాయ సాంకేతికతను భారత వ్యవసాయ పరిశోధనా మండలి, అగ్రి స్టాక్ సహకారంతో సకాలంలో రైతులందరకి సమాచారాన్ని అందజేసి, ఆచరణలో పెట్టేందుకు సహకరిస్తారు. దీనితో సిబ్బంది పనితనం, చురుకుదనం 46 శాతం పెరిగి, ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని అంచనా.

ఇంతవరకు ఆహార పంటలు, పప్పు, నూనె గింజలలో ప్రోత్సహించినట్లు ఇప్పుడు అధిక విలువలు కల్గిన పంటలపై ప్రత్యేక శ్రద్ధ చూపటం వల్ల సన్న చిన్నకారు రైతులు లబ్ధి పొందగలరు. ఉద్యాన పంటలు, హెచ్చు విలువల గల పంటల సాగులో హెచ్చుమంది (70% వరకు) సన్న, చిన్నకారు రైతులో ఉండటం మరొక అంశం.

– ఉద్యానవన పంటలైన కూరగాయలు, పండ్లతోటల సాగును ప్రోత్సహించేందుకు గతం నుండి ప్రభుత్వం పలు పథకాలను రూపొందించింది. ఈ నేపథ్యంలో దశాబ్దకాలంలో సాధ్యమైన ఉద్యాన వన దిగుబడి, పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని వాటిని పలు ప్రాంతాలకు ఎగుమతులు చేసి ఆదాయం పెంపొందించుకోవచ్చని అంచనా.

– ఈ ప్రతిపాదనలతోపాటు రైతులకు ఉపయుక్తమైన సంక్షేమ పథకాలు :

ప్రధానమంత్రి–కిసాన్ పథకం కేటాయింపులలో (రూ.63500) మార్పులేదు. దీనితో సన్నచిన్నకారు రైతులకు నేరుగా లబ్ధి చేకూరుతుంది.

– పశుగణాభివృద్ధి ఆసరా: ఈ రాయితీలు రైతులకు, రైతు ఉత్పత్తిదారు సంఘాలకు, (పాలు/కోళ్ల ఉత్పత్తిదారులకు) అందుబాటులో ఉండి మేలు చేస్తాయి. గ్రామీణులకు ఉపాధి లభ్యత అవకాశాలు మెరుగవుతాయి.

– పంటల బీమా పథకం ద్వారా నష్టపోయిన రైతులు లబ్ధి పొందే అవకాశం ముమ్మందు కూడా కొనసాగుతుంది.

– అలాగే భూసార ఆరోగ్యకార్డుల జారీ, తుంపర్ల సాగునీటి పథకం (100 l.ha) మొదలైనవి కొనసాగుతాయి.

పలు పథకాలతో వ్యవసాయాభివృద్ధికి గత బడ్జెట్‌లలోను ప్రతిపాదనలు చేశారు. ఆహారధాన్యాల అధికోత్పత్తికి ధన ధాన్య కృషియోజన; పప్పుధాన్యాల ఉత్పత్తికి ఆత్మనిర్భర భారత్, అధికోత్పత్తి వంగడాలకు జాతీయ మిషన్, పత్తి ఉత్పత్తులు పెంచేందుకు ప్రత్యేక పథకం, కూరగాయలు, పండ్ల సాగుకు నూతన పథకం, మఖన్ అభివృద్ధికి (బీహార్‌లో) బోర్డు ఏర్పాటు చేశారు.

యూరియా కొరత నివారణకు బిహార్‌లో కర్మాగారం ఏర్పాటు, పశుపోషణ, డైరీ రంగాల వృద్ధి కొనసాగిస్తూనే, ప్రస్తుతం అధిక విలువలు కలిగిన పంటలు, పశుపోషణ, పాడి, కోళ్ల పెంపకం పథకాలతో పాటు మత్స్యసంపద పెంపు వంటి వాటికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు సూచనలు ఇచ్చేందుకు, A1 తో కూడిన సమాచార వ్యవస్థ ఏర్పాటు ఈ బడ్జెట్‌లో ఉన్నాయి. భారత వ్యవసాయ పరిశోధన మండలి, వ్యవసాయ సమాచార సాంకేతిక విభాగాల సహకారంతో పలు భాషల్లో రైతులకు ఆ పరిజ్ఞానం చేర్చి, పథకాలను చిత్తశుద్ధితో ఆచరణలోకి తెచ్చి, ఆయా పంటల ఉత్పాదకత, నాణ్యమైన పద్ధతిలో ఉప ఉత్పత్తులను గణనీయంగా పెంచి ఇటు దేశీయంగాను, అంతర్జాతీయంగాను సరఫరా చేసి, రైతులకు, వ్యవసాయాభివృద్ధికి, దేశ ఆర్థిక పరిపుష్టికి ప్రతిపాదనలను కొనసాగించిన బడ్జెట్ ఇది.

ప్రొ. పి.రాఘవరెడ్డి
ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
మాజీ ఉపకులపతి

వికసిత భారత్ కోసమే

ఇటీవల విశేషంగా చర్చకు వచ్చిన అంశం MNREGA, లేదా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు. అయితే ఆ పథకం ఆశయాన్నీ, అది అందిస్తున్న లబ్ధిని ఇంకాస్త పెంచుతూ కొత్త చట్టం రూపొందించారే తప్ప, ఆ పాత ఉపాధి హామీ పథకానికి స్వస్తి పలకని మాట నిజం. పాత పథకానికి మరింత ప్రయోజనం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం 2025 డిసెంబర్‌లో తయారు చేసినదే- వికసిత భారత్-గారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ చట్టం- 2025. క్లుప్తంగా 'వీబీ-జీ రామ్ జీ'/జీ రామ్ జీ అంటున్నారు. కొత్త పథకంలో విశిష్టత వికసిత్ భారత్ 2047 అనే ఆశయానికి దన్నుగా గ్రామీణ ఉపాధిని తీర్చిదిద్దే ప్రయత్నమే అసలు వాస్తవం.

పనిహక్కు అనే సంక్షేమ నినాదాన్ని నిజం చేయడానికి ఉద్దేశించిన పథకం, MNREGA. ఆగస్ట్ 23,2005న ఈ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఫిబ్రవరి 2, 2006 నుంచి అమలులోకి వచ్చింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉండగా ఆ చట్టం వచ్చింది. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రఘువంశీప్రసాద్ దీనిని ప్రవేశ పెట్టారు. ఇందుకు సంబంధించిన బిల్లులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనే పేర్కొన్నారు. దీని ప్రకారం ఈ పథకం నుంచి లబ్ధి పొందదలిచిన నైపుణ్యాలు లేని శ్రామికులు గ్రామ పంచాయతీలలో నమోదు చేసుకుని, జాబ్ కార్డులు పొందేవారు. అలా నమోదు చేసుకున్న 15 రోజులలోనే వారికి ఉపాధి చూపాలని చట్టం నిర్దేశించింది. అలాగే ఇందుకు నమోదు చేయించుకున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 100 పని దినాల పాటు ఉపాధి తప్పనిసరిగా కల్పించాలి. ఈ చట్టం స్థానంలోనే కొత్తగా వీబీ-జీ రామ్ జీ పథకం తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించిన బిల్లును డిసెంబర్ 16,2025న కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. MNREGA 100 పని దినాలకు హామీ ఇచ్చేది. కానీ ఆ స్థానంలో వచ్చిన కొత్త పథకం వీబీ-జీ రామ్ జీ 125 పనిదినాలకు హామీ ఇస్తున్నది. అలాగే వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగే 60 రోజుల పాటు ఈ పథకాన్ని నిలిపివేస్తారు. వీబీ-జీ రామ్ జీ కింద ఇచ్చే పనులు ఆ 60 రోజుల పాటు ఉండవని పంచాయతీలు మొదటే వెల్లడిస్తాయి. ఆ కాలంలో వ్యవసాయ రంగ పనులకు కూలీలను అందుబాటులో ఉంచాలన్న ధ్యేయంగా ఈ మార్పు చేశారు. కొత్త బిల్లును క్లుప్తంగా జీ రామ్ జీ అంటున్నారు.

గత రెండు దశాబ్దాలలో MNREGA ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ ఉపాధి కార్యక్రమాలలో ఒకటిగా మారింది. అది పనిచేసిన కాలంలో పదిహేను కోట్లకు పైగా జాబ్ కార్డులు జారీ అయ్యాయి. ఏటా ఏడు నుండి ఎనిమిది కోట్ల కుటుంబాలు ఉపాధిని కోరుతున్నాయి. మొత్తం వ్యయం రూ. 11.57 లక్షల కోట్లకు మించిపోయింది, వార్షిక కేటాయింపులు సాధారణంగా రూ. 60,000 కోట్ల నుండి రూ. 90,000 కోట్ల మధ్య ఉన్నాయి. అయితే ఒక్కొక్క కుటుంబానికి లభించే సగటు ఉపాధి రోజులు 45 నుండి 50 రోజులకు మాత్రమే పరిమితమయ్యాయి. చట్టంలో హామీ ఇచ్చిన 100 రోజుల కంటే చాలా తక్కువ. యూపీఏ 2 కాలంలో వ్యయం రూ. 2.13 లక్షల కోట్లు, NDA పాలన కాలంలో రూ. 8.53 లక్షల కోట్లు అయింది. ఇంత భారీ ఆర్థిక వ్యయం చేసినప్పటికీ గ్రామీణ ఉత్పాదకత సూచికలు – రైతుల ఆదాయం, వ్యవసాయేతర ఉపాధి, గ్రామస్థాయి వ్యాపారాలు – తగినంతగా పెరగలేదు. ఖర్చు, ఫలితాల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది.

MNREGA లోపాలు

నిజమైన ఉపాధి లోపం- చట్టపరంగా 100 రోజుల హామీ ఉన్నప్పటికీ సగటు పనిదినాలు 45-55 మధ్యే ఉన్నాయి. తెలంగాణలో అయితే ఇది 28 రోజులకు కూడా చేరడం లేదు.

వేతనాల ఆలస్యం-15 రోజుల్లో చెల్లించాల్సిన వేతనాలు ఆలస్యం కావడం వల్ల కార్మికులు అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది, పాల్గొనడం తగ్గుతోంది.

తక్కువ వేతన రేట్లు-2025-26లో రాష్ట్రాల వారీగా రోజుకు రూ. 241-రూ. 400 మధ్య ఉన్న వేతనాలు ద్రవ్యోల్బణం లేదా వ్యవసాయ కనీస వేతనాలకు సరిపోవడం లేదు.

అవినీతి నిధుల లీకేజీలు – నకిలీ జాబ్ కార్డులు, ఘోస్ట్ కార్మికులు, నిధుల దుర్వినియోగం, కాంట్రాక్టర్ జోక్యం కొనసాగుతోంది. గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో ఒక కోటికి పైగా నకిలీ జాబ్ కార్డులు నమోదయ్యాయి.

నాసిరకం ఆస్తుల సృష్టి-చాలా పనులు నాణ్యత లేని నిర్మాణంతో దీర్ఘకాల అభివృద్ధికి ఉపయోగపడటం లేదు.

కేంద్రీకరణ, స్థానిక పాలన బలహీనత- కేంద్రీకృత MIS వ్యవస్థలు, చీవీమీ వంటి డిజిటల్ హాజరు యాప్‌లపై అధిక ఆధారపడటం వల్ల పంచాయతీ రాజ్ సంస్థల ప్రణాళిక, అమలు, ఫిర్యాదు పరిష్కార పాత్ర తగ్గిపోయింది.

బహిష్కరణ, అసమానతలు – మహిళలు, SC/ST వర్గాలు, దూర ప్రాంతాలు డిజిటల్ గ్యాప్‌లు, సామాజిక వివక్ష వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

వ్యవసాయ కార్మిక మార్కెట్ వికృతి-సాగు కాలంలో కార్మికులు లభించక పోవడం రైతులకు సమస్యగా మారింది.

నిర్మాణాత్మక పేదరికంపై పరిమిత ప్రభావం-

తాత్కాలిక ఉపశమనం ఇస్తున్నా, నిర్మాణాత్మక పేదరికాన్ని తగ్గించలేకపోయింది. నోబెల్ విజేత అభిజిత్ బెనర్జీ హెచ్చరించినట్లుగా – 'ఉపాధి పథకాలు ఉత్పాదక సామర్థ్యాన్ని సృష్టించకపోతే అవి ఖరీదైన నిల్వ వ్యవస్థలుగా మారుతాయి.'

భారత్ మారింది - విధానం కూడా మారాలి

2025 నాటి భారత్, 2005 నాటి భారత్ కాదు. దాదాపు అన్ని గ్రామాలకు విద్యుత్ చేరింది.

జీ రామ్ జీ

ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా గ్రామీణ రహదారులు విస్తరించాయి. డిజిటల్ చెల్లింపులు, ఆధార్ ఆధారిత వ్యవస్థలు సాధారణమయ్యాయి. నేడు ప్రధాన సమస్య నిరుద్యోగం కంటే నైపుణ్యాల కొరత. వాతావరణ మార్పులు నీటి సంరక్షణ, నేల ఉత్పాదకత, సుస్థిర వ్యవసాయానికి కొత్త ప్రాధాన్యత తీసుకొచ్చాయి. PM గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా ఆకలి సమస్య చాలావరకు పరిష్కారమైంది. పేదరికం 2005లో 28% నుండి 2025లో సుమారు 5%కు తగ్గింది.

MNREGA వ్యయానికి
ప్రత్యామ్నాయ అవకాశ వ్యయం

MNREGAపై ఖర్చు చేసిన రూ. 11.53 లక్షల కోట్లతో ఒక వేళ శాశ్వత పనులు, ఉత్పాదకత చేబట్టి ఉంటే, వీటిని నిర్మించగలిగేవాళ్లం. 4.6 కోట్ల శాశ్వత ఇళ్లు, లేదా 1.15 లక్షల కి.మీ. 4– వరుసల జాతీయ రహదారులు, లేదా 11.5 లక్షల కి.మీ. గ్రామీణ రహదారులు. 19,000 ఆధునిక 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రులు లేదా 2.3 లక్షల డిజిటల్ సౌకర్యాలతో పాఠశాలలు లేదా 1,150 ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు లేదా 57 కోట్ల గృహాలకు త్రాగునీటి కనెక్షన్లు లేదా 11.5 కోట్ల హెక్టార్ల సాగునీటి విస్తరణ లేదా 1.15 లక్షల కి.మీ. కొత్త రైల్వే లైన్లు లేదా 2.8 లక్షల మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యం. అయినా ఈ భారీ వ్యయం తర్వాత కూడా గ్రామాల్లో స్పష్టంగా కనిపించే శాశ్వత మూలధన ఆస్తులు చాలా తక్కువగా ఉన్నాయి.

VB గ్రామ్+బిల్: నిర్మాణాత్మక అభివృద్ధి మార్గం

VB గ్రామ్ + బిల్ ఒక సరళమైన సూత్రంపై ఆధారపడింది. వేతనాలు – పనులు–విలువైన ఆస్తుల సృష్టి.

ఇది సామాజిక న్యాయాన్ని తగ్గించదు – ఆధునీకరిస్తుంది. ప్రభుత్వ బాధ్యత శాశ్వత వేతన హామీ కాదు, ఉత్పాదక ఉపాధి హామీ. ఉపాధి కొలిచే ఆర్థిక ఫలితాలకు అనుసంధానమవుతుంది. పనులు గ్రామ అభివృద్ధి ప్రణాళికలతో అనుసంధానమై ఉంటాయి. ఆస్తులు దీర్ఘకాల లాభాలను అందించాలి.

1) అపరిపక్వ శ్రమ నుండి నైపుణ్యాధార ఉపాధికి: VB గ్రామ్ + ఉపాధితో పాటు నైపుణ్యాలను అనుసంధానిస్తుంది. కార్మికుల సామర్థ్యాల ఆధారంగా మ్యాపింగ్ చేసి మేసన్రీ, ఎలక్ట్రికల్ పనులు, నీటి నిర్వహణ, సోలార్ నిర్వహణ, వ్యవసాయ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో శిక్షణ, సర్టిఫికేషన్ ఇస్తుంది.

2) గ్రామం = ఆర్థిక యూనిట్: VB గ్రామ్ + గ్రామాన్ని అభివృద్ధి ప్రణాళిక కేంద్రంగా మారుస్తుంది. ప్రతి గ్రామం ఐదు సంవత్సరాల వృద్ధి ప్రణాళిక రూపొందిస్తుంది: 1) నీటి భద్రత 2) వ్యవసాయ ఉత్పాదకత 3) గ్రామ మౌలిక వసతులు 4) వాతావరణ ప్రతిఘటన. ఈ ప్రణాళికలకు అనుగుణమైన ఉత్పాదక ఆస్తులకే నిధులు విడుదల అవుతాయి.

3) కేంద్ర ప్రణాళిక నుండి గ్రామ పంచాయతీ ప్రణాళికకు: ప్రతి గ్రామ అవసరాలు గ్రామానికే బాగా తెలుసు. అందుకే ప్రణాళిక, నిధుల వినియోగ అధికారాలను గ్రామ సభలకు బదిలీ చేస్తారు.

4) బడ్జెట్ సంస్కరణ: వార్షిక బడ్జెట్: రూ. 1,51,282 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా: రూ. 95,692 కోట్లు, రాష్ట్రాల వాటా: 40%. భారతదేశంలో 2.60 లక్షల గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ విధానంలో:, ప్రతి గ్రామానికి ఏటా రూ. 50 లక్షలు, ఐదేళ్లలో రూ. 2.5 కోట్లు. ఇది గ్రామ అభివృద్ధికి గట్టి మూలధనం.

5) అవినీతి నివారణకు టెక్నాలజీ: AI ఆధారిత మానిటరింగ్, జియో ట్యాగింగ్, ఆధార్–బయోమెట్రిక్ హాజరు, రియల్ టైమ్ డాష్‌బోర్డులు, తప్పనిసరి సోషల్ ఆడిట్లు.

6) పనిదినాల సంస్కరణ: 100 రోజుల బదులు 125 రోజుల ఉపాధి హామీ. అటవీ ప్రాంతాలకు అదనంగా 25 రోజులు. 15 రోజుల్లో వేతనాలు. ఆలస్యం అయితే వడ్డీ చెల్లింపు. సాగు కాలంలో రైతులకు కార్మిక లోపం రాకుండా 60 రోజుల విరామం.

7) పరిపాలనా బలోపేతం: పరిపాలనా వ్యయం 6% నుండి 9%కి పెంపు, మెరుగైన పర్యవేక్షణ, అవినీతి నియంత్రణ కోసం.

ముగింపు: సంస్కరణ అంటే తిరస్కారం కాదు

ఒక సందర్భంలో వ్యవసాయ శాఖ మాజీమంత్రి శరద్ పవార్ వ్యవసాయ రంగానికి కార్మికుల కొరత ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోటును ఇప్పుడు తమ ప్రభుత్వం పరిష్కరిస్తున్నదని శివరాజ్ సింగ్ సభకు తెలియచేశారు. MNREGA కారణంగా వ్యవసాయ రంగం కుంటుపడే పరిస్థితి వచ్చిందన్న ఆరోపణలు గతంలోనే వెల్లువెత్తాయి. అలాగే వ్యవసాయం పనుల కాలంలో ఆ చట్టం కింద కల్పించే ఉపాధి విషయంలో కొన్ని పరిమితులు ఉంటే మంచిదన్న అభిప్రాయాన్ని కూడా నిపుణులు వెల్లడించిన సంగతి విస్మరించలేం. ఈ అంశాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుంది. ఎన్‌డీఏ ప్రభుత్వం చేసింది పథకానికి పేరు మార్చడం మాత్రమే కాదు. ఆ పథకంలోని లోపాలను చాలా వరకు సవరించింది.

ఇది గ్రామీణ ఉపాధి వ్యవస్థకు సమూలమైన, ప్రయోజనకరమైన మార్పు. అధికార పక్ష సభ్యులు కొందరు చెప్పినట్టు MNREGA అన్ని వర్గాలకు సమాన స్థాయిలో ఉపయోగపడడం లేదన్నది నిజం. ప్రధానంగా కొండకోనలలో గిరిజనులకు MNREGA తగిన విధంగా ఆర్థిక లబ్ధిని చేకూర్చ లేకపోతున్నది.

జీ రామ్ జీ ఆ లోటును భర్తీ చేస్తుంది. ఉపాధి కల్పించే తీరులో ఆయా ప్రాంతాల పరిస్థితు లను MNREGA పరిగణనలోనికి తీసుకోలేదు. దానితో భారత్‌కు ప్రధాన ఆధారం వ్యవసాయ రంగం మీద దాని దుష్ప్రభావం పడింది. ఏ విధంగా చూసినా మన కాలానికి సరైనది జీరామ్‌జీ. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా ఉన్న దేశం 2005 సంక్షోభ మోడల్‌కు కట్టుబడి ఉండలేదు. నిజమైన సామాజిక న్యాయం అంటే అంతులేని దానాలు కాదు – గౌరవప్రదమైన ఉపాధి, ఆస్తుల సృష్టి, ఆర్థిక స్వావలంబన. అదే జి రామ్ జి లక్ష్యం. ముగించే ముందు ఒకమాట "డబ్బులు ఎవరికీ ఊరికే రావండి".

డా. బూర నరసయ్య గౌడ్
ఉపాధ్యక్షులు– బీజేపీ తెలంగాణ,
మాజీ ఎంపీ, భువనగిరి

గణపతిదేవుడు

23

అలా కాకతీయ రాజ్యం.. దాని సామంత రాజ్యలలోని తెలుగు ప్రజలు అత్యంత వైభవంగా, యుద్ధభయాలు లేకుండా ప్రశాంతంగా జీవిస్తున్న కాలం మరో పదేళ్లు పూర్తిచేసుకుంది.

గణపతిదేవుని పట్ల ఆరాధనతో, ఉమ్మడిగా జీవించడంలోని మాధుర్యం, రక్షణ, నిబ్బరత గుర్తిస్తున్న సామంత రాజ్యాలు పక్క రాజ్యాలనుండి శత్రుభయం లేకుండా జీవిస్తున్నారు. దూరాన ఎక్కడెక్కడో ఉన్న తెలుగుప్రజలు తిరిగి తెలుగు రాజ్యాల్లో ఏదో ఒక తెలుగు రాజ్యానికి వచ్చి స్థిరపడుతున్నారు. ఇక్కడున్న పరభాషీయులు వారి వారి భాషా రాజ్యాలకు వెళ్లి పోతున్నారు. తిక్కనామాత్యుని ఉద్బోధల వల్ల చోడరాజులంతా తెలుగుచోడ రాజులుగా ప్రకటించుకుని, అలా చెప్పుకుంటున్నారు, పిలిపించుకుంటున్నారు.. శాసనాలలో అలాగే వాయించుకుంటున్నారు. చోళులకు, చాళిక్యులకు కప్పాలు, పన్నులు చెల్లించడం పూర్తిగా ఆగిపోయింది.

తెలుగు సామ్రాజ్యపు హద్దులు కనుచూపులో కనపడుతున్నాయి. విక్రమసింహపురి పాలకుడు మనుమసిద్ధి మరణించాడు. ఆయన కుమారుడు తిక్కభూపాలుడు నెల్లూరు రాజయ్యాడు. రెండవ భల్లాలుడు కూడా మరణించాడు. ఆయన కుమారుడు నరసింహదేవర హోయసల రాజ్యానికి పాలకుడయ్యాడు. దక్షిణావర్తంలో చోళుల పాలన కేవలం తంజావూరు పట్టణానికే పరిమితమయ్యింది. ఇప్పుడు పాండ్యులు తమిళ రారాజులుగా ఓ వెలుగు వెలుగుతున్నారు. తెలుగు, తమిళరాజ్యాల హద్దుల వద్ద మాత్రం ఏ గ్రామం ఎవరికి చెందాలి అనేది స్పష్టం కావడం లేదు. విక్రమసింహపురి మాత్రమే కాదు వెలనాడు.. అది దాటి వేంగీ వరకు తిరిగి జయిస్తామని పాండ్య ప్రభువు జటావర్మన్ కులశేఖర ప్రకటిస్తున్నాడు.

ఇటు వాయవ్యాన రాయచూరు రాజ్యప్రాంతాలపై కాకతీయులు, హోయ సలలు, దేవగిరి యాదవుల మధ్య పీటముడి ఉంది.

హోయసల బల్లాలుని మరణం గణపతిదేవునికి పెద్ద దెబ్బ.

నరసింహదేవర మంచివాడే కావచ్చు కానీ ఇచ్చిపుచ్చుకునే ధోరణి తక్కువ. అన్నింటిని మించి గణపతిదేవుడు ఊహించిన దానికంటే దేవగిరి సింఘణదేవుడు మరింత బలంగా ఎదిగిపోతున్నాడు. చెల్లెలు సోమలదేవి పట్ల మమకారం బోలెడు. చెల్లెలికి కానుకలకు లోటు రానివ్వడు. అన్నపై ఈగ వాలనివ్వదు సోమల. బావమరిదిగా బావగారి పట్ల వినయ విధేయతలకు తక్కువేం లేదు. కాని ఎందుకో సింఘణ పట్ల సౌకర్యంగా ఉండలేకపోతున్నాడు గణపతిదేవుడు.

కారణం కవ్వల హత్యకావచ్చు.

బాల కవ్వల భర్తగా చెప్పుకుంటూ వచ్చిన కేయూర..అతనితో పాటు వచ్చిన బృందశీ సింఘణ దేవుని అణచి వేతను తట్టుకోలేక గణపతిదేవుని శరణు వేడారు. వారిలో కాయస్తులు కూడా ఉన్నారు. కాయస్థ వీరులు అద్భుతమైన ఆశ్వికులు. అశ్వయుద్ధంలో ఆరితేరినవారు. శత్రువులను మట్టి కరిపించగలరు. వారందరికి ఆశ్రయమిచ్చాడు గణపతిదేవుడు.

పనిలోపనిగా "వీళ్లను ఏమి చేద్దాం?" అని తిక్కనామాత్యునికి లేఖ పంపాడు.

"ఏ శత్రువు వల్ల పారిపోయి వచ్చి మనలను శరణు కోరారో ఆ శత్రువు పైనే ప్రయోగించడం రాజనీతి" అన్నది ఆయన జవాబు.

అలాగే చేశాడు గణపతిదేవుడు. కొందరిని పానగల్లు, కొలనిపాక, కందూరు నాడు, ఎరువనాడు ప్రాంతాలను ఎంపిక చేసి కొన్నికొన్ని నాడుల పాలన వారికి అప్పగించాడు.

కేయూరకు పేరు మార్చి, గంగయ అనే తెలుగు పేరు ఉంచాడు. కేయూరను, కొందరు కాయస్త వీరులను తిక్కనామాత్యులు చెప్పినట్లు కన్నడభాషా సరిహద్దు వద్దనున్న తెలుగు ప్రాంతాలను అప్పగించాడు.

"నువ్విప్పుడు పూర్తిగా కాకతీయ వీరుడివి. హద్దు అవతల కొత్తగా పాలనకు వచ్చింది సింఘణదేవుడు. అతనిపై పగ తీర్చుకోవడానికి తగిన స్థానం కల్పించాను. తగిన సమయం కోసం ఎదురుచూడు గంగయా.."

గణపతిదేవుని కాళ్లపై పడ్డాడు కేయూర.

ఇప్పుడు కేయూర పేరు గంగయ.. గంగయ సాహిణీ!!

* * *

సిద్దప్పరుసుశెట్టి కోష్టాగారశీ, బెళగావి పట్టణం.

హోయసల రాజ్యంలో ఓ ప్రముఖ పట్టణం బెళగావి. దేవగిరి సింఘణదేవుడు అప్రతిహతంగా జైత్రయాత్ర చేస్తూ హోయసల సామ్రాజ్యాన్ని కబళిస్తూ దిగువకు చొచ్చుకుపోతున్నాడు. ఆతని ఆదేశాలపై మరాఠ కవి, పండిత, నాట్యశిల్పులే కాదు వణిజశ్రేణి ప్రముఖులు కూడా కన్నడరాజ్యాన్ని మరాఠ రాజ్యం చేసేస్తున్నారు.

మరాఠ వణిజ ప్రముఖులు కన్నడ మహావణిజులను పక్కకు నెట్టేసి కన్నడరాజ్య వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు.

అందులో ముఖ్యుడు.. దేవగిరి సింఘణదేవునికి అత్యంత ఇష్టుడు సిద్దప్పరుసు శెట్టి.

అతని కోష్టాగారశీ ఓ చిన్న గ్రామమంత పెద్దది. కొత్తగా సాధించిన విజయంతో కొత్త తళుకుబెళుకులతో మెరిసిపోతోంది. విశాలమైన ఓ మహారాజ కోటలా ఉన్న ఆ ప్రాంగణం ఎడ్లబళ్లతో.. పెద్దపెద్ద పెరిక సంచులను ఎత్తుతూ.. దించుతూ.. మోసుకుని వేగంగా పరుగులు పెడుతున్న మందీమార్బ లంతో కిటకిటలాడుతోంది. అప్పుడే బయటనుండి ఓ అశ్వికుడు అతి వేగంగా లోపలికి వచ్చాడు. ఆ అశ్వాన్ని, దానికున్న మహారాష్ట్ర సంప్రదాయ అలంకరణను చూసి.. దాని కులీనతను గుర్తించిన రక్షణ భటులు, సైనికులు, వణిజుని ఆంతరంగిక రక్షణ భటులు ఎవ్వరూ దానిని ఆపలేదు. భవనం వరండా వరకు వెళ్లిన అశ్వికుడు అక్కడ అశ్వాన్ని దిగి వేగంగా మెట్లు ఎక్కి లోపలికి వెళ్లాడు. దౌవారికులు ద్వారం వద్దే ఆపేశారు.

తానెవరో చెప్పాడు అశ్వికుడు.

అది విని ఓ దౌవారికుడు లోపలికి వెళ్లా

మత్తి భానుమూర్తి

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

చురుగ్గా.

అది శ్రీమతి బాల కవ్వలాబాయి గారి తాత్కాలిక విడిది గృహం.

దేవగిరిమహారాజు సింఘణదేవులవారి సంధివిగ్రహి ఆమె. మరాఠా వణిజుడు సిద్ధప్పరుసుశెట్టి కోష్టాగారం ప్రక్కనే ఈ విడిదిగృహం ఉంది. అక్కడికి ఓ అశ్వికుడు వచ్చి తానెవరో అక్కడున్న దౌవారికునికి తెలియజేశాడు. అది విని ఓ దౌవారికుడు లోపలికి వెళ్లాడు చురుగ్గా.

అప్పుడా బాలకవ్వలాబాయి పాతికమంది 'రాశి వణిజులతో' ఆంతరంగిక సమావేశంలో ఉంది. ఈ రాశి వర్తకులంతా సిద్ధప్పరుసుశెట్టి సహాయ వణిజుల బృందం. దౌవారికుడు బాయిగారి ఆంతరంగిక కార్యదర్శి సొంకణ భట్టు దగ్గరకు వెళ్లి అతనితో.. ఎవరో అశ్వికుడు బాయిగారిని కలవడానికి వచ్చాడన్న సంగతి చెప్పాడు. ఆ ఆంతరంగిక కార్యదర్శి కదిలి 'రాశి వణిజులతో' నవ్వుతూ ముచ్చట్లు చెబుతున్న కవ్వలాబాయికి దగ్గరగా నిల బడి చెప్పాడు.

"అమ్మా.. తమరి భర్తగారైన శ్రీ కేయూరదేవుల వారి నుండి వార్తాహరుడు వచ్చాడమ్మా. ప్రవేశపెట్టమందురా?"

అంతే. హఠాత్తుగా పెద్ద బరిసె వచ్చిపడినట్లుగా అక్కడున్న అతిథులంతా లిప్తకాలం స్థాణువై పోయారు.

'ఏవిటీ.. ఈ అప్సరసకు వివాహమయ్యిందా..!? చూడ్డానికి అద్భుతమైన రాజాస్థాన వేశ్యలా ఉంది కదా. ఆమెతో మాట్లాడుతున్నా ఆమె తనూ లావణ్యాన్ని రెప్పవేయకుండా చూస్తూ నోట చొంగ కార్చుకుంటున్న వారంతా లిప్తకాలం దిగులుపడి పోయారు.

ఆమె.. ఆ కవ్వలాబాయి.. చటుక్కున లేచి నిలబడింది.

"ఆ.. మా శ్రీవారు జాబు పంపారా.. ఏది ఎక్కడ.." అంటూ వార్తాహరుని చూస్తూ తత్తరపాటుతో వేగంగా వెళ్లి అతని చేతిలోని మంజూషను అందుకుని తెరచి.. చుట్టి ఉన్నలేఖను విడదీసి చదువుకుని.. భర్తతోనే సంభాషించినట్లు అనురాగ పారవశ్యంతో ఆ లేఖను బుగ్గలకు హత్తుకుని.. కనులు మూసుకుని.. పులకించిపోతోంది.

ఈ దృశ్యం అక్కడున్న అతిథులకు కొంత ఆశ్చర్యాన్ని.. కొంత అసూయను రేకెత్తించింది.

ఆమె ఆ వార్తాహారుడ్ని అభినందించి పంపేసి తిరిగి తన పల్యంకంలో కూలబడింది.

శ్రీవారి ఉత్తరం కలిగించిన మాధుర్య మహిమ ఆమె ముఖమంతా అలము కున్నట్లు అందరికి తెలుస్తోంది. అందరిని చూస్తూ, "క్షమించండి అతిథులారా! మావారి నుంచి లేఖ అంటే ఆగలేకపోయాను. అది చదువుకుంటే వారిపై ఉన్న విరహం దూరమయ్యింది. ఆ చెప్పండి.. మన వ్యూహంపై చర్చ ఎంతవరకు వచ్చింది?!"

ఆమెను ఆ అద్భుత తనూలావణ్యాన్ని.. ఎలా స్వంతం చేసుకోవాలా అని ఉవ్విళ్లూరుతున్న వాళ్లంతా కాస్త నిరుత్సాహపడినా కోలుకుని తిరిగి చర్చలు కొనసాగించారు. కాని ముందటి ఉత్సాహం లేదు.

చర్చల సారాంశం సరిహద్దు గ్రామాలలోని తెలుగుభాషా ప్రజలను నిలువరించి మరాఠీ భాషా వాదులుగా ఒప్పించి ఇక్కడే ఉంచాలి.

"మీరేం చేస్తారో నాకు తెలియదు. మహారాజు సింఘణదేవులవారు, మహా వణిజులు సిద్ధప్పరుసుశెట్టి గారు తరఫున చెబున్నాను. మీమీ ప్రాంతాలలో అమలు చేయవలసింది మీరే. తెలుగు ప్రజలు అనే వాళ్లు మనరాజ్యంలో ఉండకూడదు. అంతా మరాఠీభాషా ప్రజలే. వాళ్లు వాళ్లు హద్దు దాట కూడదు. ఇక్కడ తెలుగు మాట్లాడకూడదు. ఉంటే ఉంటారు లేకుంటే ఛస్తారు. అడ్డంగా నరికేయండి. బరిసెలతో పొడిచేయండి. భాషా గొడవలు సృష్టించండి. ఇళ్లు తగలేయండి. స్త్రీలను బలాత్కరించండి. ముసలాళ్లను పసిపిల్లలను మంటల్లో పడేసి మసి చేయండి. తెలుగు రాజ్యాలలో అల్లకల్లోలం సృష్టించాలి. అందుకు ప్రతిగా మీకేమీ కావాలంటే అది ఇవ్వడానికి దేవగిరి రాజ్యాధినేత సిద్ధం

మొదటగా సౌమ్యంగా చెప్పిన ఆమె చివరి చివరికి పిడికిలి బిగించి గట్టిగా అరుస్తూ ఉద్రేకంతో వణికిపోతూ తన కార్యక్రమాన్ని వివరించింది.

ఇక్కడ బెలగావిలోనే కాదు సూరవరంలో, ద్వారసముద్రంలో, ధార్వాడలో.. మరిన్ని కన్నడ పట్టణాలలో..

ఇలాగే వాణిజ్యవర్గాలను కూడగట్టి తెలుగన్నడ సరిహద్దు పొడవునా మారణ హోమం సృష్టిస్తోందామే. కొన్ని సరిహద్దు గ్రామాల వద్ద ఇనుపకంచెలు వేయించింది. అక్కడికి వెళ్లితే చాలు ఎక్కడి నుండో బల్లెం వచ్చి గుచ్చుకుంటుంది. పసిపిల్లలను తల్లిదండ్రుల ముందే నరికివేస్తారు. ఆడపిల్లలను పట్టపగలు అక్కడే బలాత్కరిస్తారు.

ఇది సరిహద్దు ఆవల హోయసల రాజ్యపు వ్యవహారమని, సరిహద్దు ఈవల ఉన్న తెలుగుచోడ రాజ్య పాలకులు, 'మనకెందుకులే..' అని ఊరుకున్నారు కాని తెలుగు ప్రజలు మాత్రం చావలేక బతకలేక అల్లాడిపోతున్నారు. ఈ తెలుగు ప్రజల ఊచకోత చూస్తూ హద్దు ఈవలనున్న ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది.

మొదటగా ఈ అంశం తిక్కనామాత్యుని వద్దకు వెళ్లింది. ఆయన తీవ్రంగా స్పందించారు. వెంటనే గణపతిదేవుని వద్దకు వేగును పంపాడు. అప్పటికే కాకతీయ వేగులు ఈ అంశాన్ని గణపతిదేవుని నివేదించారు. ఆయన వెనువెంటనే సర్వ సైన్యాధ్యక్షుడు రుద్రసేనానిని, మహాప్రధాని గంగాధరమంత్రిని

సమావేశ వరచి చర్చించాడు. వెలనాడు మండలేశ్వరుడుగా పాలిస్తున్న ఆత్మీయుడు జాయ చోడునికి కూడా వర్తమానం పంపి ఆయన అభిప్రాయం కూడా తీసుకున్నాడు.

"తెలుగు చోడులనందరిని సమయత్తపరచండి. సింఘణదేవుని అణచివేత తట్టుకోలేక మహారాష్ట్రం నుండి వచ్చి మమ్మల్ని శరణువేడిన కొందరు వీరులను అక్కడే కొన్నినాడులలో పాలకులుగా నియమించాను. వారంతా మరాఠ భాషీయులే కాని సింఘణ శత్రువులు. కనుక మనకు మిత్రులు. వారిని మీరు కలుపుకోవాలి. సింఘణ వణిజులను ముందు పంపి వెనక యుద్ధసన్నద్ధు డౌతున్నాడు. మనమూ అదే పంథాను అనుసరిద్దాం. విక్రమసింహపురి అందుకు సిద్ధంగా ఉండాలని మా మాటగా తిక్కభూపాలునికి చెప్పండి.."

ఇది తిక్కనామాత్యునితో జరిపిన మంతనాల సారాంశం.

* * *

ముద్గల నగరం, హోయసల రాజ్యం. రాత్రి అప్పుడప్పుడే చిక్కపడుతోంది.

ముద్గల.. హోయసల రాజ్యంలోనిదే కానీ ఇటీవల యుద్ధంలో గెలిచిన దేవగిరి రాజ్య స్వాధీనంలో ఉంది.

ఈ ప్రాంతపు వణిజుడు చిక్కరేవేంద్రశెట్టి నివాసం మూడో అంతర్వు అంచున నిలబడి దూరంగా తగలబడుతున్న తెలుగువారి గ్రామాన్ని ఆనందంగా తిలకిస్తోంది బాలకవ్వలాబాయి.

ఆమెకు ఇష్టమైన కొబ్బరి పాయసాన్ని వేడివేడిగా పళ్లెరంలో పెట్టి తీసుకు వచ్చిన పరిచారిక వెనగ్గా నిలబడి ఆమె దృష్టి మరల్చడానికన్నట్లు గొంతు సవరించుకుంది.

అది విన్న కవ్వల వెనుదిరిగి బిగ్గరగా నవ్వుతూ, "విన్నావే.. ఆ మంటల చిటపటలు.. అవి తెలుగోళ్ల చావు మంటలు.. గ్రామంలోని తెలుగుల ఇళ్లనీన ఇళ్ళన్నీ మనవాళ్లు చలిమంటగా తగలబెట్టేస్తున్నారు. హహ్హహ్హహ్హా..హహ్హా." ఆనందంతో వికట్టాట్టహాసాలు చేస్తూనే ఉంది. పగలబడి నవ్వుతూ మందిరమంతా కలయ తిరుగుతోంది. మంటల శబ్దాలు చెవికి వినరాకున్నా ఆ శబ్దాలు, ఆ గృహవాసుల హాహాకారాలు వినిపిస్తున్నట్లు కవ్వల చూస్తూ ఆనందించడం ఆ పరిచారికకు దినమూ అనుభవమే.

ఆమె ఏదో అనబోయింది.

అప్పుడే మెట్లెక్కి లోపలికి ప్రవేశించాడు సింఘణదేవుడు, పక్కన చిక్కరేవేంద్రశెట్టి.

"ఏమి ఆనందం కవ్వలా.. ఏమి చూస్తున్నావ్ ??" నవ్వుతూ అడిగాడు సింఘణదేవుడు.

ఆమె చివ్వున తలతిప్పి చూసింది.

"అరె.. మహారాజశ్రీ బావగారు.. ఎప్పుడు విచ్చేశారు తమరు. క్షమించాలి.. అన్సలు చూసుకోలేదు."

"సరి సరి.. మరదల తుళ్లింతలు ఈ బావకు అనుభవమేకదా.. అనుభవమే కాదు.. ఆనందం కూడా" అంటూ ఆయన ఫక్కున నవ్వగా శెట్టి కూడా అర్థయమైనట్లు శ్రుతి కలిపి మరింత పెద్దగా నవ్వాడు.

శెట్టి అభిప్రాయాన్ని సమర్థిస్తున్నట్లు ఆనందంగా చేతెలెత్తి చప్పట్లు కొట్టింది బాల కవ్వలాబాయి. పొంగిపోయాడు సింఘణదేవుడు.

"వచ్చి తీరాలి. ఏ భాష అయితేనేం.. అన్ని రాజ్యాలు.. ఈ దక్షిణావర్తం అంతటికీ సింఘణదేవ బావగారే చక్రవర్తులు. అందుకు ఎవరు అడ్డువచ్చినా.. అదిగో అలా మంటలకు మసి కావలసినదే.." అంది పళ్లు పటపట కొరుకుతూ. ముగ్గురూ దూరంగా ఆకాశానికి ఎగసిపడుతున్నమంటలను ఆనందంగా చూస్తున్నారు.

బాలకవ్వల పరిచారికను చూస్తూ, "ఏమే.. ఈ సంతోష సమయంలో మన అతిథులకు కూడా పాయసం తెచ్చి పెట్టవే. తీపి తింటూ మంటలను ఆనందంగా తిలకిస్తారు.." అంది.

పరుగున కిందికి వెళ్లి మరి రెండు పాయస గిన్నెలు తెచ్చి ముగ్గురికి అందిం చింది పరిచారిక. తింటూ ముచ్చట్లు అయ్యాక అన్నాడు శెట్టి.

"ప్రభూ.. కొందరు వణిజులు కింద నాకోసం వేచి ఉన్నారు. నాకు శలవు ఇప్పించండి. తమరు ముచ్చట్లు కొనసాగించండి.." వంగి నమస్కరించి వెనుదిరిగాడు చిక్కరేవేంద్రశెట్టి.

ఇద్దరే ఉన్నారు. బాలకవ్వల, సింఘణ.

"సంతోషం బావా.. నా పగ తీర్చుకోవడానికి నాకెంతో సహాయపడు తున్నావ్.." అంది బాలకవ్వల.

నవ్వి లేచి దూరంగా తగలబడుతున్న గ్రామాల మంటలను చూస్తున్నాడు.

"ఈ మంటలను చూస్తుంటే నాలో రగిలిన ఆనాటి ఆ మంటలు జ్ఞప్తి కొస్తున్నాయి బావా.."

అంటూ అతని పక్కకు వెళ్లింది కవ్వల.

"సరే సరే.. ఇశీకెన్నాళ్లు ఆ దురదృష్ట దినాన్ని తలచుకుని బాధ పడతావ్ కవ్వలా?!.." అన్నాడు సింఘణ.

"అది మర్చిపోయే సంఘటనా బావా..!అది ఎప్పుడూ నా గుండెల్లో మండుతూనే ఉంటుంది.నా అక్క దారుణమరణానికి కారణమైన ఆ కాక తీయుడు.. సర్వనాశనమై నా సోదరిని తలచుకుంటూ కుళ్లికుళ్లి ఏడవాలి. వాడ్ని ఓడించి తిరిగి మళ్లీ మన దేవగిరి కారాగారంలో బంధించాలి. అక్కడ వాడు తను చేసిన పాపానికి కుళ్లికుళ్లి ఏడుస్తూ చావాలి. అప్పుడే నాకు శాంతి.. మనశ్శాంతి.."

బాల కవ్వలబాయి పల్యంకం నుంచి లేచి ఉద్వేగంతో ఊగిపోతూ గొంతెత్తి అరుస్తూ చెప్పింది. లేచి వెళ్లి కవ్వల భుజాలు పట్టి ఆమెను ఊరడిస్తూ పల్యంకంలో కూర్చోబెట్టాడు.

"మనం ఆ దిశగానే వెళుతున్నాం. కవ్వలా.. విజయవంతంగా వెళుతున్నాం. ఇప్పుడు రాజ్యాలను వంశనామాలతో కాకుండా భాషా రాజ్యాలుగా పిలుస్తున్నారు. దాంతో మనం కూడా మరాఠా భాషారాజ్య స్థాపనకై విజృభిస్తున్నాం. ఇప్పటివరకు అందమైన ఆమె ముఖం ప్రత్యూషపు సూర్యబింబంలా లేత ఎరుపు వర్ణంతో కళపెళలాడింది.

"దేవగిరిరాజ్యపు వాణిజ్య సంధివిగ్రహి బాల కవ్వలబాయి గారు ఎల్లప్పుడూ అలా నవ్వుతూనే ఉత్సాహంగా ఉంటూ దేవగిరి పాలకుల సహృదయతను ఈ కన్నడ సీమశీతా గుబాళింప జేస్తున్నారు ప్రభూ.." అన్నాడు శెట్టి.

ముగ్గురూ నవ్వులతో తమ ఆత్మీయతను ప్రకటించారు.

"కన్నడసీమ.. మరాఠాసీమ.. తెలుగుసీమ.. భాషాపరంగా రాజ్యాలు, తదనుగుణంగా హద్దులు ఏర్పడుతున్నాయి. రాజ్యాల వంశ నామాలు మరుగున పడిపోతున్నాయి. ఎంత మార్పు??!!" అన్నాడు సాలోచనగా సంఘణదేవుడు.

"అవును ప్రభూ.. త్వరలో అన్ని.. మూడు రాజ్యాలూ.. ఏకమై మరాఠా రాజ్యంగా.. తమ చక్రవర్తిత్వం క్రిందికి వస్తాయి మహారాజా.." అన్నాడు శెట్టి.

ఆమెకు ఇష్టమైన కొబ్బరి పాయసాన్ని వేడివేడిగా పళ్లెరంలో పెట్టి తీసుకు వచ్చిన పరిచారిక వెనగ్గా నిలబడి ఆమె దృష్టి మరల్చడానికన్నట్లు గొంతు సవరించుకుంది. అది విన్న కవ్వల వెనుదిరిగి బిగ్గరగా నవ్వుతూ, "విన్నావే.. ఆ మంటల చిటపటలు.. అవి తెలుగోళ్ల చావు మంటలు.. గ్రామంలోని తెలుగుల ఇళ్లనీన ఇళ్ళన్నీ మనవాళ్లు చలిమంటగా తగలబెట్టేస్తున్నారు. హహ్హహ్హహ్హా..హహ్హా." ఆనందంతో వికట్టాట్టహాసాలు చేస్తూనే ఉంది. పగలబడి నవ్వుతూ మందిరమంతా కలయ తిరుగుతోంది. మంటల శబ్దాలు చెవికి వినరాకున్నా ఆ శబ్దాలు, ఆ గృహవాసుల హాహాకారాలు వినిపిస్తున్నట్లు కవ్వల చూస్తూ ఆనందించడం ఆ పరిచారికకు దినమూ అనుభవమే.

సామ్రాజ్యంగా విర్రవీగిన ఈ హోయసల రాజ్యం ఇప్పుడు మన పాదాక్రాంత మయ్యింది. రేపో ఎల్లుండో కాకతీయుల సామంతులను ఓడించడం.. వాడ్ని పట్టి బంధించడం తథ్యం..”

ఉద్వేగం.. సింఘణ మాటలు కలిగించిన ఆనందం ముప్పిరికొనగా.. నవ్వింది.. వికటాట్ట హాసం చేసింది. ఉద్వేగంతో గట్టిగా గుండెలవిసేలా ఏడు స్తోంది. అనునయంగా ఆమె భుజం తట్టాడు సింఘణ.

అలా ఆమె పొర్లి పొర్లి దుఃఖిస్తూనే ఉంది.

అలా ఇరవై ఏళ్లుగా.....

ఆ మారణహోమం.. ఆ అర్ధరాత్రి జరిగిన ఆ దురదృష్టకర సంఘటన.. తన అక్క పెద్దకవ్వల.. ఖండఖండాలుగా పడి ఉండటం చూసిన సోదరి బాల కవ్వల.. ఈ కవ్వల.. ఇరవై ఏళ్లయినా మర్చిపోలేదు.

ఆ రాత్రి వివాహమండపం తగలబడుతుండగా అందరిలాగే తనూ బయటకు పరిగెత్తుకు వచ్చింది. సోదరి కోసం వెదికింది. కనపడలేదు. మండపం తగలబడటంతో అక్కడున్న ఆహ్వానితులంతా చెల్లాచెదురయ్యారు. కవ్వల తల్లి దండ్రులు కూడా ఆ వివాహానికి వచ్చారు. బాలకవ్వల తల్లిదండ్రులను ఓ చెట్టు వద్ద కూర్చోబెట్టి అక్క కోసం పరుగులు పెట్టింది. కనిపించడం లేదు. అంటే మంటల్లో చిక్కుకున్నదేమో అనే సందేహం.. భయం వణికిపోతూ మంటల్లో చిక్కుకున్నవారి హాహాకారాలు వింటూ అక్క అందులో ఉన్నదేమో..! బయట పడితే చాలు. మహాదేవా.. అక్కను రక్షించు... అయ్యో అక్కా.. అక్కా.. అటూ ఇటూ పరుగులు పెడుతూ వెదకుతోంది. తెల్లవారే వరకు వెదకుతూనే ఉంది. తెల్లవారాక గాని అక్కడెక్కడో.. ఆమె తల.. అది? కవ్వల శిరస్సు భాగం.. అవును.. అది తన అక్కముఖమే.. కేవలం తెగిపడిన తల భాగమే!!

స్మృహ తప్పింది బాల కవ్వల.

కళ్లు తెరిచేసరికి చికిత్సాలయంలో ఉంది. వివాహ మండపంలో క్షతగాత్రులైన వారంతా మంచాలపై, నేలపై పడి ఉన్నారు. చావు కేకలు పెడుతున్నారు. ఏడుస్తున్నారు. గిలగిలా కొట్టు కుంటున్నా రు. బాల కవ్వలకు మాత్రం.. రాత్రి చూసిన అక్క తల భాగం.. మళ్లీ గుర్తుకు వచ్చింది. ఆ ముఖం.. నవ్వుతోంది పగలబడి నవ్వుతోంది..

“నా ప్రియుడు...వాడే ఆ గణపతిదేవుడు కాకతీయ ఖైదీ.. వాడే నన్ను చంపేశాడు.. నా ఊపిరి తీసేశాడు.

పెళ్లిమండపం నుంచి ఇక్కడికి తీసుకు వచ్చి నన్ను చెరచి నా బతుకు నాశనం చేసి.. నన్ను చంపేశాడు.. నేను చచ్చిపోయాను.. చచ్చిపోయా..” అన్నట్లు.. తన చెవుల్లో మార్మోగుతున్నట్లు..

బాల కవ్వల మళ్లీ స్మృహ తప్పింది.

తన సుఖం కోసం దేవగిరి మహారాజయిన బావ సింఘణదేవుడు ఎంతో చేశాడు. తన ఆరోగ్యం బాగయ్యే వరకు ఎంతోమంది వైద్యులను ఏర్పాటు చేశాడు. తనకొక స్థాయి కోసం కేయూరను ఓ విషయ స్థాయి మహారాజును చేశాడు. తమ నివాసంలోనే తల్లిదండ్రులను ఉంచి వారికి అక్కడే వైద్యులతో చికిత్స చేయిస్తున్నాడు. తాను కూడా కాస్త కోలుకున్నాక మహారాజును కలిసి ఆయన కోసం ఏదైనా చేస్తానని చెబితే అలోచించి దేవగిరి రాజ్యానికి సౌహార్ద్ర సంధివిగ్రహిగా ప్రత్యేకహోదా కల్పించాడు. దాంతో దేవగిరి పటాలాలతో వెళుతూ ముఖ్యంగా వణిజ శ్రేణులను తన గుప్పిట పెట్టుకుని వారి ద్వారా సాధారణ సమాజాన్ని ప్రభావితంచేస్తూ ప్రజలను మరాఠ రాజ్యంలోకి మళ్లించడం.. అదే సమయంలో తెలుగు ప్రజలను హింసిస్తూ గణపతిదేవుని, అతని కాకతీయ రాజ్యాన్ని కూల్చడమే ధ్యేయంగా తను పనిచేస్తోంది.

తిరిగి కళ్లు తెరిచేసరికి ప్రపంచం చాలా మారిపోయింది. తల అంతా బోడిగుండు.. మెడలో తాళిబొట్టు.. ఐదేళ్ల మగతనిద్రలో ఉండిపోయావని ఆ చికిత్సాలయం వైద్యులు చెప్పారు. కూతురు శరీరభాగాలను చూసిన కవ్వల తల్లిదండ్రులిద్దరూ పిచ్చివాళ్లయ్యారట. ఇక్కడే ఈ వైద్యాలయంలోనే ఉన్నారట. తనను చూసి కూడా వాళ్లు గుర్తుపట్టలేదు. కానీ వలవలా ఏడ్చారు. హత్తుకుని బిగ్గరగా రోదించారు. తనూ అంతే. పిచ్చి ఏడుపులు.. మా జీవితాలను ఇలా రోదనమయం చేసింది ఎవరు ? వాడే ఆ గణపతిదేవుడే. వాడిని అమాయకంగా నమ్మిన నా అక్క హత్యకు గురయ్యింది. ఆ రాత్రి వాడ్ని రక్షించడానికి మెరుపుదాడి చేసిన ఆ కాకతీయ ధూర్తు లైన సైనికులు తన సోదరిని ముక్కలు ముక్కలుగా నరికి చంపారట. ఏమిచేసినా వాడ్ని తీసు కెళ్ళలేకపోయారట. మహా యోధులయిన దేవగిరి సైనికులు ఆ దుర్మార్గుడైన గణపతిగాడ్ని తిరిగి పట్టి బంధించి చెరశాలలో పడేశారట.

కాని జైత్రపాల మామను, చిల్లాదేవి అత్తను భయపెట్టి ఒప్పించి సోమలను వాడికిచ్చి వివాహం చేశారంటే వాళ్లెంత మాయగాళ్లో అర్థం చేసుకోవచ్చు. వాళ్లక వత్తాసు పలికి మామను, అత్తను పెళ్లికి ఒప్పించిన వాడు అసలు సిసలు దుర్మార్గుడు ఈ కన్నడ బల్లాలుడు. అందుకే సింఘణ బావ హోయసలను మాత్రమే కాదు మొత్తం కన్నడ రాజ్యాలనే జయించబోతున్నాడు.

మెడలో ఈ తాళి ఏవిటి?అని అడిగితే తాను మగతనిద్రలో ఉన్నప్పుడు ప్రాణాలు పోకుండా క్షుద్ర వైద్యులు అనేక పూజలు హోమాలు నిర్వహించారట. అందులో భాగంగానే తనకు పెళ్లి జరిపిస్తే బ్రతికే అవకాశం ఉందని చెబితే అప్పుడు కేయూరతో తనకు తాళి కట్టించాడట సింఘణ బావ. ఈ కేయూరే అక్క కవ్వలను, ఆ దుర్మార్గుడు గణపతికి పరిచయం చేసింది. ఇద్దరూ ఏకాంతంగా కలిసే అవకాశాలు వీడే కల్పించాడు. తాను తన భర్తయినా తను ఏనాడూ గౌరవించలేదు. అతడిని భర్తగా గుర్తించలేదు.

తన సుఖం కోసం దేవగిరి మహారాజయిన బావ సింఘణదేవుడు ఎంతో చేశాడు. తన ఆరోగ్యం బాగయ్యేవరకు ఎంతోమంది వైద్యులను ఏర్పాటు చేశాడు. తనకొక స్థాయి కోసం కేయూరను ఓ విషయ స్థాయి మహారాజును చేశాడు. తమ నివాసంలోనే తల్లిదండ్రులను ఉంచి వారికి అక్కడే వైద్యులతో చికిత్స చేయిస్తున్నాడు. తాను కూడా కాస్త కోలుకున్నాక మహారాజును కలిసి ఆయన కోసం ఏదైనా చేస్తానని చెబితే అలోచించి దేవగిరి రాజ్యానికి సౌహార్ద్ర సంధివిగ్రహిగా ప్రత్యేకహోదా కల్పించాడు. దాంతో దేవగిరి పటాలాలతో వెళుతూ ముఖ్యంగా వణిజ శ్రేణులను తన గుప్పిట పెట్టుకుని వారి ద్వారా సాధారణ సమాజాన్ని ప్రభావితంచేస్తూ ప్రజలను మరాఠ రాజ్యంలోకి మళ్లించడం.. అదే సమయంలో తెలుగు ప్రజలను హింసిస్తూ గణపతిదేవుని, అతని కాకతీయ రాజ్యాన్ని కూల్చడమే ధ్యేయంగా తను పనిచేస్తోంది.

“గణపతిదేవుడు నాశనమయ్యేవరకు నాకు విశ్రాంతి లేదు..”

నిత్యమూ తలచుకునే పగ ఆమెను నిలువ నియ్యదు. నిద్రలేదు. తిండిలేదు. కేవలం పగ... పగ... పగ.. ఇటూ దేవగిరి రాజ్య సహకారం.. అటు సమాజంలో అతి ముఖ్యమైన వణిజ శ్రేణి సహకారంతో ఆమె తన పగ తీర్చుకోవడానికి ప్రస్తుతం రాజ్యాల మధ్య అత్యంత ప్రముఖమైన భాషా రాజ్యాల అంశాన్ని ముందు పెట్టుకుని ముందుకు సాగుతోంది..

ఆమె ఆలోచనల్లో ఆమె ఉండగా అప్పుడే వచ్చిన దేవగిరి వేగును తీసుకుని పైకి వచ్చాడు చిక్కరేవేంద్రశెట్టి.

(సశేషం)

విద్యావిధాన స్ఫూర్తితో

ప్రపంచంలో కొన్ని వేల మంది మాట్లాడే చిన్నచిన్న భాషలు మనుగడ కోల్పోతుండగా, పెద్ద సంఖ్యలో మాట్లాడుకొనే భాషలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆయా భాషలను, భాషా సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకోవడం ద్వారానే జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోగలమని ఐక్యరాజ్యసమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) అభి ప్రాయపడింది. అలా, 2000 సంవత్సరం నుంచి ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పాటిస్తోంది. మాతృభాష కోసం జీవితాలను త్యాగం చేసిన బాంగ్లా దేశ యువకులు స్మృత్యర్థం ఈ నిర్ణయం తీసుకొంది. ఇది ఆ దేశ యువకుల బలిదానం ఫలితమే అయినా, యావత్ ప్రపంచానికి వర్తించే అంశం. దీనివల్ల భాషాశాస్త్ర విస్తరణతో పాటు బహు భాషల అధ్యయనం, ఆయా సమాజాలకు భాషాశాస్త్రం, సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని కూడా యునెస్కో పేర్కొంది. నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 'జాతీయ విద్యావిధానం-2020'లో మాతృభాషలోనే విద్యాబోధనకు అవకాశం కలిగించింది.

NATIONAL EDUCATION POLICY 2020
A COMPREHENSIVE ANTHOLOGY

ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా దేశీయంగా ఉన్నత విద్యను ఆధునికీకరించాలని ఎన్డీఏ ప్రభుత్వం సంకల్పించింది. ప్రాథమిక విద్యా స్థాయిలోనే మాతృభాష అస్తిత్వానికి భంగం వాటిల్లు తోందన్న ఆందోళన నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం 'జాతీయ విద్యా విధానం-2020'లో భారతీయ భాషలకు/మాతృభాషలకు ప్రాధాన్యం కల్పించింది. ప్రాథమిక విద్య వరకు 'అమ్మభాష'లోనే బోధించాలని నిబంధన విధించింది. వీలైతే 8వ తరగతి వరకు, ఆపై తరగతులలో కూడా ఆ విధానాన్నే కొనసాగించాని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. బోధనలో ప్రాంతీయ/మాతృభాషలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ ఏ ఇతర భాషను బలవంతంగా అమలు చేయడం కాని, ఇతర భాషలను వ్యతిరేకించడం కాని ఉండదని ఈ విద్యావిధానం స్పష్టం చేస్తోంది.'వివిధ దేశాల విద్యా విధానాల సమగ్ర అధ్యయనం తరువాతే, మన దేశంలోనూ ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే విద్యా బోధన ఉండాలని సూచించాం. పదవ తరగతి వరకు 'అమ్మభాష'లో చదివితే ఇంకా మంచిది. ఆ తరువాత ఆంగ్లం తదితర భాషలను సులువుగా నేర్చుకోగలుగుతారు' అని విద్యా విధాన కమిటీ చైర్మన్, ఇస్రో పూర్వ అధిపతి డాక్టర్ కస్తూరి రంగన్ తమ నివేదికలో పేర్కొన్నారు.

స్వరాజ్యం అనంతరం మన దేశ విభజనతో (1947) పాకిస్తాన్ భౌగోళికంగా తూర్పు (నేటి బాంగ్లాదేశ్), పశ్చిమ (నేటి పాకిస్తాన్)గా విడిపో యింది. అయితే భాషా సంస్కృతుల పరంగా రెండింటి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. ప్రధానంగా తూర్పు భాగంలో అత్యధిక ప్రజలు బెంగాలీ లేదా బాంగ్లా భాష మాట్లాడేవారు. కానీ పాకిస్తాన్ (1948) ప్రభుత్వం ఉర్దూను జాతీయ భాషగా ప్రకటించడం పట్ల 'తూర్పు' ప్రజలు అభ్యంతరం తెలిపారు. ఉర్దూతో పాటు తమ ప్రాంతంలో వ్యవహారంలో ఉన్న బెంగాలీని జాతీయ భాషగా ప్రకటించాలన్న కోరికను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం జనం ఆందోళన బాటపట్టారు. ఉద్యమాన్ని అణచివేయడానికి పాక్ చర్యలకు దిగింది.

ఫిబ్రవరి 21, 1952న నిరసన ప్రదర్శన చేపట్టిన ఢాకా విశ్వవిద్యాలయం విద్యార్థులను చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు కాల్పులకు దిగారు. నలుగురు విద్యార్థులు మరణించారు, అనేకులు గాయపడ్డారు. ఆ సంఘటనకు నిరసనగా, ముస్లిం లీగ్ పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేసింది. ఉద్యమం ఉధృతం కావడంతో పాకిస్తాన్ ప్రభుత్వం దిగి వచ్చి బెంగాలీని రాష్ట్ర భాషగా (ఫిబ్రవరి 29,1956) స్వీకరించింది. తూర్పు పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌గా స్వతంత్రం కాగానే (1971) బెంగాలీని జాతీయభాషగా ప్రవేశపెట్టింది. మాతృభాషకు గౌరవం కోసం నలుగురు ప్రాణత్యాగం చేసిన రోజును (ఫిబ్రవరి 21) అంతర్జాతీయ మాతృభాషా దినంగా ప్రకటించాలని దాదాపు మూడు దశాబ్దాలకు(1999) పారిస్‌లో యునెస్కో సమావేశంలో బాంగ్లాదేశ్ ప్రతిపాదించింది. దానిని యునెస్కో ఆమోదించింది. ఇది ఆ దేశ యువకుల బలిదానం ఫలితమే అయినా, యావత్ ప్రపంచానికి వర్తించే అంశం.

భాషకు భావ వ్యక్తీకరణే కాదు..సామాజిక స్వరూపం, సాంస్కృతికి ప్రాభవం ఉన్నాయి. సాంస్కృతిక వారసత్వానికి భాష ప్రాథమిక సాధనం. మానవ జాతి మనుగడలో భాషలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఆటపాటలు, సంగీత సాంస్కృతిక సామూహిక కార్యక్రమాలు, వ్యాపార సంబంధాలు భాషతోనే ముడిపడి ఉంటాయి. సమాజాన్ని సృష్టించేది భాషే. దానిని సమాజం నుంచి వేరుచేసి చూడలేం.. మాతృభాషపై పట్టులేని ఏ జాతి పరిపూర్ణ ప్రగతిని సాకారం చేసుకోలేదని, ఒక భాష ఉనికి కోల్పోతే దానిని ఆవరించి ఉన్న చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు కూడా తెరమరుగవుతాయని భాషావేత్తలు అంటారు. ప్రాథమిక విద్యాభ్యాసం సొంతభాషలో ఉంటేనే విద్యార్థుల్లో సామర్థ్యం, నైపుణ్యం వేగంగా వృద్ధి చెందుతాయని యునెస్కో, యునిసెఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల అధ్యయనాలు, పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.

భావాన్ని నిర్దిష్టంగా వ్యక్తీకరించడంలో మాతృ భాషను మించినది లేదనడం నిర్వివాదాంశం. ఎన్ని భాషలు నేర్చినా మాతృభాషకు సాటిరాదని, ఒక అంశాన్ని నిగూఢంగా చెప్పాలంటే అది అమ్మభాషకే సాధ్యమని అనేక అంశాలు రుజువు చేస్తున్నాయి. మాతృభాషలో చెబితే, ఎంతటి క్లిష్టతర అంశాలైనా తేలికగా ఒంటపడతాయి. అందుకే, బోధనలో అమ్మభాషకు పెద్దపీట వేయాలని ప్రఖ్యాత శాస్త్రవేత్త, పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వంటివారు గట్టిగా సిఫార్సు చేశారు.

భాష, సంస్కృతులు విద్యావిధానాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తాయి. జర్మనీ, జపాన్, చైనా వంటి దేశాలు బోధన, పాలనా వ్యవహారాలను మాతృ భాషలోనే నిర్వహిస్తూ, ఏదో ఒక విదేశీ భాషను

అమ్మభాషలో బోధన

అదనపు అంశంగా నేర్పిస్తారు. మాతృభాషలో విద్యాబోధన కారణంగానే జపాన్, దక్షిణకొరియా లాంటి దేశాలు శాస్త్రరంగాలలో దూసుకుపోతున్నాయి. వృత్తివిద్యా కోర్సులను కూడా మాతృభాషలోనే బోధించడం ఐరోపా దేశాల ప్రత్యేకత. అమ్మభాష ద్వారా పడిన జ్ఞానబీజాల ఆసరాతో జర్మన్, రష్యా, జపాన్, బల్గేరియాలు లోతైన శాస్త్రాధ్యయనానికి, విస్తార పరిశోధనలకు ప్రోత్సహిస్తున్నాయి.

ప్రపంచీకరణ పేరుతో బహుళ జాతి సంస్థల విస్తరణ, ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల వంటి వాటి విజృంభణతో మాతృభాషలు విపరీతమైన ఒత్తిళ్లకు లోనవుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రస్తుత విద్యావిధానం, వ్యాపార పారిశ్రామిక రంగంలోని శక్తులు ప్రాంతీయ, మాతృ భాషల అస్తిత్వాలకు సవాల్‌గా మారాయనే అందోళనా వ్యక్తమవుతోంది. బహుముఖంగా విస్తరించే విజ్ఞానానికి వాహిక భాష. అది సామాజిక ప్రయోజనాలకు అనుగుణంగానే అది వృద్ధి చెందుతుంది. ఏ భాషకైనా ఆదాన ప్రధానాలు సహజం. ఒక భాష సమయానుకూల వాతావరణాన్ని బట్టి, అవసరాలకు తగినట్లుగా ఇతర భాషా పదాలను స్వీకరిస్తుంది. అలా.. వలసలు, వర్తక వ్యాపారాల కారణంగా విభిన్న భాషా వ్యవహారాలతో సంపర్కం కలిగి భాష విస్తరిస్తుంది. సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పర్షియా, ఆంగ్లం భాషల ప్రభావం దేశీయ భాషలపై విశేషంగా కనిపిస్తుంది. తెలుగుకు సంబంధించి సంస్కృతం, ఆంగ్లం తదితర భాషల నుంచి ఇబ్బడిముబ్బడిగా పదాలను గ్రహిస్తోంది. 'అలాంటి వాటిని వ్యతిరేకించలేం. వ్యతిరేకించ నవసరం కూడా లేదు. అయితే సొంత భాష అస్తిత్వాన్ని కాపాడుకునే క్రమంలో ఆయా పదాలను అవసరం మేరకే వాడాలి. కొత్త మాటల / పదాల సృష్టికి ప్రయత్నించాలి. భాషను కాపాడుకోవాలి' అని భాషాభిమానులు, భాషావేత్తల అభిప్రాయం.

'నిత్యజీవన వ్యవహారాల్లో,సంభాషణల్లో, సాహిత్య సంగీతాది కళల్లో, మాధ్యమాలు, వ్యాపార వాణిజ్య, విద్యారంగాలలో ఏ భాష అయినా దూరమవుతోందంటే... అది అంతర్ధానానికి చేరువవుతున్నట్లేగానే భావించాలి. నిర్ణీత సంఖ్య సంఖ్యలో జనం తమతమ భాషల్లో మాట్లాడుకోకపోతే అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది' అని యునెస్కో ఎన్నడో హెచ్చరించింది. భాషాశాస్త్రవేత్తల అంచనా ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక లక్షణాలు గల భాషలు సుమారు ఆరు వేలు ఉండగా, ప్రపంచీకరణ పుణ్యమాని వాటిలో రమారమి సగం మేర ప్రమాదంలో పడ్డాయి. కడచిన మూడు శతాబ్దాల కాలంలో కేవలం అమెరికా, ఆస్ట్రేలియాలలోనే అనేక మాతృభాషలు అంతమై పోయాయి. ప్రపంచవ్యాప్తంగా గడచిన అరవై ఏళ్లలో 230 భాషలు అంతరించాయని, ప్రస్తుతం మరో 2,356 భాషలూ ఇదే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే.... ఈ శతాబ్దాంతానికి ప్రపంచ భాషల్లో దాదాపు సగం అంతరించిపోతాయని, అదే జరిగితే... భాషా వైవిధ్యంతో ముడిపడి ఉన్న జీవవైవిధ్యం పెను ప్రమాదంలో పడుతుందన్నది యునెస్కో హెచ్చరిక.

'భాషను మనం సంరక్షించుకుంటే, అది మన స్వేచ్ఛను కాపాడుతుంది. మాతృభాషను ప్రేమించని వాడు జంతువుకంటే హీనం' అన్నారు ఫిలిప్పీన్స్ జాతీయోద్యమ నేత జోస్ రిజాల్. 'ఒకవేళ మనం మాట్లాడేభాష అంతరిస్తే, ప్రత్యామ్నాయ భాషను ఉపయోగించవచ్చుకదా?' అనే అతి తెలివిపరులకు, వితండవాదులకు 'ఒక భాష మరణంతో ఆ జాతి సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన అనేక రూపాలు మాయమవుతాయి. ప్రధానంగా అపురూపం, అమూల్యమైన ఆచార వ్యవహారాలు, సామెతలు, నానుడులు, జాతీయాలు, చమత్కార రూపాల్లోని ఆ జాతి మౌఖిక భావ వ్యక్తీకరణలు, ఆ జాతి ఆవాస ప్రాంతాలకు సంబంధించిన పర్యావరణ సమాచారం రూపుమాసిపోతాయి. ఏ భాష అంతరించినా మానవ మేధలో కొంత భాగం అంతర్ధానమైనట్లే'నని యునెస్కో పూర్వపు డైరెక్టర్ జనరల్ కొయిచిరో మత్సుర ఖరాకండిగా చెప్పారు.

ఇక, మన భాష తెలుగువరకే తీసుకుంటే, ఈ భాష మాట్లాడే యువత, విద్యార్థులు 27-30 శాతానికంటే తక్కువగా ఉంటే, అది మృతభాషగా మారేందుకు ఎంతోకాలం పట్టదని యునెస్కో హెచ్చరించింది. కాగా, ప్రవాసాంధ్రుల మాట (అమ్మ భాషను కాపాడుకునేందుకు వారికే ఆరాటం ఎక్కువ నేందుకు వారు నిర్వహించే కార్యకలాపాలే నిదర్శనం) రెండు తెలుగు రాష్ట్రాలలో 40 ఏళ్ల వయసులోపు వారిలో అధిక శాతం మంది తెలుగు మాట్లాడేందుకు బిడియపడుతున్నారని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. బడుల్లో.. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో తెలుగులో మాట్లాడే చిన్నారులు 'శిక్షలు ఎదుర్కొంటున్న సందర్భాలు మాధ్యమాల్లో కనిపిస్తుంటాయి. అందుకు భిన్నంగా మన ఇరుగు పొరుగు రాష్ట్రాలు అమ్మభాషను కంటికి రెప్పలా కాచుకుంటున్నాయి. దేశంలో ప్రజల భాషను పాలన భాషగా పూర్తిస్థాయిలో అమలుపరచనిగా రెండు తెలుగు రాష్ట్రాలు విమర్శలను ఎదుర్కొంటున్నాయి. దేశంలోని ఇతర భాషీయులు సంగతి ఏమోగానీ, ఇద్దరు తెలుగువాళ్లు కలిస్తే ఆంగ్లంలో మాట్లాడు కుంటారనే అవప్రథ ఉండనే ఉంది. దానిని చేరిపేసి, సొంతభాషలో మాట్లాడుకోవడాన్ని ఆత్మ న్యూనతగా కాకుండా గర్వం, గౌరవంగా భావించే సమయం రావాలి.

ప్రాథమిక విద్యలో భారత్ కొన్ని దశాబ్దాలు వెనుకబడిపోయిందని ఇటీవలి కాలంలో యునెస్కో అధ్యయన పత్రం పేర్కొంది. ఆ పరిస్థితిని నివారించి, ప్రాథమిక విద్యను వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా పరిగణించాలి. అందుకు నూతన జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న మాతృభాషకు సంబంధించిన అంశాలను త్రికరణశుద్ధిగా ఆచరించాలి.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ఆ వైకల్యాలకు బా

ఏదో ఒక వైకల్యంతో పుట్టిన పిల్లలను అక్కున చేర్చుకుని, వారికి నయం చేయడానికి ఉద్దేశించిన సంస్థ సక్షమ్. మారుతున్న కాలానికీ, పెరుగుతున్న వ్యాపార సంస్కృతికి బలైపోతున్న బాల్యానికి కాస్త సాంత్వన చేకూర్చడమే ఈ సంస్థ ఆశయం. లక్షలలో ఉన్న ఇలాంటి పిల్లలకి సేవలు అందించడానికి తెలుగు రాష్ట్రాలలో ఉన్న సదుపాయాలు గోరంత. అసలు వీరికి శిక్షణ ఇచ్చే సంస్థలే తెలుగు ప్రాంతంలో లేవంటే ఊహించవచ్చు. అలాంటి సేవలతో మహోపకారం చేస్తున్న సంస్థ సక్షమ్. ఆ సేవలు ఎంత ఉదాత్తమో సక్షమ్ తెలంగాణ ప్రాంత సంరక్షక్ డాక్టర్ వేదప్రకాశ్ (ప్రముఖ ఆర్థోపీడిక్ వైద్యులు)ను అడిగి తెలుసుకుందాం.

నమస్కారం వేదప్రకాశ్ గారు

నమస్తే!

సక్షమ్ అందిస్తున్న సేవాకార్యక్రమాలు అందరికీ తెలుసు. ఇక్కడ 'ధీమహి' పేరుతో ఎప్పుడు ప్రారంభించారు? అసలు ఆశయాలు ఏమిటి?

మన చిన్నారులలో దివ్యాంగుల పునరావాసం కోసం సక్షమ్ సంస్థ ద్వారా ధీమహి కేంద్రం 2019లో స్థాపించారు. భాగ్యనగర్‌లో, తులసీనగర్ పార్క్‌లో మనకున్న ఈ ఫెసిలిటీతోనే ప్రారంభించాం. చిన్నారులు కొన్ని పరిస్థితులలో సెరిబ్రల్ పాల్సీ అనే వ్యాధికి గురి అవుతారు. సెరిబ్రల్ పాల్సీ అంటే ప్రసవ సమయంలో జరిగే ప్రమాదకర లోపం. గర్భస్థ శిశువుకు ఆక్సిజన్ సరిగ్గా అందకపోతే అది రావచ్చు. సహజంగా గర్భంలో ఉన్నప్పుడు వాళ్లకి తల్లి నుంచే రక్తం ద్వారా ప్రాణవాయువు అందుతుంది. జననం అయిన వెంటనే వాళ్లు వాళ్ల ఊపిరితిత్తుల ద్వారా గాలి తీసుకోవడం మొదలుపెట్టాలి. శిశువులు నెలలు నిండకుండానే– కొన్నిసార్లు ఎనిమిదో నెలలో, ఏడో నెలలోనో జన్మించే పరిస్థితులు వస్తాయి. అలాంటి శిశువులకి ఊపిరితిత్తులు సరిగ్గా పనిచేయకపోవచ్చు. వెంటనే వాళ్లకి ఆక్సిజన్ అందిస్తారు. అవసరమైతే వెంటిలేటర్ పెడతారు. అలాంటి జాగ్రత్తలు తీసుకోని పక్షంలో బ్రెయిన్‌కి ఆక్సిజన్ కాసేపు తక్కువగా అందుతుంది. అందువల్ల, పెద్ద వయసు వారికి బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్ అయి పక్షవాతం వచ్చినట్టు, నవజాత శిశువులలో పుట్టుకతోనే పక్షవాతం లాంటి లోపంతోనే కళ్లు తెరుస్తారు. అలాంటి పిల్లల మెదడులో ఏ భాగమైతే ఆక్సిజన్ లేమికి లోనయిందో, అక్కడ ఫంక్షన్స్, అంటే, చేతులూ, కాళ్ల కదలికలలో, మాట రావడంలో లోపాలూ, కొందరికి బుద్ధిమాంద్యం వచ్చే అవకాశం ఉంది. అంటే అలాంటి పిల్లలకి మామూలు పిల్లలతో పోలిస్తే చాలా ఆలస్యంగా మాటలు, నడక రావడమో, చేతుల్లో కాళ్లల్లో బలం సరిగ్గా లేకపోవడమో, కొంతమందిలో సిట్టింగ్ బాలెన్స్ అంటే కూర్చునేంత శక్తి లేకపోవడం వంటివి జరుగుతుంటాయి. ఇలాంటి పిల్లలకి కొన్ని రకాల థెరపీలు అవసరం. డాక్టర్లుగా మేము మందులు, ట్రీట్‌మెంట్ ఇవ్వడంతోపాటు ఫిజియోథెరపీ ఇస్తాం. అంటే కండరాల బలాన్ని పెంచే థెరపీలు– ఫిజియో థెరపీ, ఆక్యుపేషన్ థెరపీ. ఇంకా బిహేవియర్, స్పీచ్ థెరపీలు. కండరాల చలనంతోనే ఇంకొకరిపైన ఆధారపడకుండా వాళ్ల పనులు వాళ్లు చేసుకోగలుగుతారు.

బుద్ధిమాంద్యం వచ్చిన పిల్లలకు ఎలాంటి సేవలు ఉన్నాయి?

ఇలాంటి పిల్లలు చాలామందిలో బుద్ధిమాంద్యం వల్ల ప్రవర్తనకు సంబంధించి సమస్యలుంటాయి. వాళ్ల మానసిక స్థితి భిన్నంగా ఉంటుంది. దానికి బిహేవియర్ థెరపీ అవసరం. అది ఇక్కడ ఇస్తాం. దీనికి ఆఖరిలో స్పీచ్ థెరపీ. మామూలుగా పిల్లలు ఒకటో సంవత్సరాని కల్లా అమ్మ, దాదా అంటారు. రెండో ఏడాదికి 100 నుంచి 300 పదాలు మాట్లాడతారు. కానీ ఈ పిల్లల్లో దాదాపు ఏడెనిమిది సంవత్సరాలు వచ్చినా చాలా తక్కువ మాటలు వస్తాయి. ఇందుకు స్పీచ్ థెరపీ. అంటే కాళ్లకీ, చేతులకీ, బుద్ధిమాంద్యానికి కలిపి ఆ నాలుగు థెరపీలని అందచేయాలనే ఈ కేంద్రాన్ని స్థాపించాం.

సెరిబ్రల్ పాల్సీ కాకుండా ఇంకా కొన్ని రకాల జబ్బుల ద్వారా పిల్లల చలనంలో కొన్ని రకాల ఇబ్బందులు తలెత్తుతాయి. వాటిలో మస్క్యులార్ డిస్ట్రఫీ అనే స్థితి ఉంటుంది. పుట్టినప్పుడు సాధారణంగానే ఉన్నా, ఆ కండిషన్ తీవ్రతను బట్టి కొంతమందికి ఐదారు సంవత్సరాల నుంచి పదేళ్లలో నెమ్మది నెమ్మదిగా కండరాల్లో బలం తగ్గిపోతుంది. నడుస్తున్న బాబు, లేదా పాప క్రమంగా చిన్న వాకర్‌తో నడవడం, ఆపై వీల్‌చైర్‌కి పరిమితం కావలసి వస్తుంది. డౌన్ సిండ్రోమ్ అని, పుట్టుకతోనే కొంత బుద్ధిమాంద్యంతో, కండరాల్లో బలహీనతలతో పుడుతుంటారు. ఈ తరహా దివ్యాంగతలు ఉన్న పిల్లలకి ఈ రోజున బయట థెరపీలు ఇప్పించాలంటే సాధారణ పౌరులకు సాధ్యం కాదు. నేను చెప్పిన ఆ నాలుగు రకాల థెరపీలు దాదాపు నెలపాటు ఇవ్వాలనుకుంటే హీనపక్షం ఒక్కొక్క బాబుకి గాని, పాప పాపకి గానీ దాదాపు లక్ష వరకు ఖర్చు కాగలదు. ఒకరికి కనీసం ఐదు నుంచి పదేళ్లు వచ్చేంత వరకు ఇలాంటి థెరపీలు రెగ్యులర్‌గా ఇవ్వాలంటే ఎవరికైనా కష్టసాధ్యమే కాదు అసాధ్యం.

ల్యం బలికారాదు!

సమదృష్టి, క్షమతా వికాసం మరియు అనుసంధాన్ మండలి
సక్షమ్
Regn.No: 75/2018
(దివ్యాంగుల కోసం పనిచేస్తున్న అఖిల భారత సంస్థ)

ధీమహిలో ఎంతమంది పిల్లలకి సేవలు అంది ఉండవచ్చు?

కొవిడ్ సమయంలో కొంత తగ్గినా ఇప్పుడు ప్రతిరోజు దాదాపుగా 35 నుంచి 40 మంది చిన్నారులను వాళ్ల తల్లిదండ్రులు తీసుకొస్తున్నారు. అవసరాన్ని బట్టి ఆ నాలుగు థెరపీల్లో అన్నీ, లేదా రెండు, మూడు గాని ఇస్తున్నాం. ప్రతి చిన్నారికి దాదాపుగా 30 నుంచి 40 నిమిషాలు వన్ టు వన్ సెషన్స్ జరుగుతాయి. అన్నీ ఉచితం. మరొక అంశం. ఇలాంటి పిల్లలతో ఉన్న తల్లులకి సామాజికంగా కొంత ఇరకాటం తప్పదు. చాలా మందిని వాళ్ల అత్తమామలే దగ్గరకు తీయడానికి ఒప్పుకోకపోవచ్చు. కానీ ఇక్కడ అసలు నడవలేని పిల్లల్ని మొదట కొంత నడక వచ్చే విధంగా తయారు చేస్తాం. గత ఆరేళ్లలో మా అనుభవం–ఒకటి రెండేళ్ల పాటు థెరపీలు అందిన తర్వాత చాలామంది పిల్లలు దాదాపుగా నడవలేని కూర్చోలేని స్థితి నుంచి స్వతంత్రంగా నడవడం గాని, కనీస సాయంతో నడవడం జరిగింది. ఆ స్థితికి చేరాక వాళ్లని కొన్ని స్పెషల్ స్కూల్స్‌కి పంపే ప్రయత్నం చేస్తాం. అలా ఏదో సమయంలో ఇలాంటి థెరపీలు తీసుకొని ఇక్కడి నుంచి తరువాతి దశకు వెళ్లిన చిన్నారులు 50 నుంచి 70 మధ్యలో ఉంటారు. ఈ సెంటర్ మొదలైనప్పటి నుంచి దాదాపుగా 150 మంది పిల్లలకు థెరపీలు అందించాం.

ఇంత సమస్య, పైగా ఆర్థికంగా పరిపుష్టి లేనటువంటి కుటుంబాలకి ఎక్కువ సమస్య అని మీరే అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు అందిస్తున్న కొన్ని వైద్యసేవలు, ఆరోగ్యశ్రీ లాంటి దాంట్లో చేర్చడానికి ఎందుకు ప్రయత్నించట్లేదు?

వాళ్ల ప్రాధామ్యాలను బట్టి, తక్కువ సంఖ్యలోనే ఉన్నప్పటికీ ఈ దివ్యాంగులైన చిన్నారుల కోసం ప్రభుత్వాలు సాంకేతికపరంగా అందించే సేవల మీద దృష్టి పెట్టలేకపోతున్నాయి. ఈ రకం సేవల స్థితి భారత వైద్యరంగంలో ఎలా ఉన్నదో మీకు అర్థమై ఉంటుంది. ఈ నాలుగు థెరపీల గురించి డాక్టర్లు సహా వినని వారు ఎందరో! తెలుగు రాష్ట్రాలలో అక్యుపేషనల్ థెరపీకి సంబంధించిన కళాశాల లేదు. దేశవ్యాప్తంగానూ తక్కువే. అయినా ఆ పిల్లలకి ఫిజియోథెరపీ, ఆపరేషనల్ థెరపీ చాలా ముఖ్యం. కాబట్టి ఈ రకమైన లోపాలు ఉన్న పిల్లల సంక్షేమాన్ని సవాలుగా తీసుకుని దేశవ్యాప్తంగా ఒక నమూనా, ఒక మోడల్ సెంటర్‌గా సక్షమ్‌ను వృద్ధి చేయాలనే ఆశయంతో స్వచ్ఛంద సేవకులు ప్రారంభించారు.

వాస్తవంగా దేశవ్యాప్తంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కేంద్ర (ఆర్‌బీఎస్‌కే) పేరుతో అన్ని జిల్లాలలోను ఈ సేవలు అందించాలన్న సంకల్పం వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అటు నిపుణుల కొరత, ఇటు నిధుల కొరత వల్ల ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోతున్నాయి. ఈ కేంద్రం కన్నా ముందు నేను 2016 –17 సమయంలో సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆర్‌బీఎస్‌కేతో కలసి పనిచేశాను. అక్కడ ఇలాంటి సేవాకేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వ నిధులతో బిల్డింగ్‌లు కట్టడం, ఎక్విప్‌మెంట్ సమకూర్చడం వంటివి చేస్తున్నారు. కానీ సుశిక్షితులైన థెరపిస్టులను పెట్టుకోలేకపోతున్నారు. అది మొదటి స్థాయిలోని సమస్య. రెండో స్థాయిలో సమస్య, తల్లిదండ్రుల్ని చైతన్యవంతులని చేసి, అలాంటి పిల్లల్ని థెరపీలతో బాగుపరచొచ్చు అన్న నమ్మకాన్ని కల్పించడానికి స్వచ్ఛంద కార్యకర్తల వ్యవస్థ లేదు. ఇలాంటి పిల్లలు పుడితే, రెండు మూడేళ్లు బాధపడి తర్వాత వాళ్లని విస్మరిస్తారు. వీళ్లు ఇంతే, ఇలాగే ఉంటారని సమాజం కూడా అలాగే ఉంచడానికి ప్రయత్నం చేస్తుంటుంది. థెరపీ కేంద్రంలో 10 మంది సిబ్బంది ఉంటే, మరొక 30–40 మంది కార్యకర్తలు నిరంతరం అలాంటి పిల్లలు ఉన్న కుటుంబాల వారిని కలుస్తూ ఉండాలి. బస్తీల్లోకి వెళ్లి వాళ్లని గుర్తించాలి. మా కేంద్రానికి పిల్లలు ఎలా వచ్చారన్న ప్రశ్న వేస్తే, ఇది రెండు మూడేళ్ల కృషి. ఈ చుట్టుపక్కల బస్తీలన్నిటిలో ఇంటింటి సర్వే చేశారు కార్యకర్తలు. ఇంటిలో ఇలాంటి పిల్లలు ఉన్న సంగతి కొంతమంది చెప్పరు. అంతా బాగున్నాం అనేస్తారు. మనమే ఇంట్లోకి వెళ్లి చూస్తే ఒక బాబు/పాప కింద పాకుతూ కనిపిస్తారు. ఇదేంటి ఇట్లా ఉన్నాడు అంటే, అదంతే అట్లాగే ఉండిపోయాడు అంటారు. అంటే తల్లిదండ్రులకు అవగాహన లేదు. అవగాహన ఉన్నా నమ్మకం ఉండదు. కాబట్టి పిల్లల విషయంలో సాయం చేసేవారు ఉన్నారన్న నమ్మకం తేవాలి. ప్రభుత్వ స్థాయిలో ఇలాంటివి చేయాలన్నా సమస్యే. ఒక అంగనాన్‌వాడీ వర్కర్ ఒక ఆశావర్కర్ ఊర్లలోకి వెళ్లి అలాంటి పిల్లలని ఎత్తుకుని తీసుకొని రావడం, దింపడం కష్టం. ఇలాంటి ప్రతిబంధకాల వల్ల ప్రభుత్వం దీన్ని అమలు చేయలేకపోతున్నది. నిధుల, నిపుణుల కొరత సరేసరి!

ఈ కోణం నుంచి మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమిటి?

నిజం చెప్పాలంటే మాకు కూడా ఈ సెంటర్ నడపడానికి నిబద్ధత కలిగిన థెరపిస్టులు దొరకడం ఇబ్బందిగా ఉంది. కానీ మన కృషిని గమనించి, ఫలితాన్ని చూసి కొంతమంది థెరపిస్టులు రెగ్యులర్‌గా వస్తున్నారు. ఒకటి నిజం. రేపటితరం కోసం ఇలాంటి సేవ అవసరం. ఎందుకంటే దేశవ్యాప్తంగా ఇలాంటి పిల్లల సంఖ్య పెరుగుతోంది. ఈరోజు చాలామంది పిల్లలను ఆలస్యంగా కంటున్నారు. 25, 27 సంవత్సరాలు వచ్చేసినా విద్యాభ్యాసం అవ్వట్లేదు.

పెళ్లి అయ్యేసరికి 30 సంవత్సరాలు. మొదటి సంతానం పుట్టే సరికి 32, 33. రెండో సంతానం 35 ఏళ్లు దాటాకనే. చాలామంది దంపతులు ఐవిఎఫ్ కానీ, అసిస్టెడ్ ఫర్టిలిటీ కోసం వెళ్తున్నారు. ఈ రెండు కారణాల వల్ల ఈ ప్రిమెచూరిటీ అనేది పెరిగి పోతుంది సమాజంలో.

ఆ పరిణామం ఫలితాలు ఎలా ఉంటున్నాయి?

ప్రెషియస్ ప్రెగ్నెన్సీస్ అంటాం. అంటే చాలా సంవత్సరాల తర్వాత ప్రెగ్నెన్సీ వస్తుంది. అప్పుడు తొమ్మిదో నెల నిండే వరకు ఆగలేకపోవచ్చు. ఏడో నెల, ఎనిమిది నెలలు లేదా ఎటువంటి చిన్న సమస్య ఉన్నా ఆ క్షణంలో ప్రిమెచ్యూర్ డెలివరీ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇలాంటివి పెరుగుతున్నాయి. ఇదిగో ఈ సమయంలోనే సెరిబ్రల్ పాల్సీ కేసులు పెరిగే అవకాశం వస్తున్నది. రెండవ కోణం కూడా ఉంది. పిల్లలలో ఈరోజుల్లో ఆటిజం అని, ఏడీహెచ్‌డీ (అటెన్షన్ డెఫిసిట్ హైపర్ కైనటిక్ డిసార్డర్) అని ఉన్నాయి. ఈ రెండు డెవలప్మెంటల్ డిసార్డర్స్. ఆటిజం అంటే సోషల్ స్కిల్స్ లేకపోవడం. ఈ న్యూక్లియర్ ఫ్యామిలీస్, తల్లిదండ్రులు చాలినంత సమయాన్ని పిల్లలకు ఇవ్వకపోవడం, పరికరాల మీద పిల్లలు ఎక్కువ ఆధారపడేటట్టు చేయడం, ఇంట్లో పెద్దవాళ్లు లేకపోవడం తదితర కారణాలతో కాన్వర్సేషనల్ స్కిల్స్, సోషల్ స్కిల్స్ లేక పిల్లలలో మానసిక ఎదుగుదల ఉండట్లేదు.అసలు సమాజంతో వాళ్లకి ఎలాంటి సంపర్కం లేకపోవడంతో ముఖ్యంగా ఆటిజం వస్తుంది. పిల్లలు బుద్ధిగా కనిపించినా అసలు వాళ్లకి మాటలు రాకపోవడం, మాటలు వచ్చినా సంభాషణలో ఐకాంటాక్ట్ లేకపోవడం ఉంటుంది. ఇవి కూడా సమాజంలో చాలా ఎక్కువగా ఉన్నాయి. వీళ్లకి ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరపీ ముఖ్యం. అది కాకుండా ఏడిహెచ్‌పిడి అనేది ఇంకొకటి ఉంటుంది– అటెన్షన్ డెఫిసిట్ హైపర్ కెనటిక్ డిసార్డర్. అంటే చాలా హైపర్ యాక్టివ్‌గా ఉంటారు పిల్లలు. పిల్లవాడు పిచ్చి గొడవ చేస్తూంటాడు, అన్ని పడేస్తూ ఉంటాడు. మన మీద

పడి ఎగురుతూ ఉంటాడు. అంటే ఇది కూడా సోషల్ స్కిల్ లోపమే. వీళ్లకి కూడా ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరపీ అవసరం. ఈ థెరపీస్‌తో పాటుగా ఈ సెంటర్‌లో మనకి ప్రతి నెల ఒక పీడియాట్రిక్ సైకియాట్రిస్ట్ డాక్టర్ నందిని వచ్చి చూస్తారు. చిన్నారిని పరీక్షించడం, తల్లిదండ్రులతో మాట్లాడడం వాళ్లకి ఉన్న మానసిక సమస్యల గురించి డిస్కస్ చేస్తారు. అలాగే పిల్లల వైద్యులు వస్తారు. పిల్లలకు ఉన్న మామూలు సమస్యలుకు వైద్యం చేస్తారు. ఇలాంటి పిల్లల్లో కొంతమందికి ఎదుగుదలతో పాటు జాయింట్స్ కొంత డిస్లొకేట్ అవ్వడం, కండరాలు టైట్ కావడం, ఎముకలలో కొంత సమస్య కనిపిస్తూ ఉంటాయి. వారి కోసం ఆర్థోపెడిక్ డాక్టర్స్ వస్తారు. ఎముకల సమస్య విషయంలో సరైన స్పెషలిస్టు ద్వారా క్రమం తప్పకుండా వైద్యం అందేటట్టు చూస్తాం.

ఇక్కడ వైద్య సేవలు, థెరపీలు మీరు చేస్తారు. ఇంటి దగ్గర కూడా తల్లి దండ్రుల ద్వారా, కుటుంబం ద్వారా జరగవలసిన అలాంటి సేవలు ఉంటాయా?

ఉంటాయి. తల్లిదండ్రులనే కాదు. ఎవరైతే ఆ బాబుని చూసుకుంటున్నారో– అక్క, తమ్ముడు కూడా ఉండొచ్చు. అన్నయ్య తాతయ్య, నానమ్మ అమ్మమ్మ ఎవరైనా ఉండొచ్చు. మేనత్త, మేనమామ ఎవరైనా. ఎలాగైతే మనం స్కూల్లో చెప్పినా ఇంటికి వచ్చాక హోంవర్క్ చేయించినట్టే, కొన్ని సేవలు చేయాలి. ఇక్కడ చేసిన థెరపీస్ ఇంట్లో కూడా చేయాలి. అవి ఎలా చేయాలనేది ఇక్కడి వారే నేర్పిస్తుంటారు. వీడియో ద్వారా వాళ్లు చేసింది చూస్తుంటాం. ప్రతి శిశువు పురోగతిని వచ్చిన రోజు నుంచి వీడియో ఆధారంగా అంచనా వేస్తుంటాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి డాక్టర్ రమేష్ సోలంకి (పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్) నరాలకి సంబంధించిన డాక్టర్ వచ్చి పిల్లలందరిని అసెస్ చేస్తారు. ఏ పిల్లలకి ఈ థెరపీ సరిపోయింది, ఇంకా తరువాతి దశలో థెరపీలు ఆయన సిఫారసు చేస్తారు.

ఇలాంటి కేసులు గతంతో పోలిస్తే ఇప్పుడున్న పరిస్థితి వల్ల పెరుగుతున్నాయంటారా? అందుకు కారణం ఏమిటి?

చాలా పెరుగుతున్నాయి. సెరిబ్రల్ పాల్సీ పెరగ డానికి కారణం ఇంతకుముందే అనుకున్నట్టు ఆ ప్రిమెచూర్ బర్త్‌లు. ప్రిమెచూర్ బర్త్ రేట్ పెరుగుతూ ఉంది. సిజేరియన్ సెక్షన్స్ పెరుగుతూ ఉన్నాయి. అడ్వాన్స్డ్ మేటర్నల్ ఏజ్‌లో, అంటే తల్లి ఎక్కువ వయసులో ఉన్నప్పుడు పిల్లల్ని కనడం మరొక కారణం. అంటే మొదటి బిడ్డ పుట్టేసరికి చాలా వయసు మీరిపోవడం, ఐవిఎఫ్ వంటి అసిస్టెడ్ ఫెర్టిలిటీస్ వల్ల కూడా వీటన్నిటి వల్ల కూడా ఆ పెరియనేటల్ ఆస్ఫిక్సియా వచ్చే అవకాశాలు ఉన్నాయి. అదే– పుట్టుక సమయంలో ఆక్సిజన్ తగ్గడం. పెరియనేటల్ ఆస్ఫిక్సియా కేసులు పెరుగుతున్నాయి. అలాగే మిగతా ఏవైతే చెప్పానో నేను జన్యుపరంగా వచ్చే మస్కులార్ డిస్ట్రోఫీ గాని మస్కులర్ ఆట్రోఫీ గాని అలాంటివేమో ఒకే రకంగా ఉన్నాయండి. ఒకప్పుడు ఎంత ఉన్నాయో ఇప్పుడు అంతే ఉన్నాయి. ఇప్పుడు మాత్రం రోగ నిర్ధారణ సౌకర్యం బాగా అందుబాటులోకి వస్తున్నది. ఒకప్పుడు అలాంటి పిల్లలను వదిలేసేవాళ్లు. ఇప్పుడు వైద్య సహాయం ఉండడం వల్ల ఇన్వెస్టిగేషన్స్ చేసి తెలుసుకోగలుగుతున్నాం. ఇంకా, నేను చెప్పాను కదా, ఏడీహెచ్‌డీ గాని తర్వాత ఆటిజం గాని చాలా ఎక్కువగా ఉంది. 20,30 సంవత్సరాల క్రితం నాటి కేసులతో పోలిస్తే దాదాపుగా పది నుంచి ఇరవై రెట్లు పెరిగిందని కొంతమంది అంచనా చేస్తున్నారు. వాటికి సంబంధించిన వైద్యకేంద్రాలు చాలా వచ్చాయి. కానీ చాలా వాటిలో కచ్చితమైన శిక్షణ పొందినవాళ్లు చేయట్లేదు. అలాగే ఆర్థికంగా చాలా పెనుభారం. అంటే సంపాదన సరిగ్గా ఉండి ఒకే చైల్డ్ ఉండి వాళ్లని చూసుకోవడానికి అంటే మాత్రం సరిపోతుంది. దాదాపు నెలకు లక్ష రూపాయల పైన ఇలాంటి థెరపీలకు ఇవ్వడం కష్టసాధ్యం. కాబట్టి వాటి కోసం ఇలాంటి సెంటర్స్ వాలంటరింగ్ బేసిస్‌లో వచ్చి మంచి నిపుణులతో చేయాల్సిన అవసరం ఈరోజు సమాజంలో చాలా ఉంది.

ఇదంతా చూస్తుంటే భారతదేశంలో సంస్కృతి

మీద పడుతున్న దుష్ప్రభావాలకీ ఈ అవాంఛనీయ పరిణామాలకీ సంబంధం ఉందని అనుకోవచ్చునా?

ఉంది. తప్పకుండా ఉంది. ఒకప్పుడు 21 నుంచి 25 మధ్యలో పెళ్లిళ్లు అయిపోయేవి. 30 ఏళ్ల లోపల పిల్లలు పుట్టేవారు. ఇప్పుడు నెమ్మదిగా ఆ సంస్కృతి నుంచి ప్రజలు దూరమైపోతున్నారు. ఆలస్యంగా వివాహాలు, పిల్లలు. మన సంస్కృతికి కొంత విరుద్ధమే ఇది. ఏదో ఒక రంగంలో ఉండేవాళ్లు, పీహెచ్‌డి చేస్తున్నవాళ్లు, సైంటిస్టులు.. వీళ్లకి ఆలస్యంగా పెళ్లి జరుగుతుంది. ఇది అర్థం చేసుకోవచ్చు. కానీ సాధారణ యువతీ యువకులు, 20 ఏళ్లు వచ్చి చదువు అయిపోయిన వాళ్లు కూడా, ఉద్యోగంలో స్థిరపడినా కూడా, ఆలస్యంగా పెళ్లి చేసుకుంటున్నారు. కుటుంబ వ్యవస్థ అనేది సడలి పోవడం మరొక అంశం. న్యూక్లియర్ ఫ్యామిలీ అంటాం కదా– కేవలం తల్లిదండ్రులు, పిల్లలు అంతే. మళ్లీ దాంట్లో వన్ ఆర్ నన్ అనే ఫినామినాలోకి వెళ్లిపోవడం. పేరెంట్స్ ఇద్దరూ పనిచేయడం ఇంకా కామన్. పేరెంట్స్ లేకుండా ఒకే పిల్ల లేదా పిల్లవాడు ఇంట్లో ఉన్నప్పుడు సమస్యలు అనివార్యంగా ఉంటాయి. కాబట్టి కుటుంబం, ఈ ఉమ్మడి కుటుంబాలు, తల్లిదండ్రులు మళ్లీ తాత,నానమ్మ, అమ్మమ్మ పిల్లలకు అవసరం. మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తే ఇవన్నీ చాలావరకు దూరంగా ఉంటాయి.

ఇది కేవలం ఒక వర్గం అంటే ఇప్పుడు పరిభాషలో మాట్లాడుతున్నాను. లేకపోతే ఒక మతానికి సంబంధించిందా? అన్ని వర్గాల్లోనూ కనిపిస్తుందా?

దాదాపు అన్ని వర్గాల్లో ఉంది. అయితే జన్యుపరంగా వచ్చే కొన్ని మాత్రం, కొన్ని వర్గాల్లో ఎక్కువ. మేనరికం, సమీప బంధువులతో వివాహా లలో ఇది రివాజుగా ఉంటుంది. కొన్ని వర్గాల్లో జన్యుపరంగా వచ్చే లోపాలతో పుట్టే పిల్లలు చాలా ఎక్కువ. ఏ డీహెచ్‌డీ, ఆటిజం ఉన్నత సంపన్న వర్గాల్లో ఎక్కువగా చూస్తున్నాం. అంటే నియోరిచ్. తల్లితండ్రులు ఇద్దరూ మంచి చదువులు చదివి, ఇద్దరూ వారి తల్లిదండ్రులకు చాలా దూరంగా ఉంటూ, కేవలం ఒకరో లేదా ఇద్దరు పిల్లలతో ఏకా కులుగా ఉంటూ, ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగాలలో కొనసాగే వారి సంతానంలో ఇవి ఎక్కువగా చూస్తున్నాం.

ఎక్కువగా తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగాల్లో ఉన్నారు. వాళ్ల మీద ఉద్యోగాలు చూపే ఒత్తిడి గర్భస్థ శిశువుల మీద పడుతుందా?

అది చెప్పడం కొంచెం కష్టమే. ఉద్యోగాలతో వచ్చే తీవ్ర ఒత్తిడి ప్రభావం పడే అవకాశం లేదని మాత్రం అనలేం. వీటి గురించి కూడా ఈ రోజుల్లో మనం కొంత ముందు దృష్టితో ఆలోచించాలి. ఆర్యజనని పేరుతో రామకృష్ణ మఠం వారు, కొన్ని స్వచ్ఛంద సేవాసంస్థలు వినూత్న ప్రయోగాలు జరుపుతున్నాయి. మహాభారతం ప్రకారం, కృష్ణుడు సుభద్రతో చెప్తున్నప్పుడు అభిమన్యుడు గర్భంలోనే పద్మవ్యూహం గురించి విని, నేర్చుకున్నాడు. ఈరోజు కూడా ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రీయంగా అందరూ అంగీకరించే పద్ధతి– మొదటి 1000 రోజులు అనే అంశం. 1000 రోజులు అంటే ఏమిటి? కడుపులో ఉన్న 270 రోజులు, బయటికి వచ్చాక రెండు సంవత్సరాలు. ఎప్పుడైతే సంయోగం జరిగి గర్భంలో పిండం ఏర్పడుతుందో అది అంతర్ ప్రపంచంలో పిండం పుట్టినరోజు అవుతుంది. బాహ్య జననం ఇంకొకటి. ఈ మధ్యకాలం కీలకం. పాశ్చాత్య సంస్కృతిలో కూడా ఆ కాలంలో గర్భిణిలు పొగ తాగడం, మద్యపానం నిషిద్ధం. ఇది శాస్త్రీయమైన పంథా. ఎందుకంటే వాటి ప్రభావం పిండం మీద ఉంటుంది. గర్భిణులుగా ఉండి బాగా ఆల్కహాల్ తీసుకున్న వాళ్లకి ఫీటల్ ఆల్కహాల్ సిండ్రోమ్ అనే ఒక స్థితితో పిల్లలు పుడతారు. అది అందరికీ తెలిసిందే. తర్వాత తండ్రికి ఉండే స్ట్రెస్ తల్లీ భరించ



డా. వేదప్రకాశ్‌తో
జాగృతి సంపాదకుడు

వలసి ఉంటుంది. తల్లికి ఉండే ఒత్తిడి బిడ్డ మీద ప్రసరిస్తుంది. ఇది ఎంత అనేది చెప్పలేం. కానీ ఎంతో కొంత ఉండే అవకాశం ఉంది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని డేస్ ఆఫ్ లైఫ్ అనే కాన్సెప్ట్‌ని మన భారతీయ సంస్కృతి ఆధారంగా చూసుకుంటే ఎప్పుడైతే గర్భం వచ్చిందో, ఆ రోజు నుంచి ప్రసవం వరకు కూడా పిల్లలను పెంచినట్టే. ఆ కాలమంతా వివిధ రకాల సంస్కారాలు, ఆలోచన పద్ధతిని మార్చడం, యోగా, ప్రాణాయామం, మంచి పుస్తకాలు చదవడం, చెడు అలవాట్లకు, చెడు ఆలోచనలకు కూడా దూరంగా ఉండడం చేయాలి. అప్పుడు ప్రసవ సమయంలో శిశువు మీద దుష్ప్ర భావాలు పడకుండా కాపాడే అవకాశం ఉంది.

నవజాత శిశువులకు ఇలాంటి వ్యాధులు వస్తాయి, లేదా ఉన్నాయి అని చెప్పి ప్రసవం వేళకి నిర్ధారణ అయి ఉంటుందా? ఒకవేళ ఉన్నా ఆ సమయానికి కనిపించకపోవచ్చు. తర్వాత అది బయటపడుతుంది. అలా డెవలప్ కాకుండా తల్లిపాల ద్వారా నిరోధించే అవకాశం ఉందా? ఇప్పుడు తల్లిపాలు ఇవ్వడం అన్నదీ తగ్గిపోయింది కాబట్టి ఈ ప్రశ్న.

అర్థమైంది. తల్లిపాలు ఇవ్వడం వల్ల జరిగే ప్రయోజనాలు కొన్ని వందలు. దాని గురించి మనం ఆలోచించాల్సిన అవసరం లేదు. అదే కాకుండా తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంలో ఒక బాంధవ్యం ఉంటుంది. దానితో తల్లీబిడ్డల మధ్య ఉండే ఫిజికల్ అండ్ ఎమోషనల్ అటాచ్మెంట్ వేరే స్థాయిలో ఉంటుంది. అలా ఇచ్చే కుటుంబానికీ, ఇవ్వని కుటుంబానికీ తేడా ఉంటుంది. అది పిల్లల ఎదుగుదల మీద ఉంటుంది. మీరడిగిన ఇంకో ప్రశ్నకి.. శిశువుకు వస్తాయనుకున్న లోపాలను మందే కనుగొనవచ్చా? కొన్ని కండిషన్స్‌ని కనుగొనవచ్చు. శిశువు చాలా అబ్నార్మల్ కండిషన్స్‌తో పుడుతుందని తెలుసుకోగలిగేవి మనకు కొన్ని ఉన్నాయి. టిఫా స్కాన్స్ అని, మొదటి మూడు నెలల్లోనే చేస్తారు. కొన్ని రకాల తీవ్రమైన అంగవైకల్యాలతో పుట్టే అవకాశం ఉందని ఆ స్కానింగ్‌లో తెలిసినప్పుడు, అబార్షన్ చేసే అవకాశాలు ఉన్నాయి. కానీ అలాంటి లోపాలు చాలావరకు ప్రసవం వేళలోనే తెలిసే అవకాశమే ఎక్కువ. తల్లిదండ్రుల ఒత్తిడిని అనుభవించిన గర్భస్థ శిశువు పుట్టిన తర్వాత తల్లిపాలు తాగడం ద్వారా బయటపడే అవకాశం ఉంది. తర్వాత పెరుగుదలలో ఇంట్లో వాతావరణం ఏడిహెచ్‌డీ, ఆటిజం దూరంగా ఉంచడానికి సాయపడతాయి. సెరిబ్రల్ పాల్సీతో పుట్టిన పిల్లలకు ఇలా ఇంట్లో మంచి వాతావరణం ఉంటే, వారిని చాలావరకు నయం చేయవచ్చు.

ధన్యవాదాలు డాక్టర్ గారు చాలా మంచి విషయాలు చెప్పారు. జాగృతి పాఠకుల తరపున ధన్యవాదాలు.

లబ్ధిదారుల అనుభవాలు, ఇంకొన్ని విశేషాలు వచ్చే సంచికలో..

గత ఆరు నెలలుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విసిరిన పాచికలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీటుగా ఎదుర్కొన్న తీరు యావత్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. అది చివరికి సంతృప్తికరమైన భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించేలా చేసింది. ఆ క్రమంలో మోదీ నెరపిన చాణక్యం కొన్నిసార్లు చికాకు పెట్టే స్నేహితులను, పాత బంధాలను విచ్ఛిన్నం చేయకుండా ఎలా కాపాడుకోవాలో తెలిపే ఒక చక్కని పాఠం.

ఒప్పందాల

గత ఆరు నెలల్లో ఇండో–అమెరికా సంబంధాలలో అల్లకల్లోల దశలో మోదీ చూపిన ఓర్పు, సంయమనం అంతర్జాతీయ దౌత్యంలో ఒక మాస్టర్ క్లాస్‌గా నిలిచిపోతుంది. ఆయన నాయకత్వం భారతదేశానికి ఉన్నత స్థాయిలో స్థానం కల్పించింది. సుంకాలు, రక్షణ ఒప్పందాలకు సంబంధించి ట్రంప్ ఏకపక్ష నిర్ణయాల నేపథ్యంలో చాలామంది ప్రపంచ నాయకులు గందరగోళంగా, తడబడినట్లు, కాలు కాలిన పిల్లుల్లాగా పరిగెత్తుతున్నట్లు కనిపించినప్పటికీ, మోదీ మాత్రం ప్రశాంతంగా, మౌనంగా ఉన్నారు. భారతదేశం రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం కొనసాగిస్తే 50 శాతం సుంకాలు, ఇతర శిక్షాత్మక చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు బెదిరించినప్పుడు ఆయన నిశ్శబ్దంగా ఇతర ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తూనే ఉన్నారు. ఫలితంగా 27 దేశాలతో కూడిన యూరోపియన్ యూనియన్(ఈయూ)తో అద్భుతమైన వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ “అన్ని ఒప్పందాలకు తల్లి”గా అభివర్ణించారు. యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందాన్ని సాధించడానికి మోదీ నిశ్శబ్దంగా పని చేయడం ట్రంప్‌ను, ఆయన సలహాదారులను దిగ్భ్రాంతికి గురిచేసింది. వారు తాము విసిరిన సవాలుకు భారతదేశం ఈ విధంగా స్పందిస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. మొండిగా కొనసాగితే భారతదేశంతో ఒప్పందం కష్టమవుతుందని వారికి అప్పుడు స్పష్టమైంది. భారతదేశంతో ఒప్పందాన్ని ప్రకటిస్తూ తన డిమాండ్లన్నింటికీ భారతదేశం లొంగిపోయిందని నటించడానికి ట్రంప్ ప్రయత్నించారు. సుంకాలను 50 శాతం నుండి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రష్యా నుండి చమురు కొనుగోలును నిలిపివేస్తామని మోదీ తనకు హామీ ఇచ్చారని చెప్పారు. కానీ భారతదేశం తన డిమాండ్‌కు కట్టుబడిన తర్వాతే కొత్త సుంకాలు అమలులోకి వస్తాయని ఆయన చెప్పలేదు. ఇది ఎలా ఉందంటే మీసానికి మట్టి అంటినప్పటికీ విజయం నాదే అని చెప్పడం.

ఒప్పందాన్ని ప్రకటిస్తూ చేసిన ఒక బహిరంగ ప్రకటనలో, ట్రంప్ ప్రధానమంత్రి మోదీని ప్రశంసిస్తూ, “ఆయన (మోదీ) నా గొప్ప స్నేహితులలో ఒకరు. ఆయన తన దేశానికి శక్తిమంతమైన, గౌరవనీయ నాయకుడు” అని, ఆయనతో మాట్లాడటం సగౌరవంగా భావిస్తున్నానని చెబుతూ తన సాధారణ అతిశయోక్తిని ఉపయోగించారు. భారతదేశం రష్యన్ చమురు కొనుగోలును నిలిపివేస్తుందని, అమెరికా నుండి బహుశా వెనిజులా నుండి చాలా ఎక్కువ కొనుగోలు చేస్తామని మోదీ తనకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

‘ప్రధానమంత్రి మోదీ పట్ల స్నేహం, గౌరవం కారణంగా, ఆయన అభ్యర్థన మేరకు వెంటనే అమలులోకి వచ్చేలా ఒక వాణిజ్య ఒప్పందానికి మేము అంగీకరించాము. దీని ద్వారా అమెరికా సుంకాన్ని 25% నుండి 18%కి తగ్గిస్తుంది. అంతే శాతాన్ని వసూలు చేస్తుంది. అదేవిధంగా, భారతదేశం అమెరికాపై సుంకాలను తగ్గిస్తుంది. 500 బిలియన్ డాలర్ల అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తామని మోదీ హామీ ఇచ్చార’ని కూడా ఆయన పేర్కొన్నారు.

“భారతదేశంతో మా అద్భుతమైన సంబంధం ముందుకు సాగితే మరింత బలపడుతుంది. ప్రధానమంత్రి మోదీ, నేను చాలా మందికి చెప్పాపెట్టకుండా పనులు పూర్తి చేసే వ్యక్తులం” అని ట్రంప్ తెలిపారు.

మోదీని ఇంతగా ప్రశంసిస్తున్న సమయంలోనే భారతదేశం ఇకపై రష్యా చమురును కొనుగోలు

యుగపురుషుడు మోదీ

చేయడం లేదని, భారతదేశం 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వస్తువులను కొనుగోలు చేస్తుందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. ఇది ప్రస్తుతం అమెరికా నుండి దిగుమతుల కంటే పది రెట్లు ఎక్కువ.

డొనాల్డ్ ట్రంప్ వ్యక్తం చేసిన భావానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వకంగా స్పందించారు. అలాగని ఆయన చెప్పిన ప్రతిదానిని ఆమోదించలేదు. అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడటం "అద్భుతం" అని, భారతదేశంలో తయారైన ఉత్పత్తులపై ఇప్పుడు అమెరికాలో సుంకం 18 శాతం ఉంటుందని, దీనిని తాను సంతోషంగా ఉన్నానని ఆయన అన్నారు. "రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేసినప్పుడు, అది మన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. పరస్పర ప్రయోజనకరమైన సహకారం కోసం అపారమైన అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది" అని తెలిపారు. భవిష్యత్తులో ట్రంప్‌తో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని ఆయన అన్నారు.

మోదీ రష్యన్ చమురు గురించి అస్సలు ప్రస్తావించలేదు. అమెరికా నుండి భారతదేశం 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు, సేవలను కొనుగోలు చేస్తుందని కూడా ఆయన అనలేదు. కానీ సుంకం 50 శాతం నుండి 18 శాతానికి తగ్గడం పట్ల సంతోషంగా ఉన్నారు.

భారతదేశంతో అమెరికన్లు వాణిజ్య ఒప్పందాన్ని ముగించిన తొందరపాటుకు అనేక రంగాలలో మోదీ నిర్ణయాత్మక చర్యలతో సంబంధం ఉంది. గత ఏడాది కాలంలో భారతదేశం దగ్గర ఉన్న 241 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ట్రెజరీ బిల్లులను 190 బిలియన్ డాలర్లకు తగ్గించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అదే సమయంలో, మోదీ ప్రభుత్వం 2022లో 760 మెట్రిక్ టన్నులుగా ఉన్న తన బంగారు నిల్వలను 2025 నాటికి 880 మెట్రిక్ టన్నులకు పెంచాలని అప్పట్లోనే నిర్ణయించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వంటి విదేశీ బ్యాంకుల్లో నిల్వ చేసిన బంగారాన్ని కూడా ప్రభుత్వం స్వదేశానికి తెప్పిస్తోంది.

ఈ చర్యలు, సంవత్సరానికి 7 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధి అంచనాలతో పాటు, భారతదేశంలో పెరుగుతున్న ఆత్మవిశ్వాసాన్ని సూచిస్తున్నాయి. ఈ క్రమంలో ఈయూతో వాణిజ్య ఒప్పందం అత్యంత కీలకమైనది. ఈ ఒప్పందం ప్రపంచ వేదికపై భారతదేశం చేసిన అత్యంత ముఖ్యమైన, సాహసోపేతమైన చర్యగా పరిగణనలోకి వస్తుంది. అమెరికాను దాదాపు ఎదిరించినంత పనిచేసింది. ప్రపంచ దేశాల స్నేహ కూటమిలో తన సరైన స్థానాన్ని పదిలపరుచుకుంది.

నరేంద్ర మోదీ తెలివి, దూరదృష్టి, సూక్ష్మమైన ప్రణాళికతో కూడిన సమయానుకూలమైన ఆపరేషన్ చూసి ప్రపంచ మీడియా ముఖ్యంగా అమెరికన్ వార్తాపత్రికలు విస్తుపోయాయి. ఈ ఒప్పందాన్ని ప్రశంసించాయి. సాధారణంగా మోదీని విమర్శించే న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్, లండన్ టెలిగ్రాఫ్ కూడా ఈ ఒప్పందాన్ని కొనియాడాయి.

ఈ ఒప్పందం కోసం అనుసరించిన వ్యూహంతో, ట్రంప్ ప్రభుత్వంలోని తన విమర్శకులను మాత్రమే కాకుండా భారతదేశంలోని విమర్శకులను కూడా మోదీ ఆశ్చర్యపరిచారు. ఆయన అమెరికన్ అధ్యక్షుడి పేరును ఎప్పుడూ ప్రస్తావించకుండా ట్రంప్‌ను ఎదిరించిన తీరుతో, ప్రపంచ నాయకులలో ముఖ్యంగా ఐరోపాలో కొత్త స్నేహితులను, ఆరాధకులను కూడా సంపాదించుకున్నారు. వాస్తవానికి, రష్యా నుండి చమురు కొనుగోలును నిలిపివేయాలని ట్రంప్ భారతదేశంపై ఒత్తిడి పెంచడం ప్రారంభించినప్పటి నుండి గత ఆరునెలల్లో ట్రంప్ నుండి నాలుగు ఫోన్ కాల్స్‌ను స్వీకరించడానికి మోదీ నిరాకరించారని ఒక జర్మన్ నాయకుడు మీడియాకు తెలిపారు.

నాటో దేశాలలో ట్రంప్‌పై ఆగ్రహం పెరుగుతున్న సమయంలోనే ఈయూతో మోదీ చరిత్రాత్మకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను విలీనం చేసుకోవాలనే ట్రంప్ కోరిక పట్ల, ఆ దిశగా ట్రంప్ చేసిన ప్రకటనల పట్ల కోపంగా ఉన్న ప్రపంచ నాయకులు ఆయన్ను అతిపెద్ద ఆర్థిక కూటముల నుండి నిషేధించారని అమెరికన్ మీడియా పేర్కొంది. గ్రీన్‌ల్యాండ్ కోసం ట్రంప్ చేసిన డిమాండ్ నాటో పేరుతో అత్యంత జాగ్రత్తగా రూపొందించిన పాశ్చాత్య కూటమిని దాదాపుగా నాశనం చేసింది. అందుకే యూరోపియన్ పార్లమెంట్ యుఎస్ వాణిజ్య ఒప్పందాన్ని "స్తంభింపజేయడానికి" ఓటు వేసింది. ఆ కారణంగానే కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ అట్లాంటిక్ కూటమి "పూర్తిగా విచ్ఛిన్నమైపోయింది" అని కూడా అన్నారు.

అందువల్ల, భారతదేశం–ఈయూ ఒప్పందం సరైన సమయానికి జరిగింది. నాటో, ఈయూ, రష్యా, ఇప్పుడు భారతదేశంలో స్నేహితులను కోల్పోయిన ట్రంప్ తాను ఏకాకిగా మిగిలిపోయినట్టు భావించారు. క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ మొదటి బంతిని స్టేడియం వెలుపలకు కొట్టినట్లుగా ఉంటుంది! ఈ సమయంలో నరేంద్ర మోదీకి బదులుగా మనకు బలహీనమైన ప్రధానమంత్రి ఉండి ఉంటే భారతదేశానికి ఏమి జరిగి ఉండేదో ఊహించుకుంటేనే ఒక విధమైన ఆందోళన కలుగుతుంది. ట్రంప్ మనల్ని పూర్తిగా అణచివేసి ఉండేవారు. వెనిజులా అధ్యక్షుడు మదురోకు చేసినట్లుగా మనల్ని అవమానించేవారు.

ఈ రెండు వాణిజ్య ఒప్పందాలతో పాటు ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్న మోదీని భారతదేశాన్ని అత్యున్నత స్థాయిలో స్థానం పొందేలా చేసిన యుగ పురుషుడిగా కచ్చితంగా ప్రశంసించాలి.

ఎ. సూర్యప్రకాశ్
మాజీ సీఈఓ, ప్రసారభారతి

భారత్-యు.ఎస్. ఒప్పం

ఎట్టకేలకు భారత్, అమెరికాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్ వర్క్‌ను ఖరారు చేసుకున్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందానికి ముందడుగు పడింది. ఈమేరకు రెండు దేశాలు ఫిబ్రవరి 7న ఒక ప్రకటన చేశాయి. అయితే అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడానికి మనదేశం అంగీకరించలేదు. మనదేశ ఎగుమతిదార్లకు అమెరికాలో 30 ట్రిలియన్ డాలర్ల విలువైన మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. ఎగుమతిపై ఆధారపడే మనదేశంలోని ముఖ్య రంగాలకు మేలు జరుగనుంది. వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, మన వ్యవసాయ, పాడి ఉత్పత్తులు, గ్రామీణ ఉపాధులు దెబ్బతినకుండా రక్షణలు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

మన దేశ వస్తువులు అమెరికా మార్కెట్లలోకి మరింతగా చొచ్చుకుపోయే వీలును ఈ ఒప్పందం కలిగిస్తోంది. మన ఉత్పత్తులపై చాలావరకు తక్కువ టారిఫ్ విధింపు (0 నుంచి 18% వరకు) కొనసాగుతుంది. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు మనదేశంలోకి ప్రవేశించడానికి ప్రభుత్వం అనుమతించలేదు. గోధుమ, వరి, సోయా, మొక్కజొన్న, నూనె గింజలు, పౌల్ట్రీ, వివిధ మాంస ఉత్పత్తులు, ఇథనాల్, పొగాకులపై అత్యధిక సుంకాలు కొనసాగుతాయి. ఈ రంగాలకు చెందిన తయారీదార్లు తమ ఉత్పత్తులను భారత్‌లోకి ప్రవేశపెట్టడం కష్టం. మనదేశానికి చెందిన అన్ని రకాల పాల ఉత్పత్తులైన పాలు, వెన్న, నెయ్యి, క్రీమ్, పెరుగు, మజ్జిగ వంటివి నూటికి నూరుశాతం రక్షణలో ఉన్నాయి. అమెరికా పాల ఉత్పత్తులకు మనదేశంలో ప్రవేశంలేదు. కూరగాయలు, పండ్లు, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తులకు కూడా పూర్తి రక్షణ కొనసాగుతుంది. మసాలాలు, టీ వంటి సంప్రదాయ ఫ్లావర్ ఉత్పత్తులకు కూడా రక్షణ కొనసాగుతుంది. వ్యవసాయం, డైరీ, టీ ఉత్పత్తులకు అమెరికా ఎగుమతుల నుంచి మనప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించింది.

తక్కువ టారిఫ్‌లు

సున్నితమైన వ్యవసాయ రంగాన్ని మినహాయిస్తే మెషినరీ, వాహనాలు, వివిధ విడిభాగాలు, రసాయనాలు వంటి మనదేశ ఉత్పత్తులకు తక్కువ టారిఫ్ లేదా పూర్తి మినహాయింపు కొనసాగుతుంది. మన దేశానికి చెందిన టెక్నాలజీ, డేటా ఎంట్రీ సెగ్మెంట్‌లపై కూడా తక్కువ సుంకాలే అమల్లో వుంటాయి. కృత్రిమ మేధ(ఏఐ)హార్డ్‌వేర్, జీపీయూ, డేటా సెంటర్ ఎక్విప్‌మెంట్, సెమికండక్టర్ ఇన్‌పుట్స్ వంటి భారతీయ టెక్ ఎకోసిస్టమ్‌లు ఇప్పుడు తగ్గింపు సుంకాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో గట్టి పోటీ ఇవ్వగలవు. వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, తోళ్లు, పాదరక్షలు, ప్లాస్టిక్‌లు, రబ్బర్ వస్తువులు, హోం డెకార్, కార్పెట్లు, మెషినరీ, రసాయనాలు,చేతి తయారీ వస్తువులు, ఔషధాలు, రత్నాలు, వజ్రాలు, ఎయిర్‌క్రాఫ్ట్ భాగాలు వంటి వాటిపై యు.ఎస్. సుంకాలు తగ్గించింది. అంతకుముందు మనదేశ ఎగుమతులపై యు.ఎస్.లో 2.72% నుంచి 3.91% వరకు సుంకాల విధింపు అమల్లో ఉండేది. వాటితో పోలిస్తే ఇప్పటి సుంకాలు అధికమే! ఇక ఆల్కహాల్‌ను ఓపెన్ కేటగిరి కింద పరిగణించడం వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాలను మనదేశం బాగా తగ్గించింది. ఫలితంగా జిన్, రమ్, విస్కీ వంటి ఆల్కహాల్ ఉత్పత్తులపై ఇప్పటివరకు మనదేశం విధిస్తున్న 150శాతం సుంకాలను 30 నుంచి 40శాతానికి తగ్గించనుంది. దీంతో మనదేశంలోకి యు.ఎస్, యూరోపియన్ విస్కీలు ప్రవేశించనున్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, రైతులకు, మత్స్యకారులకు ఈ ఒప్పందం ప్రయోజనం కలిగి స్తుంది. ఉత్పత్తులు పెంచాల్సి రావడంవల్ల మరింత మందికి ఉపాధి అవకాశాలు వెరుగువడతాయి. విమాన విడిభాగాలపై మనదేశానికి యు.ఎస్. కొన్ని మినహాయింపులు ఇస్తుంది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రభావితం చేసే నాన్ టారిఫ్ అవరోధాలను, డిజిటల్ ట్రేడ్ అవరోధాలను పరిష్కరించుకుంటామని రెండు దేశాలు వెల్లడించాయి. ఉమ్మడి టెక్నాలజీని మరింత ముందుకు తీసుకెళతామని స్పష్టం చేశాయి.

వ్యవసాయ ఉత్పత్తులకోసం ఒత్తిడి

నిజానికి ట్రంప్ ప్రభుత్వం తమదేశ వ్యవసాయ, పాడి ఉత్పత్తులను మనదేశంలోకి అనుమతించాలని మోదీ ప్రభుత్వంపై విపరీతమైన ఒత్తిడి తీసుకు వచ్చింది. ఇందుకు ప్రధాన కారణం ట్రంప్ అనుసరిస్తున్న బెదిరింపు విధానాలే! మాట వినని దేశాలను తన దారికి తెచ్చుకునేందుకు ట్రంప్ టారిఫ్‌ల విధింపు పేరుతో మిత్ర, శత్రుదేశాలనే తేడా లేకుండా బెదిరించడంతో, ఆంక్షలు విధించిన దేశాలతో వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యం 67% పడిపోయినట్టు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఆహారం, ఔషధాలు మినహాయించి లాజిస్టిక్స్, ఫైనాన్సింగ్ రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రష్యా వంటి మార్కెట్లను ఈ రంగాలు కోల్పోయాయి. యు.ఎస్. లోని తయారీదార్లు, వినియోగదార్లు తీవ్రంగా నష్టపోయారు. చైనా,రష్యా, ఇరాన్, ఉత్తరకొరియా వంటి దేశాలపై విధించిన ఆంక్షలతో సోయాబీన్ తదితర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు నిలిచిపోయాయి. ఇదే సమయంలో కొన్ని దేశాలు యు.ఎస్.పై ప్రతీకార సుంకాలను విధించడం యు.ఎస్. ఎగుమతులకు మరో దెబ్బ! ఉదాహరణకు యు.ఎస్.నుంచి అత్యధికంగా సోయాబీన్‌ను దిగుమతి చేసుకునే దేశం చైనా. ఇప్పుడు చైనాపై సుంకాలు

విధించడంతో చైనా యు.ఎస్. ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించడమే కాదు బ్రెజిల్, అర్జెంటీనా దేశాలనుంచి సోయాబీన్ దిగుమతి చేసుకోవడం మొదలు పెట్టింది. ఫలితంగా అమెరికా నుంచి చైనాకు సోయాబీన్ ఎగుమతులు 94% పడిపోయాయి. ఈ నేపథ్యంలో అమెరికా కోల్పోయిన మార్కెట్ల స్థానంలో ఇతర దేశాల మార్కెట్లకోసం వెతుకులాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1980లో యు.ఎస్.ఎస్.ఆర్. ధాన్యం ఎగుమతులపై నిషేధం విధించడంతో యు.ఎస్. లోని వ్యవసాయ మార్కెట్ దారుణంగా దెబ్బతిన్నది. ప్రస్తుతం రష్యాపై విధించిన ఆంక్షల వల్ల అదే పరిస్థితి పునరావృతమవుతోంది. 2025లో బ్రెజిల్, చైనా వంటి దేశాలపై విధించిన ఆంక్షలు యు.ఎస్. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను గణనీయంగా దెబ్బతీసాయి.

దానికి మార్గం సుగమం!!

కునారిల్లుతున్న పాడి పరిశ్రమ

యు.ఎస్. పాడిపరిశ్రమ తీవ్ర నష్టాల్లో కూరుకు పోయింది. పాలధర తక్కువగా ఉండటం, నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటంతో 2005 లోనే 60% డైరీఫామ్‌లు మూతపడ్డాయి. 2023లో ఏకంగా 1500 డైరీఫామ్స్ మూత పడటంతో పాడి పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి ఏర్పడింది. డైరీఫామ్‌లలో 51% శ్రామికులు వలస వచ్చినవారే. ట్రంప్ వలసలపై ఉక్కుపాదం మోపడంతో ఈ

పరిశ్రమకు శ్రామికుల కొరత ఏర్పడింది. దీనికితోడు చైనా, మెక్సికో,కెనడాలపై విధించిన ఆంక్షల వల్ల ఈ దేశాలకు ఎగుమతి చేసే పాల ఉత్పత్తులు నిలిచిపోయాయి. మొత్తం పాల ఎగుమతుల్లో ఈ రెండు దేశాలకు 16-17% ఎగుమతి అవుతున్నాయి. వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు ఇదేమాదిరిగా కొనసాగితే రాబోయే నాలుగేళ్లలో అమెరికా పాడిపరిశ్రమ 6 బిలియన్ డాలర్ల మేర నష్టపోతుందని అంచనా.యు.ఎస్. నుంచి పాల ఉత్పత్తులు అధికంగా అంటే మొత్తం పాల ఉత్పత్తిలో 1/4వంతు ఎగుమతి అయ్యేది మెక్సికో దేశానికి! ఆగ్నేయాసియా దేశాలకు కూడా యు.ఎస్. పాల ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. "వే" ప్రొటీన్ పాలు అధికంగా చైనాకు ఎగుమతి అవుతాయి. ఈ దేశాలకు 2024లో యు.ఎస్. ఎగుమతుల విలువ 8.4బిలియన్ డాలర్లు! ఇప్పుడు అమెరికా దేశాలపై టారిఫ్‌లు విధించడంతో, అవి కూడా ప్రతీకారంగా సుంకాలను విధించడంవల్ల, ఆ దేశాలకు ఎగుమతుల్లో 1.5% నుంచి 4% వరకు పడిపోయాయి. ఫలితంగా అమెరికా పాడిపరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడింది. పంది మాంసం, డైరీ, ధాన్యం ఎగుమతులు పడిపోయి దేశీయ మార్కెట్లలో వీటి ధరలు హెచ్చు తగ్గులకు లోనవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇన్ని కారణాల వల్ల ట్రంప్ యంత్రాంగం వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని అతిపెద్ద మార్కెట్ అయిన మనదేశంపై తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చింది. మనదేశంలో కోట్లాది మంది రైతుల జీవనాధారం వ్యవసాయం, పాడి పరిశ్రమ కనుక మనదేశం ఈ ఒత్తిళ్లకు ఎంతమాత్రం లొంగలేదు.

విపక్షాల ఆరోపణ

అమెరికాలో అదాని గ్రూపుపై ఉన్న కేసు, ఎపిస్టీన్ ఫైల్స్‌లో ప్రధాని నరేంద్రమోదీ పేరు ఉండటం వంటి అంశాల నేపథ్యంలో, ట్రంప్ ఒత్తిళ్లకు భయపడి నెలల తరబడి ఒక కొలిక్కిరాని ఈ ఒప్పందాన్ని అకస్మాత్తుగా ఖరారు చేసుకున్నారంటూ రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ ఈ ఆరోపణలను ఖండించడమే కాకుండా, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని చెప్పారు. కేవలం తమ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకోసం ఈ ఒప్పందంపై ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రభుత్వం విమర్శించింది. సగటున 50% నుంచి 18%కు సుంకాలను అమెరికా తగ్గిస్తున్న నేపథ్యంలో దేశ ప్రయోజనాల రీత్యా మోదీ ప్రభుత్వం వ్యూహాత్మక ముందడుగు వేసిందని కొందరు నిపుణులు పేర్కొంటుండగా రిస్క్ కూడా ఉన్నదని అభిప్రాయం వ్యక్తం చేసినవారు కూడా ఉన్నారు. ఈ ఒప్పందాన్ని "ట్రేడ్ ఫర్ జియోపాలిటిక్స్"గా పరిగణిస్తున్నారు.

ట్రంప్‌పై పెరిగిన ఒత్తిడి

యు.ఎస్. టారిఫ్‌లకు లొంగిపోకుండా భారత్ ఏకంగా యు.కె., యూరోపియన్ యూనియన్(ఈయూ) దేశాలతో సహా 50 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ట్రంప్ యంత్రాంగంపై ఒత్తిడి పెంచింది. భారత్ ఈ ఏడాది ఎఫ్‌టీఏలు సహా ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలను కుదుర్చు కోవడంతో మన సత్తా ఏంటో ప్రపంచానికి ముఖ్యంగా అమెరికాకు తెలిసొచ్చింది. వీటిలో యూఏఈతో సీఈపీఏ, ఆస్ట్రేలియాతో ఈసీటీఏ, స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌ల్యాండ్, లిచ్‌టెన్‌స్టైన్ దేశాలతో ఈఎఫ్‌టీఏ, న్యూజిలాండ్‌తో ఎఫ్‌టీఏ ఒప్పందాలు కీలకమైనవి. కెనడాతో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ)పై చర్చలు జరుగుతున్నాయి. ఈ ఒప్పందం కోసం కెనడా ప్రధాని మార్చి మొదటివారంలో మన దేశానికి రానున్నారు. ఈ సందర్భంగా యురేనియం, ఇంధనం, ఖనిజాలు, కృత్రిమమేధ అంశాలపై ఒప్పందాలు కుదరనున్నాయి. ఈయూ దేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని "మదర్ ఆఫ్ ఆల్ డీల్స్" అని వ్యవహరిస్తున్నారు. అయితే ఈయూ దేశాలతో వ్యవసాయ ఉత్పత్తులకు అనుమతులు లేకుండానే ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకోవడం అమెరికాకు మింగుడుపడలేదు. కానీ వాస్తవాన్ని అంగీకరించాల్సిన పరిస్థితి! ఈ ఒప్పందాల ద్వారా ఫైవ్ ఐస్ నేషన్స్ (ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, యు.కె, యు.ఎస్)లో అమెరికాను మనదేశం ఏకాకిని చేయగలిగింది. ఇప్పుడు తమ వ్యవసాయ ఉత్పత్తులను మన మార్కెట్లలోకి అనుమతించాలని ట్రంప్ డిమాండ్ చేయడం సాధ్యంకాదు. ఈయూ ఒప్పందం ద్వారా భారత్ ఈ సానుకూలతను సాధించింది. అకస్మాత్తుగా ట్రంప్ ఒప్పందానికి అంగీకారం తెలపడ మంటే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతికి నీళ్లొ దులుకోవడానికి సిద్ధపడటమే! ఎఫ్‌టీఏ ఒప్పందానికి సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) ఒప్పందంపై భారత్-జీసీసీ (గల్ఫ్ కొఆపరేషన్ కౌన్సిల్-బహ్రైన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ) దేశాలు సంతకాలు చేయడం తాజా పరిణామం. 2004 నుంచి ఇది పెండింగ్‌లో ఉంది. 2024-25వ ఆర్థిక సంవత్స రంలో ఈ దేశాలతో మన వాణిజ్యం ఏకంగా 178.56 బిలియన్ డాలర్ల మేర జరిగింది. ఎఫ్‌టీఏ ఒప్పందం కుదిరితే ఇది మరింత విస్తరించగలదు. ఈవిధంగా మిగిలిన దేశాల మాదిరిగా ట్రంప్ బెదిరింపులకు భయపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ద్వారా తన ప్రాధాన్యత ఏంటో తెలియ జెప్పిన ఘనత మోదీ ప్రభుత్వానిది! ఆవిధంగా మౌనంగా ట్రంప్ అహంకారాన్ని దెబ్బకొట్టిన ఘనత కూడా మనదేశం అనుసరించిన విదేశాంగ విధానానిదే.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

భారతీయ ధార్మిక న్యాయ

భారతీయ న్యాయవ్యవస్థ సమూలమైన మార్పునకు లోనవుతోంది. తనకు తాను కొత్త ఊపిరి పోసుకుంటోంది. ధార్మిక న్యాయ వ్యవస్థ కోసం వాదిస్తోంది.

డిసెంబర్ 26, 2021న జరిగిన అఖిల భారతీయ అధివక్త పరిషత్ జాతీయ సమావేశంలో, సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయ మూర్తిగా జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ 'వలసవాద భావజాలం నుంచి భారత న్యాయవ్యవస్థకు విముక్తి' అనే అంశంపై ప్రసంగించారు.

ఆయన తన ప్రసంగంలో, 'ప్రస్తుత భారతీయ న్యాయవ్యవస్థలో న్యాయ నిర్వహణలో వలసవాద మనస్తత్వం కొనసాగుతున్నది. బ్రిటిష్ వలసవాదులు పాలకులకు హక్కులను అప్పగించడం ద్వారా మాత్రమే తమ ప్రజలను రక్షించుకున్నారు. మరో మాటలో చెప్పాలంటే, న్యాయాన్ని డిమాండ్ చేయ లేము, బదులుగా ప్రభుత్వం దానిని ఒక వితరణగా అనుమతించింది. ఇది ప్రాచీన భారతీయ న్యాయ వ్యవస్థలకు విరుద్ధం. ఇక్కడ న్యాయాన్ని డిమాండ్ చేయవచ్చు. ఇది అంతర్లీనంగా ఉన్న భావన. భారత దేశ ప్రాచీన న్యాయ వ్యవస్థలకు లోబడి రాజులు సైతం న్యాయ పాలన ముందు మోకరిల్ల వలసి ఉండేదే. రాజుకు లేదా బంధువులకు వ్యతిరేకంగా కూడా న్యాయాన్ని డిమాండ్ చేయవచ్చు. ఈ విధానానికి బదులుగా, బ్రిటిష్ వలసవాదులు వదిలిపెట్టిన వలసవాద మనస్తత్వం నేడు కోర్టులో పిటిషన్లు రూపొందించే విధానంలోనూ, వాదనలను వినిపించే విధానంలోనూ, వాటిని కోర్టులు పరిష్కరించే విధానంలోనూ మరింత కనిపిస్తుంది' అన్నారు.

'న్యాయ వ్యవస్థ భారతీయకరణ నేటి అవసరం. అటువంటి వలసవాద మనస్తత్వాన్ని నిర్మూలించడానికి సమయం పట్టవచ్చు కానీ, నా మాటలు మీలో కొంతమందిని ఈ సమస్య గురించి, భారతీయ న్యాయ వ్యవస్థకు వలసవాద మనస్తత్వం నుండి విముక్తి కల్పించడానికి తీసుకోవలసిన చర్యల గురించి లోతుగా ఆలోచించేలా చేస్తాయని ఆశిస్తున్నాను. ఇది చాలా సమయం తీసుకునే, లోతైన కృషి అయినప్పటికీ, ఇది న్యాయ వ్యవస్థను పునరుజ్జీవింపజేసి, గొప్ప దేశపు సాంస్కృతిక, సామాజిక, వారసత్వ అంశాలతో సమలేఖనం చేయగల మరింత బలమైన న్యాయం అందించే ప్రయత్నం అవుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను!' అని తెలిపారు.

మద్రాస్ హైకోర్టు నుండి ఇటీవలే పదవీ విరమణ చేసిన జస్టిస్ పిఎన్ ప్రకాశ్ న్యాయ వ్యవస్థను 'ప్రహసనం' అని అభివర్ణించారు. దానిపట్ల 'బోగస్' అనే పదాన్ని ఉపయోగించడం కఠినంగా ఉంటుందని అన్నారు. భారతీయ కోర్టులు కేవలం తీర్పులు జారీ చేస్తున్నా తప్ప, న్యాయం అందించడంలేదన్నారాయన. మన న్యాయ వ్యవస్థను 'బోగస్' అని పిలవడం కఠినంగా ఉన్నప్పటికీ, మన న్యాయ వ్యవస్థను 'ప్రహసనం' అని పిలవవచ్చని ఆయన దృఢాభిప్రాయం. గ్రీకు నమ్మకాల ద్వారా పాశ్చాత్య దేశాల న్యాయశాస్త్రం రూపొందింది. ఉన్నది ఒకటే జీవితం, కాలం సరళ రేఖ తీరుగా సాగుతుందని గ్రీకు నమ్మక వ్యవస్థ బోధిస్తుందని తెలిపారు. అయితే, భారతీయుల మైన మనం మనకు అనేక జన్మలు ఉంటాయని నమ్ముతాం. కర్మ సిద్ధాంతాన్ని కూడా నమ్ముతాము. మనకు కాలం ఒక చక్రం తీరుగా తిరుగుతుంటుంది. అందుకే మనం అన్యాయాలను సహించం. న్యాయ వాదులు కోర్టులను బహిష్కరించడాన్ని, కేసుల పరిష్కారంలో అలవిమాలిన జాప్యాలను కూడా మనం అంగీకరిస్తాం. చివరిగా ఇవన్నీ జరగడాన్ని మన కర్మ అని సరిపెట్టుకుంటాం.'సత్యం, న్యాయం కవల సోదరీమణులు. వ్యవస్థలో సత్యం లేనప్పుడు, మనం అందించేది న్యాయం కాదు, కేవలం తీర్పులే.' ఎంసీ మెహతా అండ్ ఏఎన్ఆర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ ఓఆర్ఎస్ కేసులో, "ఇంగ్లండ్‌లో లేదా మరే ఇతర పరాయి దేశంలోనూ అమలులో ఉన్న చట్టాన్ని ప్రస్తావించడం ద్వారా న్యాయపరమైన మన ఆలోచనావిధానాన్ని పరిమితం చేయడాన్ని మేము అనుమతించలేం. మాకు ఇకపై విదేశీ చట్టపరమైన క్రమానికి చెందిన ఊతకర్రలు అవసరం లేదు' అని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీఎన్ భగవతి వ్యాఖ్యానించారు.

గాంధీ తన ప్రసిద్ధ పుస్తకం 'హింద్ స్వరాజ్'లో ఇలా రాశారు, 'న్యాయవాదులు మంచి చేసిన సందర్భాలను ముందుకు తెచ్చినప్పుడల్లా, ఆ మంచివారు న్యాయవాదులుగా కాకుండా మనుషులుగా ఉండటం వల్లనే జరుగుతుందని తెలుస్తుంది. ఈ వృత్తి అనైతికతను నేర్పుతుందని మీకు చూపించడమే నా ఉద్దేశం. ఇది ప్రలోభాలకు గురిచేస్తుంది. అలాంటి ప్రలోభాల నుంచి కొంత మంది మాత్రమే అప్పుడప్పుడు తప్పించుకుంటారు.' న్యాయవాదుల గురించి గాంధీజీ చెప్పినది న్యాయమూర్తులు సహా న్యాయం అందించే ప్రక్రియలో ఉన్న వారందరికీ సమానంగా వర్తిస్తుంది.

"ఈ వలసరాజ్యాల న్యాయ వ్యవస్థ భారత జనాభాకు తగినది కాదనడంలో ఎటువంటి సందేహం లేదు. న్యాయవ్యవస్థను భారతీకరించడం నేటి అవసరం. ఇది విస్తృతమైనది, సమయం తీసుకునే ప్రయత్నం అయినప్పటికీ, ఇది భారతీయ న్యాయ వ్యవస్థను పునరుజ్జీవింపజేసే, మన గొప్ప దేశపు సాంస్కృతిక, సామాజిక వారసత్వ అంశాలతో సమలేఖనం చేయగల మరింత బలమైన న్యాయం అందించేలా చేసే విలువైన ప్రయత్నం కావచ్చని నేను గట్టిగా నమ్ముతున్నాను' **– జస్టిస్ (రిటైర్డ్) ఎస్ అబ్దుల్ నజీర్**

(2021లో హైదరాబాద్‌లో జరిగిన జరిగిన అఖిల భారతీయ అధివక్త పరిషత్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో)

ధర్మ ఆధారిత న్యాయ వ్యవస్థ

భారతదేశం శతాబ్దాలుగా దృఢమైన న్యాయ వ్యవస్థను కలిగి ఉంది. ఇది ధర్మంపై ఆధారపడి ఉంటుంది. దీనిని సమాజాలు, పంచాయతీలు, వాణిజ్య సంఘాలు, కుల, ఉపకుల సంఘాలు, స్థానిక సమూహాలు, చిన్న కుటుంబాలు, ఉమ్మడి కుటుంబాలు నిర్వహిస్తాయి. న్యాయవ్యవస్థకు రెండు విభాగాలు ఉండాలి. ఒకటి సైద్ధాంతికమైనది. మరొకటి దానిని అమలు చేసేది. మన సమాజంలో, ధర్మం వరుసలో చిట్టచివరి వ్యక్తి వరకు విస్తరించి ఉంది. ధర్మాన్ని , దాని దేశీయ పద్ధతులను వ్యాప్తి చేయడానికి అనుసరిస్తున్న యంత్రాంగం నిజంగా గొప్పది. వీధిలో ఒక వ్యక్తి ధర్మం గురించి మాట్లాడుతుంటే అది అద్భుతంగా ఉంటుంది. జానపద గీతాలు, జానపద కథలు, హరికథ, బుర్రకథ, ప్రవచనం, వివిధ దేవీదేవతల ఆరాధన, దేవాలయాలు మొదలైన వాటి

వ్యవస్థ కావాలి

ద్వారా ఇది సాధ్యమవుతుంది. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతర ధర్మ శాస్త్రాలు/గ్రంథాలలో బాగా ప్రావీణ్యం ఉన్న పండితులు సమాజంలో కీలకమైన స్థానాలలో ఉంటారు. సంక్లిష్టమైన విషయాలలో అలాంటివారి సేవలను వినియోగించుకుంటారు. ఈ వ్యవస్థ నేటికీ వాడుకలో ఉంది. స్థానికంగా వర్తించే ధర్మంతో వివాదాలు తక్షణమే పరిష్కారమవుతుంటాయి. 'భారతదేశంలో 70 శాతానికి పైగా వివాదాలను గ్రామ పంచాయతీలు పరిష్కరించాయి, వీటిలో గ్రామంలోని ఎంపిక చేసిన సభ్యులు ఉంటారు. అంటే భారతదేశంలో సాధారణ

న్యాయస్థానాల పాత్ర నామమాత్రమైనది'. 80 నుండి 90 శాతం వివాదాలు కూడా అనధికారికంగా పరిష్కారమవుతున్నాయని ఒక గ్రామస్థుడిగా నేను చెప్పగలను. అన్ని వివాదాలకు సామరస్యపూర్వకంగా పరిష్కారం, న్యాయం అందించడానికి ఎటువంటి రుసుములు వసూలు ఉండవు.

ధర్మం అనేది దైవికమైనది. అది సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొనిపోతుంది. జస్టిస్ రామాజోయిస్ తన 'లీగల్ కాన్స్టిట్యూషనల్ హిస్టరీ ఆఫ్ ఇండియా, ఏన్ ఏన్షియంట్ లీగల్, జ్యుడీషియల్ అండ్ కాన్స్టిట్యూషన్ సిస్టమ్' అనే గ్రంథంలో ఈ విషయాన్ని సంగ్రహంగా చెప్పారు: 'చట్టం'తో కూడిన ధర్మం రాజుకు కూడా వర్తిస్తుందని ప్రాచీన ధర్మశాస్త్రం ప్రకటించింది. రాజధర్మం ప్రకారం, రాజుకు చట్టాన్ని అమలు చేసే అధికారం మాత్రమే ఉంటుంది. ధర్మశాస్త్రాలు రాజుకు శాసనపరమైన ఎలాంటి అధికారాన్ని ఇవ్వలేదు, కేవలం చట్టాన్ని అమలు చేసే అధికారాన్ని మాత్రమే ఇచ్చాయి. భారతదేశంలో రాచరిక భావనకు, పాశ్చాత్య దేశాలలో రాచరిక భావనకు మధ్య ఉన్న అతి ముఖ్య మైన వ్యత్యాసం ఇది'.

పాశ్చాత్య భావనల ప్రకారం, రాజ్యానికి మూడు ముఖ్య అవయవాలు శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు రాజు పునాది. కానీ ధర్మశాస్త్రాలకు లోబడి గుర్తించిన, స్థాపితమైన రాజ్యంలో చట్టాలు ధర్మశాస్త్రాల ద్వారా నిర్దేశితమైనవి. అవి రాజుకు కొత్త చట్టాలను రూపొందించడానికి లేదా ధర్మ శాస్త్రాల నిబంధనలను సవరించడానికి అధికారం ఇవ్వలేదు. మరోవైపు, ధర్మశాస్త్రాలు రాజు స్వీయ (రాజధర్మం) ప్రవర్తనను నియంత్రించే చట్టాలను కూడా నిర్దేశించాయి.'

భారతీయ సంస్కృతిని విస్మరించిన ఆంగ్లేయులు

ఇంగ్లండ్‌ను వేర్వేరు సమయాల్లో వివిధ జాతులు ఆక్రమించాయి. ఆంగ్లేయులు సుమారు 2,000 సంవత్సరాల చరిత్రను కలిగి ఉన్నారు. మొదటి 1,000 సంవత్సరాలు వారు యుద్ధాలలో పాల్గొన్నారు. సుమారు 1,000 సంవత్సరాల క్రితం స్థిరపడ్డారు. వారు అనాగరికులు. వారు మెరుగైన జీవనోపాధి కోసం వెతుకుతూ ఉన్నారు. బ్రిటిష్ వారు/యూరోపియన్లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు నౌకాయానం చేశారు. బ్రిటిష్ వారు దాదాపు 400 సంవత్సరాల క్రితం భారతదేశానికి వచ్చారు. వారు క్రూరులు, దయలేనివారు. అసంపూర్ణమైన తమ వ్యవస్థలు, జీవన విధానాన్ని ప్రవేశపెట్టడం ప్రారంభించారు. వారికి డబ్బుపై మాత్రమే ఆసక్తి ఉండేది. వారు ఇంగ్లీష్, తరగతి లేదా ప్రామాణిక విద్యను ప్రవేశపెట్టారు. వారు ఆస్తి హక్కులను మార్చారు. ఆ ప్రక్రియలో, మెకాలే భారత ప్రతిస్పర్ధ/సాధారణ న్యాయవ్యవస్థను ప్రారంభించాడు. ప్రతిస్పర్ధ/సాధారణ న్యాయవ్యవస్థలో న్యాయానికి ఆధారమైన సత్యం వెలుగులోకి రాదు. నవంబర్ 24, 2000 నాటి ఉత్తర్వు ప్రకారం వి.ఎస్. మలిమోత్ అధ్యక్షతన కమిటీ మార్చి, 2003లో తన నివేదికను సమర్పించిందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. నివేదికలో పేజీ 24లో, 'భారతదేశంలో క్రిమినల్ లాను అమలు చేయడానికి అనుసరించే వ్యవస్థ బ్రిటిష్ వలస పాలకుల నుండి వారసత్వంగా పొందిన సాధారణ ప్రతిస్పర్ధ న్యాయవ్యవస్థ. ప్రతిస్పర్ధ వ్యవస్థలో నిజం అనేది ప్రాసిక్యూషన్ డిఫెన్స్ తటస్థ న్యాయమూర్తి ముందు సమర్పించిన వాస్తవాల సంబంధిత వెర్షన్ల నుండి ఉద్భవించాలి. ప్రాసిక్యూషన్ సహేతుకమైన సందేహానికి మించి కేసును నిరూపించగలిగిందో లేదో చూడటానికి న్యాయమూర్తి అంపైర్ లాగా వ్యవహరిస్తారు. నిందితుడికి సంశయ లబ్ధిని చేకూరుస్తారు. తన తటస్థతను కొనసాగించాలనే ఆత్రుతలో ఉన్న న్యాయమూర్తి సత్యాన్ని కనుగొనడానికి ఎప్పుడూ ఎటువంటి చొరవ తీసుకోరు. దర్యాప్తులో లేదా కోర్టు ముందు సాక్ష్యాలను సమర్పించే విషయంలో చోటు చేసుకునే తప్పిదాలను ఆయన సరిదిద్దరు. ప్రతిస్పర్ధ న్యాయవ్యవస్థ సత్యాన్ని కనుగొన డానికి న్యాయమూర్తికి ఎలాంటి విధిని విధించనందున ఆయన నిష్క్రియాత్మక పాత్ర పోషిస్తారు' అని ఉంది. మలిమోత్ కమిటీ ప్రకారం, ప్రపంచంలో రెండు న్యాయవ్యవస్థలు ఉన్నాయి.

'ప్రపంచంలో రెండు ప్రధాన న్యాయవ్యవస్థలు ఉన్నాయి. విచారణ వ్యవస్థ నుండి అరువు తెచ్చుకున్న ప్రతిస్పర్ధ న్యాయవ్యవస్థలు ఉన్నాయి." ఈ ప్రతిస్పర్ధ వ్యవస్థను ఎలాంటి ఆనవాళ్లు లేకుండా తొలగించాలి. సవరణలు/ కొత్త చట్టాల ద్వారా ఎన్ని మరమ్మతులు చేసినా అది పనిచేయదు. దీనికి వలసవాదం నుంచి విముక్తి కల్పించడం మాత్రమే పరిష్కారం.

అందరికీ న్యాయం: మోడీ ప్రభుత్వంలో కీలక సంస్కరణలు

క్రిమినల్ లా ప్రక్షాళన

ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధికారియం (బీఎస్ఏ)లతో భర్తీ చేశారు.

దృష్టిని వలసవాద శిక్ష నుంచి పునరుద్ధరణ న్యాయం వైపు సారిస్తూ, భారతీయ విలువలను జోడిస్తూ సైబర్ నేరం వంటి ఆధునిక సవాళ్లను పరిష్కరించడానికి పెద్దపీట వేశారు.

టెక్నాలజీ, డిజిటైజేషన్

స్మార్ట్ షెడ్యూలింగ్, ఆటోమేటెడ్ డాక్యుమెంట్ ప్రాసెసింగ్, వర్చువల్ కోర్టుల కోసం ఏఐ, మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఓసీఆర్, ఎన్ఎల్‌పీలను అమలు చేయడం. సమన్లు జారీలో వేగం, విచారణలలో పారదర్శకత కోసం ఎలక్ట్రానిక్ ప్రక్రియలను (ఎన్ఎస్‌టీఈపీ) విస్తరించడం.

ఎం. సుందరరామిరెడ్డి

న్యాయవాది



భవితకు దారిదీపం

ఆర్ఎస్ఎస్‌తో నాకు దశాబ్దాల అనుబంధం ఉంది. 1988లో ముంబైలో నా ఆయుర్వేద టీచర్ డా. జీఎల్ వసిష్ఠ తాను చురుగ్గా పాలుపంచుకొంటున్న ఒక హిందూ సామాజిక సంస్థను నాకు పరిచయం చేశారు. ఉదయాన్నే నా సూట్ కేసు తెరిచి చూస్తే అందులో ఆశ్చర్యం కలిగించే రీతిలో ఖాకీ రంగు షార్ట్‌లు మాత్రమే ఉన్నాయి. ఆర్ఎస్ఎస్‌కు చెందినవారు ధరించేవి అవే అన్న సంగతి నాకు తెలియకుండానే ఒక షార్ట్‌ను తొడుక్కున్నాను. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ సమూహాన్ని కలిశాను. వారిలాంటి దుస్తులను ధరించి వచ్చిన నన్ను చూసి అక్కడ ఉన్న ప్రతీ ఒక్కరు విస్తుపోయారు. ఎలాంటి సందేహం లేదు. కర్మ అంటే ఇదేనేమో అని నాకు అనిపించింది.

నేను కొన్నేళ్ల పాటు శ్రీ అరబిందో, స్వామి వివేకానంద సాహిత్యాన్ని చదువుకున్నాను కాబట్టి సమాజంలో యోగ-వేదాంత విషయాలకు సంబంధించి ఆ మహానుభావాల అడుగుజాడల్లోనే ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతున్న వైనాన్ని గమనించాను. కాలం గడుస్తున్న కొద్దీ ఆర్ఎస్ఎస్ సాహిత్యాన్ని ఒంటపట్టించుకున్నాను. గురూజీ గోల్వాల్కర్ రచించిన బంచ్ ఆఫ్ థాట్స్ చదివాను. ఆ రచన భారత్ పట్ల విస్తృతమైన దృక్పథాన్ని అందించింది. శ్రీ అరబిందో తరహాలో స్ఫూర్తిని ఇచ్చింది. ఆర్ఎస్ఎస్‌పై భారీ జరుగుతున్న దుష్ప్రచారం నా దాకా రాకముందే అదృష్టవశాత్తు ఆర్ఎస్ఎస్‌తో పరిచయభాగ్యం కలిగింది. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా మీడియాలో వస్తున్న కథనాలను చదివినప్పుడు అవి మరీ నమ్మశక్యం కాని విధంగా ఉన్నాయి. ఆ క్రమంలో పురాతన చరిత్ర, ఆర్యుల చొరబాటుపై అపోహలు లాంటి అంశాలపై నేకు కూడా పుస్తకాలు రాయడం మొదలుపెట్టాను. కొద్దికాలానికే కేవలం ఆర్య సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన కారణానికే ఒక ప్రముఖ భారతీయ వారపత్రిక నన్ను ''పేరొందిన ఫాసిస్టు విలియం ఫ్రాలే'' అని సంబోధించింది. అమెరికాలో యోగ, వేదాంతం, నేచురల్ హీలింగ్, ఎకోలజి బోధించే నన్ను ఇలా సంబోధించడం నాకు వింతగా అనిపించింది. అతితక్కువ కాలంలోనే భారత్‌లో రాజకీయ వికృతులను అవగతం చేసుకోగలిగాను.

ఆ తర్వాతి కాలంలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనేక సమూహాలు, అనేక మంది నేతలతో పని చేశాను. మరీ ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ కేఎస్ సుదర్శన్‌తో నాకు అనేక సంవత్సరాలుగా అనుబంధం ఏర్పడింది. దేశమంతటా పర్యటించాను. అనేక ఆర్ఎస్ఎస్ సమూహాలను కలుసుకున్నాను. ఆ సమూహాల ఎదుట ప్రసంగాలు చేయగలిగాను. దీనికి తోడు, వీహెచ్‌పీతో ఇదే తరహా సంబంధాన్ని ఏర్పరుచుకున్నాను. ఇందులో ఆర్ఎస్ఎస్ గురించి నేను చెబుతున్న విషయాలు నా స్వానుభవం నుంచి వచ్చినవే. శతాబ్ద కాలంగా భారత జాతీయ ఆలోచన ధార, సమష్టి కార్యాచరణకు రూపకల్పన చేయడంలో అత్యంత ప్రభావితం చేసిన సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలిచింది. ఇక్కడ మరింత ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే ఆర్ఎస్ఎస్ రాజకీయ లేదా విద్యాసంబంధిత లేదా మీడియాకు చెందిన సంస్థ కాదు. అది నూటికి నూరు శాతం సేవాసంస్థ. భారత్ వారసత్వ సంపద పరిరక్షణలోనూ, భారతీయ సాంస్కృతిక విలువలను ప్రోత్సహించడంలోనూ, భారతీయ సమాజపు బలాన్ని నిలకడగా ఉంచడంలోనూ ఒక కీలకమైన ఉద్యమంగా ఆర్ఎస్ఎస్ వ్యవహరిస్తోంది. ఆర్ఎస్ఎస్ దేశంలో ప్రతీ ప్రాంతానికి, ప్రతీ వృత్తికి చెందిన ఆలోచనాపరులు, శ్రామికుల నుంచి పుట్టుకొచ్చింది. యావత్ భారతావనికి ప్రముఖంగా ప్రాతినిధ్యం వహిస్తోంది. దేశంలో క్షేత్ర స్థాయిలో అంటే గ్రామాల్లో రోజువారీ కార్యకలాపాలతో అక్కడివారితో సంబంధాలను కలిగి ఉన్నది. అక్కడేం జరుగుతున్నదీ తెలుసుకుంటున్నది.

వేలాది సంవత్సరాల భారతీయ సంప్రదాయాలను పుణికిపుచ్చుకున్న ధార్మిక విలువలు పునాదిగా ఆర్ఎస్ఎస్ వెలుగొందుతున్నది. భగవద్గీత సంప్రదాయానికి లోబడి ఒక ఆధ్యాత్మిక మార్గంలో సామాజిక సేవను ఒక కర్మయోగిలా చేసుకుంటు పోతున్నది. ఆర్ఎస్ఎస్ వేదాల కాలం నాటి గొప్ప నేతలు, సాధువులు, ఆలోచనాపరులు నుంచి స్వరాజ్య ఉద్యమంలో ఆధునిక గురువుల వరకు ఇలా గొప్ప గొప్ప వారందర్నీ అనుసరిస్తోంది. వారి జాతి, మతం, తెగ, కులం, ఆర్థికపరమైన, సాంస్కృతిక వరవైన నేపథ్యానికి అతీతంగా దేశంలో పౌరులందరి సంక్షేమాన్ని ఆర్ఎస్ఎస్ ఆకాంక్షిస్తోంది. ఏదేని ఒక భావజాలం లేదా సిద్ధాంతాన్ని ప్రజల్లోకి



తీసుకెళ్లడానికన్నా కూడా క్షేత్రస్థాయిలో ఇతరులకు సాయపడటానికే అధిక ప్రాధాన్యతను ఇస్తోంది. స్వీయ క్రమశిక్షణ, వ్యక్తి నిర్మాణం కేంద్రంగా కార్యాచరణ సాగిస్తోంది. నిస్వార్థమైన సేవను ప్రోత్సహిస్తోంది. ఇతరులను మార్చవద్దు. బదులుగా స్వీయ ఆకాంక్షలను తెలుసుకోవడంలో వారి సాయపడాలని కోరుతోంది.

గత శతాబ్దంలో జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుద్ధరణ దిశగా ఒక పిలుపునకు నిదర్శనంగా భారత స్వరాజ్య ఉద్యమం నిలిచింది. దురదృష్టవశాత్తూ, స్వరాజ్యం సిద్ధించిన తర్వాత దేశ రాజకీయాలు బ్రిటీషు వారి విభజించు, పాలించు వ్యూహాన్ని అమలు చేస్తున్నాయి. ఈ విపరీత ధోరణి జాతి ఐక్యతను పణంగా పెడుతూ, సమాజంలో ఒక వర్గాన్ని మరో వర్గంపైకి ఎగదోస్తూ, కులం,

ఆర్ఎస్ఎస్

మతం, ప్రాంతం ప్రాతిపదికగా ఓటు బ్యాంకులకు పురుడుపోసింది. ఈ కొరవడిన జాతీయ సమైక్యతకు ఏకీకృతమైన భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలు కారణం కాదు. భారత్ సహా యావత్ ప్రపంచంలో విఫలమైన పాశ్చాత్య సామ్యవాదము, మార్క్సిజములకు చెందిన వేర్పాటు దృక్పథాలు కారణమయ్యాయి. భారత్‌లో సోషలిస్టు, లెఫ్టిస్టు మూకలు ఆర్ఎస్ఎస్‌ను అదేపనిగా కించపరుస్తున్నాయి. అయితే ఆర్ఎస్ఎస్ భారతీయ దృక్కోణంతో నెహ్రూ సామ్యవాదం, దాని పాశ్చాత్య దృక్పథాన్ని అంతే ధీటుగా ఎదుర్కొంది. ఆర్ఎస్ఎస్ లేని పక్షంలో భారత్‌లో కమ్యూనిజాన్ని ఎదిరించే శక్తి ఉండేదికాదు. అప్పుడు చైనా, సోవియట్ యూనియన్‌లో జరిగినట్టుగా సాంస్కృతిక పతనంతో భారత్ సైతం కునారిల్లి ఉండేది.

భారతీయులందరికీ ఒక జాతీయ, సాంస్కృతిక ఐక్యతా శక్తిగా ఆర్ఎస్ఎస్ ఉంది. అది అనేక దశాబ్దాలుగా యావత్ దేశాన్ని జాగృతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నది. నానాటికి బలపడుతోంది. భారత్‌లో వచ్చే శతాబ్ద కాలానికి తగ్గట్టుగా తనను తాను కొత్తగా మార్చుకుంటూ, తన పరిధిని విస్తరించుకుంటూ ముందుకు సాగుతోంది. అది గతానికి నీడ ఏ మాత్రం కాదు. కానీ భవిష్యత్తుకు దారి చూపే దీపం. ఆర్ఎస్ఎస్ అటు లౌకిక స్థాయుల్లోనూ, ఇటు ఆధ్యాత్మిక స్థాయుల్లోనూ జాతీయ పురోగతి, అభివృద్ధితో కూడిన నవభారతానికి మార్గం సుగమం చేస్తోంది.

– డా. డేవిడ్ ఫ్రాలే, డైరెక్టర్, అమెరికన్ ఇనిస్టిట్యూట్ ఫర్ వేదిక్ స్టడీస్

చైతన్యపూరిత సమాజంలో ఆర్ఎస్ఎస్‌కే అగ్రతాంబూలం

సభికులందరికీ నమస్కారం

ఒక మెరుగైన భారత్‌ను నిర్మించడానికి కలిసికట్టుగా పనిచేయాలనే ఏకైక లక్ష్యంతో, విశ్వాసంతో మనం అంతా ఇక్కడ సమావేశమయ్యాం. మీలో అత్యధికులు మన ఈ విశ్వాసానికి వాస్తవరూపం కల్పించే దిశగా కష్టపడి పనిచేస్తున్నారని, యావత్ జీవితాన్ని అంకితం చేసారని తెలుసుకొని సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాను. ఈ కార్యక్రమంలో మాట్లాడటానికి నన్ను ఆహ్వానించడం నాకు అత్యంత గౌరవప్రదమైన విషయంగా భావిస్తున్నాను. ఇవాళ నేను ఇక్కడికి రావడం వెనుక ఒక ఉదంతాన్ని మీతో పంచుకుంటాను. వక్తగా ఆహ్వానించడం ద్వారా మోహన్ భాగవత్‌జీ నుంచి అనిర్వచనీయమైన గౌరవాన్ని పొందాను. అయితే ఈ కార్యక్రమంలో నేను పాల్గొనడంపై కొందరు వ్యక్తులు పెదర్థాలు తీశారు. ఈ సభను ఉద్దేశించి ప్రసంగించడం ద్వారా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని నేను శిరసావహిస్తున్నాననే తీరుగా నన్ను చూశారు.కొన్ని సలహాలను నాకు ఇచ్చారు. కానీ వాటిని నేను పాటించలేదు. అందుకు మొదటి కారణం నేను రాజకీయ నాయకుడ్ని కాదు. అయితే నా దేశం బాగోగుల పట్ల ఎంతో శ్రద్ధాసక్తులు ఉన్నవాడిని. కనుక దేశానికి చేయాల్సిన వాటి గురించి సభికులను ఉద్దేశించి ప్రసంగించడంలో నాకెలాంటి తప్పిదం కనిపించలేదు. అలాగే ఒక సభను ఉద్దేశించి ప్రసంగించినంత మాత్రాన సభా నిర్వాహకుల అభిప్రాయాలకు బద్ధులైనట్టుగా భావించాల్సిన పనిలేదు. ఇక రెండవది మీరంతా మన దేశం పురోగతి కోసం ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారనే సంగతి నాతో పాటుగా నా సహచరుల్లో చాలా మందికి తెలుసు. అందుకనే మీలాంటి వారితో మాట్లాడే ఈ అవకాశాన్ని నేను వదులుకోదలుచుకోలేదు. మూడవది మరీ ముఖ్యమైన కారణంగా నేను చెప్పదలుచుకున్నది మోహన్‌జీని కలుసుకున్న తర్వాత నేను అవగతం చేసుకున్న విషయం. దేశమంతటా మీలాంటి వారు చాలా మంది ఉన్నారని నాకు తెలిసివచ్చింది. దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి, యావత్ జీవితాన్ని అదే పనికి అంకితం చేసిన మీరు నిజంగా అభినందనీయులు. మెరుగైన భారత్ కోసం పనిచేస్తున్నవారందరూ చేతులు కలిపే ప్రయత్నం చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఆలోచనలు, సిద్ధాంతాలు, భావాలు భిన్నమైనవి అయినప్పటికీ చర్చలతో, సంప్రదింపులతో వాటిని ఒకే గాటన కట్టవచ్చు. అందుకనే పెద్ద సంఖ్యలో గుమిగూడిన మీ అందరి ముంగిట నేడు నేను ఉన్నాను. మెరుగైన భారత్ గురించి మాట్లాడాల్సి వస్తే మన రాజ్యాంగం ప్రతిపాదించిన భారత్ నా కనుల ఎదుట ఆవిష్కృతమవుతుంది. అది సమానత్వాన్ని, మానవత్వాన్ని, సుస్థిరతను ప్రదర్శిస్తుంది. అలాంటి ఒక భారత్ ఆర్థికంగా బలంగా ఉండటమే కాకుండా తన పౌరులందరికీ ఆవాసాన్ని, పౌష్టికాహారాన్ని, కనీస వైద్యం, విద్యను అందించగలుగుతుంది. అదే సమయంలో అలాంటి ఒక భారత్ విశాల హృదయాన్ని కలిగి ఉంటుంది. మానవులు, ప్రకృతి సహా సర్వ జీవులను ఎంతో జాగ్రత్తగా, ప్రేమగా చూసుకుంటుంది. మనకు ఒక గొప్ప దేశం కావాలంటే, మన రాజ్యాంగం దృక్కోణాన్ని సాకారం చేయాలనుకుంటే మనమంతా అనేక విధాలుగా, బహుళ రంగాల్లో పనిచేయాల్సిన అవసరం ఉంది.

నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఒక గొప్పదైన సామాజిక ప్రయోజనం కోసం ఎంతో గొప్ప పని చేస్తున్న అనేక మంది మంచి వ్యక్తులను ఉద్దేశించి ప్రసంగించడం అత్యంత గౌరవప్రదమైన విషయంగా భావిస్తున్నాను. మీరంతా ఒక చైతన్యవంతమైన పౌరసమాజంలో ఒక కీలకమైన భాగంగా ఏర్పడ్డారు. ఇలాంటి ఒక ఏర్పాటు ఏదేనీ ఒక గొప్ప దేశానికి అత్యంత అవసరమైనది. మన దేశం జాగృతమవుతుందని ఆశిద్దాం. మన రాజ్యాంగం ప్రతిపాదించిన గొప్పదైన భారత్‌ను సాకారం చేసే దిశగా మనమంతా కలిసికట్టుగా పనిచేద్దాం.

ధన్యవాదాలు.. జైహింద్..!

(ఏప్రిల్ 5, 2015న న్యూఢిల్లీలో రాష్ట్రీయ సేవా సంఘమం వద్ద చేసిన ప్రసంగం)

– అజీమ్ ప్రేమ్‌జీ, విప్రో మాజీ ఛైర్మన్

కథ

వారు ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న యువకులు.

ఆర్థికంగా ఏ సమస్యా లేని వాళ్లు. ఉరకలెత్తు తున్న ఉత్సాహంతో ఉప్పొంగుతున్న వాళ్లు. కిక్ కోసం వెతుకుతున్న వాళ్లు. సిగరెట్లు, బీర్లు, డ్రింక్‌లు అన్నీ ప్రయత్నించి చూశారు. దేనిలోనూ వాళ్లకు కోరుకున్న కిక్ దొరక లేదు. బైక్ రేసింగ్, కార్ రేసింగ్ చేసి పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్న వాళ్లు. అది కూడా వాళ్లకు తృప్తిని ఇవ్వలేదు. దగ్గర్లో ఒక పర్వతం ఉందనీ అది ఎక్కటం చాలా కిక్ ఇస్తుందనీ ఎవరో చెప్పారు. వచ్చే ఆదివారం అది కూడా చేసి చూద్దా మనుకున్నారు వాళ్లు.

* * *

ఆ అమ్మాయి వయసు రెండేళ్లకు కొద్దిగా ఉండవచ్చు. కానీ ఆ వయసు పిల్లలతో పోలిస్తే బలహీనంగా ఉంది. శరీరం మీద ఒక పొట్టి గౌను తప్ప ఇంకేమీ లేదు. కాళ్లు, చేతులు ఎండుకు పోయిన సన్నటి పుల్లల్లాగా కనిపిస్తు న్నాయి. వాటి మీద మట్టిమరకలు ఉన్నాయి. జుట్టు తైల సంస్కారం లేక రేగి పోయి ఉంది. ముక్కు నుంచి కారిన చీమిడి చార అలానే ఉంది.

అయినా ఆ అమ్మాయిలో ఎక్కడో ఆకర్షించే గుణం ఉంది. అది ఆ పిల్ల కళ్ల వలన. ఆ కళ్లు చురుకు తనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తనకు ఏదీ ఇవ్వని లోకానికి కూడా ఆనందాన్ని పంచటానికి వచ్చినట్లు ఆహ్లాదంగా ఉన్నాయి.

తన గుడిసె నుండి బయటకు వచ్చిన ఆ అమ్మాయిని ఆకర్షిస్తూ రంగు రంగుల ప్లాస్టిక్ కాగితం ఒకటి ఎగురుతూ వచ్చి అక్కడ పడింది. దాన్ని అందుకోవటానికి ముందుకు నడిచింది తను. అయితే ఆ కాగితం ఈ పిల్లను ఊరిస్తూ ఇంకొంత దూరం గాలికి కొట్టుకు పోయి ఆగింది. అలా ఆ కాగితపు ఆకర్షణలో పడిన అమ్మాయి కింద ఏముందో చూసుకోవటం లేదు. అడుగు తీసి అడుగు వేస్తూనే ఉంది.

హఠాత్తుగా ఆ అమ్మాయి కాలు కింద భూమి తగలలేదు. ఏమయిందో అర్థమయ్యేలోపు ఒక సన్నటి సొరంగం నుండి భూమిలోకి జారిపోయింది.

"అమ్మా..." అని ఆ పసిప్రాణం పెట్టిన కేక గాలిలో కలిసి పోయింది.

* * *

ఆ నలుగురు యువకులు పరవళ్లు తొక్కే వరద ప్రవాహంలా ఉరకలు వేస్తున్నారు.

అప్పటివరకు నడుపుకు వచ్చిన తమ బైకులు దిగి ఎదురుగా ఎత్తుగా కనిపిస్తున్న పర్వతం వైపు చూశారు. మబ్బులను తాకుతున్నట్లు ఉంది పర్వత శిఖరం. కొండ ఎక్కటానికి అనువయిన ట్రెక్కింగ్ దుస్తులు, షూస్ ధరించారు. బైకులు పక్కన పెట్టి ఆలస్యం చేయకుండా కొండ ఎక్కటం మొదలు పెట్టారు.

వారి పేర్లు రాజేష్, మురారి, మహేష్, రాము. తాము చదువుతున్న కాలేజీకి దాదాపు వంద కిలోమీటర్ల దూరంలో, అడవి మధ్యలో ఉంది ఈ ఎత్తయిన పర్వతం. దాన్ని ఎక్కటానికని బయలుదేరి, అనుకున్న సమయానికంటే ఆలస్యంగా అక్కడకు చేరుకున్నారు.

ఆ కొండదాకా చేరుకోవటానికి కాలినడక దారి మాత్రమే ఉంది. దాని మీదే తమ బైకులను అతి కష్టం మీద నడుపుకుంటూ వచ్చారు. నాగరికతకి దూరంగా ఉన్న ఆ ప్రాంతం, కాలుష్యం లేని వాతా వరణంతో, చుట్టూ పచ్చటి ప్రకృతితో ఆహ్లాదంగా ఉంది.

ప్రస్తుతం వారు వంద మీటర్ల ఎత్తు ఎక్కి ఉంటారేమో. కొద్దిగా రెస్ట్ తీసుకోవటానికి ఆగారు. అందరి భుజాలకు బ్యాక్ పాక్‌లు ఉన్నాయి. వాటిలో బిస్కెట్లు, కూల్ డ్రింకులు ఉన్నాయి. ఒక బిస్కెట్ ప్యాకెట్ ఓపెన్ చేసి నోట్లో వేసుకున్నాడు మహేష్?.

ఒక సిగరెట్? వెలిగించాడు మురారి.

ఇంతలో దూరంగా ఏదో కలకలం వినిపిం చింది. మనుషుల అరుపులు గాలివాలున లీలగా వినిపిస్తున్నాయి. అందరూ అటు చూశారు.

కొండకి ఒక పక్కన చిన్న ఊరు ఉంది.



ఊరంటే మరీ పెద్దదేమీ కాదు. వంద గుడిసెలు, ఇరవై పెంకుటళ్లు, రెండు మూడు డాబాలు న్నాయి.

అక్కడి జనం అంతా పెద్దపెద్దగా అరుస్తూ ఆందోళన పడుతున్నారు. కొంత మంది ఏడుస్తున్నారు. అందరు ఒక చోట గుమికూడి దేన్నో ఆత్రుతగా చూస్తున్నారు.

"వాళ్లు ఏదో ఆపదలో ఉన్నట్లున్నారు." అన్నాడు రాము. అతను తక్కువ మాట్లాడతాడు. కానీ, ఒక నిర్ణయం తీసుకుంటే... దానిని ఆచరించే వరకు వెను తిరిగి చూడడు. రాను రాను ఏడుపులు ఎక్కువవు తుంటే, "పదండి అదేమిటో చూద్దాం..." అన్నాడు అతను.

"అక్కడకు వెళ్లి మనం చేయగలిగింది ఏముం టుంది? అసలే ఆలస్యం అయిందని బాధపడు తుంటే..." అన్నాడు రాజేష్?.

"ఈ కొండ ఇప్పుడు ఎక్కక పోయినా కొంప మునగదు. అక్కడ వారు ఎంత అపాయంలో లేకపోతే ఇక్కడకు వినపడే అంత ఆక్రందనలు చేస్తారు? తోటిమనిషి బాధలో ఉంటే ఏమీ పట్టనట్లు ఎలా ఉ ండిపోతాం...?" అంటూ వేగంగా కిందకి దిగటం మొదలు పెట్టాడు రాము.

ఇక అతను ఎవరు చెప్పినా వినడు అని మిగిలిన

పుట్టగంటి గోపీకృష్ణ

పడతారో నలుగురు స్నేహితులకు అర్థం కాలేదు.

"పిల్లకి రెండేళ్లు కూడా లేవు బాబూ. ఏమీ తినేది కాదు. బక్కగా ఉంటుంది. అందుకే ఇందులో పడి పోయింది..." పిల్ల తల్లి ఏడుపుల మధ్యే వారి అనుమానం తీర్చింది.

"మీరంతా ఇలా ఏడుస్తుంటే లోపల పిల్ల ఎంత భయపడి పోతుందో ఆలోచించారా? అందరూ ముగ్గురికి తెలుసు. ఇష్టం లేకపోయినా వారు కూడా అతన్ని అనుసరించారు.

వారు గూడెం చేరుకుని గుమికూడిన జనాల మధ్యకు వెళ్లి చూసేసరికి ఎవరూ చెప్పకుండానే అక్కడ జరిగిందేమిటో అర్థమయింది. ఏవరో పిల్ల బోరు బావిలో పడింది. ఆరంగుళాల వెడల్పు ఉన్న బోరు అది. అంత చిన్న రంధ్రంలో పిల్లలయినా ఎలా ఏడుపులు ఆపండి..." కమాండింగ్‌గా అన్నాడు రాము. అతని మాటలను వెంటనే పాటించారు వారు. అందరూ నిశ్శబ్దం పాటించటంతో, బోరుబావిలోని పిల్ల ఏడుపు వినిపిస్తోంది.

"పోలీసులకి, ఫైర్ డిపార్ట్‌మెంటు వాళ్లకి ఫోన్ చేశారా?" అడిగాడు రాము.

అడ్డంగా తల ఊపారు వాళ్లు.

"వాళ్ల ఫోన్ నంబర్ తెలుసా?"

దానికీ మౌనమే వారి నుండి సమాధానం.

"రాజేష్?! ఆ నంబర్లు కనుక్కుని వారికి ఇన్ఫార్మ్ చెయ్యి..." అని అతనికి చెప్పి తన బ్యాక్ ప్యాక్ నుండి టార్చ్ లైటు తీసి బోరుబావిలోకి వేసి చూశాడు. ఎక్కడో లోపల పిల్ల తల కనిపించీ కనిపించనట్లు కనిపిస్తోంది.

'అమ్మయ్య! పిల్ల నిలువుగానే ఉంది...' అనుకున్నాడు రాము. ఊపిరి తీసుకోవటానికి ప్రస్తుతానికి పిల్ల ఇబ్బంది పడుతున్నట్లు లేదు. కానీ... కాసేపటి తరువాత అంత లోతులో ఆక్సిజన్ అయిపోవచ్చు.

వారి దగ్గర ఒక తాడు తీసుకుని దాని చివర ఒక రాతిని కట్టి బోరు బావిలోకి దించాడు రాము. దాదాపు అది లోపల ఉన్న అమ్మాయి తలకి తగిలిందని నిశ్చయించుకున్న తరువాత పైకి లాగి తాడు పొడవు కొలిస్తే.. ఆ అమ్మాయి పాతిక అడుగుల లోతున ఉందని తేలింది.

"ఒక రకంగా అదృష్టమే. మరీ ఎక్కువ లోతులో పడలేదు. ఆక్సిజన్ అందిస్తుంటే ఇప్పటికిప్పుడు ప్రాణానికి ప్రమాదం ఉండదు..." అనుకున్న రాము, "దగ్గర్లో ఎవరయినా డాక్టరు కానీ హాస్పిటల్? కానీ ఉన్నారా? ఆక్సిజన్ సిలిండర్? కావాలి..." అడిగాడు ఊర్లో వారితో.

"దగ్గర్లో అంటే... రాఘవపురంలో ఉంటాడు" చెప్పాడు ఒకడు.

"మహేష్! నువు బైకు మీద వీరిలో ఒకరిని ఎక్కించుకుని వెళ్లు. అర్జంటుగా ఒక ఆక్సిజన్ సిలిండర్ తీసుకుని రా... బోరు బావిలోకి ఆక్సిజన్ పంపటానికి వీలుగా ముప్పై అడుగుల ట్యూబ్ కూడా కావాలి..." అన్నాడు రాము.

మహేష్! ఊరిలో ఒక వ్యక్తిని వెనుక కూర్చో పెట్టుకుని తన బైకును రాఘవపురం వైపు దూకించాడు.

ఇంతలో రాజేష్ వచ్చి, "అందరికీ ఫోన్ చేసి చెప్పాను. ఇక్కడికి రావటానికి రోడ్డు మార్గం లేదు కాబట్టి, వారు వచ్చేటప్పటికి ఏ సమయం అవుతుందో ఎవరూ చెప్పలేమంటున్నారు..." అన్నాడు.

అప్పటిదాకా ఫోన్ చూస్తూ కూర్చున్న మురారి, "ఇలా బోరుబావిలో పడిన పిల్లలను బయటకు తీయాలంటే... ఆ బావికి సమాంతరంగా మరో బావి తవ్వి, రెండు బావుల మధ్య సొరంగం ఏర్పాటు చేస్తే పిల్లను బయటకు తీసుకు రావచ్చు..." నెట్‌లో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని చెప్పాడు.

"అవును. అదొక్కటే మార్గం. కానీ ఈ దుర్గమ మైన ప్రదేశానికి ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికి

చేరుకుంటుందో? అప్పటిదాకా మనం ఖాళీగా ఎందుకు కూర్చోవాలి? మనమే మరో బావిని సమాంతరంగా తవ్వుదాం...” అన్నాడు రాము.

“చేతుల్తో తవ్వాలంటే రోజులు పడుతుంది. జేసీబీ ఉంటే పని సులువుగా అవుతుంది అన్నాడు మురారి. తరువాత ఊర్లో వాళ్లని చూస్తూ, “ఇక్కడ దగ్గర్లో ఎక్కడయినా జేసీబీ ఉందా?” అని అడిగి అదేమిటో కూడా వారికి తనే వివరం చాడు.

“కొండ కాడ బోలెడు ఉన్నాయి సార్? వానాకాలం నదిలో నీళ్లు పారుతున్నపుడు పడవల మీద తెచ్చి అక్కడ పెట్టాడు కాంట్రాక్టర్ ఏదో డ్యామ్ కట్టటానికి చెట్లు కొట్టి నేల చదును చేస్తున్నారు...” చెప్పాడు ఒకతను ఉత్సాహంగా.

“అయితే ఒకటి తెద్దాం పదండి...”

“కానీ ఇప్పుడు అక్కడ ఎవరూ లేరు సారూ. వాళ్లని అన్నలు తన్ని తరిమి కొట్టారు...”

“జేసీబీ అయితే ఉంటుంది కదా...” అంటూ తవ్వటానికి మార్క్ చేశారు.

మురారి ఉత్సాహంగా మరోసారి జేసీబీ ఎక్కాడు. ఒక అరగంటలో అతను ఎక్సపర్ట్ అయి పోయాడు. ఇప్పుడు అతని చేతిలో ఆ యంత్రం చకచకా కదులు తోంది. భూమిని తవ్వి మట్టిని పక్కన పోస్తోంది.

బావిలో పడిన పిల్ల ఏడుపులు ఇప్పుడు ఆగిపో యాయి. బహుశా నీరసం వచ్చి ఉంటుంది. తల్లి తండ్రులు అప్పుడప్పుడూ, “లచ్చీ! వినిపిస్తుందా?” అంటుంటే, “ఊ...” అని సమాధానం మాత్రం ఇస్తోంది.

ఇంతలో పొద్దుపోతుండటం గమనించిన రాము, “రాజేష్! చీకట్లో పని సాగదు. ఫ్లడ్ లైట్లు కావాలి...” అన్నాడు.

“సైటు దగ్గర లైట్లు ఉన్నాయని మురారి చెప్పాడు. వాటిని ఇక్కడకు తెచ్చి ఊరిలోని కరంటు తీగలకు కనెక్ట్ చేస్తాను...” అంటూ బయలుదేరాడు రాజేష్.

“ఇప్పుడు అసలు పరీక్ష. ఈ బావి నుండి ఆ బావికి అడ్డుగా అయిదు అడుగుల దూరం సొరంగం తవ్వాలి. జాగ్రత్తగా తవ్వాలి. మట్టిపెళ్లలు విరిగి పడే అవకాశం ఉంటుంది...” అంటూ తను ముందుకు వచ్చాడు రాము. తన నడుముకు ఒక తాడు కట్టుకుని దానిని రాజేష్‌కి ఇచ్చాడు. చిన్న పారతో రెండు బోరుబావులను కలుపుతూ సొరంగం తవ్వటం మొదలు పెట్టాడు. కొద్దిగా దూరం తవ్వాడో లేదో మట్టి పెళ్లలు విరిగి అతని మీద పడ్డాయి. అతను నడుముకు తాడు కట్టుకుని ఉండటంతో రాజేష్ మట్టి కింద నుండి రామును వెనక్కి లాగాడు.

మురారి ముందుకు దారి తీశాడు.

మరోగంట తరువాత మహేష్ బైకు మీద ఒక ఆక్సిజన్ సిలెండర్ తీసుకు వచ్చాడు. దానికి గొట్టాన్ని బిగించి బోరు రంధ్రం నుండి లోపలకు వేలాడ తీశారు. అది దాదాపు లోపల ఉన్న పిల్ల దగ్గరకు వెళ్లింది అనుకున్న తరువాత నాబ్ తిప్పి ఆక్సిజన్ లోపలకు వదలటం మొదలు పెట్టారు.

“ఇంకో రెండు మూడు సిలిండర్లు వెనుక వస్తున్నాయి...” చెప్పాడు మహేష్?.

ఇంతలో దుమ్ము రేపుతూ జేసీబీ వచ్చింది. బోరుబావి దాకా నడుపుకుంటూ వచ్చిన మురారి ఎగిరి కిందకు దూకాడు. “అక్కడ సైటు దగ్గర ఒక గదిలో డీజిల్ డబ్బాలు ఉన్నాయి. తాళం పగులగొట్టి అవి కూడా తెచ్చాం...” గర్వంగా డీజిల్ డబ్బాలు చూపిస్తూ చెప్పాడు.

నిజమే డీజిల్ లేకపోతే జేసీబీ ఉన్నా ఉపయోగం ఏమి ఉంది?

ఇక మిగిలింది సమాంతరంగా తవ్వాల్సిన బోరుబావి పని. నాలుగు రకాల ఇంజినీరింగ్ చదివుతున్న నలుగురు స్నేహితులు కలిసి బోరుబావికి అయిదు అడుగుల దూరంలో మరో బావిని

“జాగ్రత్తగా చేయగలవు కదా...” అంటున్న రాముకు బొటన వేలు ఎత్తి చూపించి వెళ్ళిపోయాడు రాజేష్.

గంట మీద గంట గడుస్తోంది. మురారి చేతిలో ఎక్సవేటర్ పెంపుడు కుక్కలా మాట వింటోంది. పక్కన కుప్పలా పడుతున్న మట్టికొండ గుట్టలా తయారవుతోంది.

ఇంతలో మళ్లీ పిల్ల తల్లితండ్రులు ఘొల్లుమన్నారు.

“ఏమయింది?” అని అడిగిన మహేష్‌తో, “లోపల పిల్ల పలకటం లేదు బాబూ...” అంటూ మరింత పెద్దగా ఏడవటం మొదలు పెట్టారు.

“ఆ అమ్మాయి నిద్రపోయి ఉండవచ్చు. మీరు ఏడవకండి...” అని చెప్పినా వారు వినటం లేదు.

ఇదంతా చూసిన మహేష్‌కి ఒక ఆలోచన వచ్చింది. తమ దగ్గర ఉన్న ఒక మొబైల్‌తో ఇంకో మొబైల్‌కి కాల్‌చేసి, కనెక్ట్ అయిన తరువాత ఒక మొబైల్‌ని తాడుకట్టి బోరుబావిలోకి దింపాడు. అది పిల్ల దగ్గంగా వెళ్లడంతో పిల్ల తీస్తున్న ఊపిరి ఇప్పుడు ఇంకొక మొబైల్‌లో స్పష్టంగా వినిపిస్తోంది.

“ఇదిగో! ఏడవకండి. ఇది వింటూ ఉండండి. మీ పిల్ల ఊపిరి తీస్తూనే ఉంది...” అంటూ రెండో మొబైల్ వారికి ఇచ్చాడు.

ఇంతలో పొద్దు పోయింది.

ఈలోపు రాజేష్ ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు చీకటిని ఆ దరిదాపుల్లోకి రాకుండా పారదోలాయి.

మరి కొంతసేపటికి ఆక్సిజన్ సిలెండర్ అయి పోవటంతో మరో సిలెండర్ బిగించారు.

బావికి సమాంతరంగా దాదాపు ఇరవై అడుగుల తవ్విన తరువాత మొదటి అవాంతరం ఏర్పడింది. “ఇక జేసీబీ ఇంత కంటే లోతు తవ్వ లేదు...” అంటూ చెప్పాడు మురారి.

ఈలోపు మహేష్ జరుగుతున్న తతంగాన్నంతా ఫేస్‌బుక్‌లోకి అప్‌లోడ్? చేసి లైవ్ ఇస్తున్న సంగతి ఎవరూ గమనించలేదు.

ఒక పసిపిల్ల కోసం నలుగురు యువకులు పోరాడుతుంటే, ప్రభుత్వ యంత్రాంగం నిద్ర పోతుందా? అన్న విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తాయి. దానితో ప్రభుత్వ అధికారులు కూడా సంఘటనా స్థలానికి బయలుదేరక తప్పలేదు.

“ఆ అమ్మాయి ఇంకా అయిదడుగుల లోతులో ఉంది. మనం కనీసం ఏడెనిమిది అడుగులు ఇంకా తవ్వాలి. అందరం కలిస్తే అది పెద్ద పని కాదు...” అన్నాడు రాము.

“మీరు మాకోసం ఇంత చేస్తున్నారు. ఈ పని మేము చెయ్యలేమా?” అంటూ ఊర్లో అందరూ పలుగూ, పారా తీసుకుని ముందుకు వచ్చారు. కొంత మంది తవ్వుతుంటే, కొంత మంది మట్టి ఎత్తి పోస్తుంటే అర్ధరాత్రికి అనుకున్న లోతుకు చేరుకున్నారు.

ఒక సీసాలో పాలు పోసి తాడు సాయంతో దానిని సొరంగంలోకి పంపారు. కానీ అది పసిపాప వరకు చేరిందో, చేరినా ఆ పాప తాగగలిగిందో లేదో తెలిసే అవకాశం లేదు.

నలుగురు స్నేహితులు పూర్తిగా అలసి పోయారు. అయినా ఎవరూ పని ఆపలేదు. పసిపిల్లని ప్రాణాలతో బయటకు తీసుకు వచ్చేవరకు విశ్రమించ కూడదని తమకు తాము శపథం చేసుకున్నారు.

రాత్రి ఎంత సమయం అయిందో ఎవరూ చూసుకోవటం లేదు. ఊరిలో ఒక్కరు కూడా నిద్ర పోలేదు. అందరి లక్ష్యం ఒక్కటే... పసిదాన్ని బయటకు తియ్యాలి.

“ఇప్పుడు అసలు పరీక్ష. ఈ బావి నుండి ఆ బావికి అడ్డుగా అయిదు అడుగుల దూరం సొరంగం తవ్వాలి. జాగ్రత్తగా తవ్వాలి. మట్టిపెళ్లలు విరిగి పడే అవకాశం ఉంటుంది...” అంటూ తను ముందుకు వచ్చాడు రాము. తన నడుముకు ఒక తాడు కట్టుకుని దానిని రాజేష్‌కి ఇచ్చాడు. చిన్న పారతో రెండు బోరుబావులను కలుపుతూ సొరంగం తవ్వటం మొదలు పెట్టాడు. కొద్దిగా దూరం తవ్వాడో లేదో మట్టి పెళ్లలు విరిగి అతని మీద పడ్డాయి. అతను నడుముకు తాడు కట్టుకుని ఉండటంతో

రాజేష్ మట్టి కింద నుండి రామును వెనక్కి లాగాడు.

"ఇక్కడ మట్టి మెత్తగా ఉంది. సొరంగం నిలబడటం కష్టం..." అన్నాడు మురారి అందరూ తేరుకున్న తరువాత.

ఇంతలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అక్కడకు వచ్చారు. నలుగురు యువకులు ఏ సహాయం లేకుండా ఎంత పని చేశారో చూసి నోరు వెళ్లబెట్టారు.

అప్పుడు మహేష్ మరో ఆలోచనతో ముందుకు వచ్చాడు. "మట్టి పెళ్లలు విరిగి పడకుండా ఉండాలంటే, సీలింగ్ సపోర్ట్ ఉండాలి. కానీ మనకు ఉన్న అతి తక్కువ సమయంలో అది వీలుకాదు. మన దగ్గర ఖాళీ అయిన డీజిల్ పీపాలు ఉన్నాయి. సొరంగాన్ని డీజిల్ పీపా సైజులో తవ్వాలి. ఏర్పడిన రంధ్రంలో పీపా పెట్టాలి. అప్పుడు పైనుంచి మట్టిపెళ్లలు కింద పడవు. మనిషి పీపాలో నుండి దూరి మరింత సొరంగం తవ్వాలి. ఒక దాని వెనుక ఒకటిగా మూడు పీపాలు పెడితే అయిదడుగుల దూరం కవరవుతుంది..." అని చెప్పాడు.

అతను చెప్పిన విధంగా తవ్వుతూ పోయాడు రాము. మొదటి పీపా వరకు పెద్ద కష్టం కాలేదు. కానీ, తరువాత పీపాలో దూరి తవ్వాలంటే నరకం కనిపించింది. నడుము పట్టుకు పోతోంది. అతను ఒక అరగంట తవ్విన తరువాత మురారి బలవంతంగా రామును బయటకు లాగి తను తవ్వే పనిలో పడ్డాడు.

బోరులో ఉన్న పసిపాప ఊపిరి తీస్తుందో, లేదో తెలియటానికి లోపలకు పంపిన మొబైల్ చార్జ్ అయిపోవటంతో పనిచేయటం మానివేసింది. ఈలోపు ప్రభుత్వ అధికారులతో అక్కడకు చేరుకున్న డాక్టర్ ఎలక్ట్రానిక్ స్టెతస్కోప్ తెచ్చాడు. దాని సాయంతో దాదాపు ముప్ఫై అడుగుల దూరంలో ఉన్న శబ్దాలను కూడా వినవచ్చు. దానిని బోరు బావిలోకి పంపి పసిపాప ఇంకా బతికే ఉందని నిర్ధారణ చేసుకున్నారు.

ఆ మాట ఇచ్చిన ఉత్సాహం వారిలో ఆవిరయిన శక్తిని మళ్లీ సమకూర్చింది.

మరో రెండు గంటలు అందరు వంతులు వారీగా కష్టపడ్డ తరువాత వారు తవ్వుతున్న మార్గాన్ని బోరుబావికి కనక్ట్ చేయగలిగారు. ఇక మిగిలిన ఆఖరి అంకం పూర్తి చేయటానికి రాము సొరంగంలోకి వెళ్లాడు. బోరుబావి రంధ్రం నుండి జాగ్రత్తగా చెయ్యి పైకిపెట్టి పసిపిల్ల కోసం తడిమాడు. చేతి చివర్లకు మెత్తగా తగిలింది. అది కాలు అని అర్థమైంది. దాన్ని పట్టుకుని కొద్దిగా కిందకు లాగాడు. పసిపిల్ల రాలేదు. గట్టిగా లాగుదామంటే పాపకు ఎక్కడ గాయాలు అవుతాయో అన్న భయం.

పై నుండి 'ఏమయింది, ఏమయింది?' అన్న అరుపులు వినిపిస్తున్నాయి.

వారికి సమాధానం చెప్పకుండా కొద్దిగా అటుఇటూ కదిలించాడు. ఒక కోణంలో కదిలినపుడు పసిపిల్ల ఒక్కసారిగా కిందకు జారి అతని చేతుల్లో పడింది.

వెంటనే ఆమెను వెనక్కి తీసుకు వచ్చాడు. పాతిక అడుగుల గోతిలో నుంచి ఆ పాపను ప్లాస్టిక్ బకెట్‌లో కూర్చోపెట్టి పైకి లాక్కున్నారు.

పైన ఉన్న డాక్టర్ ఆ పాపను పరీక్షించి, "బ్రతికే ఉంది..." అన్నాడు. ఆ అమ్మాయిని అప్పటికప్పుడు రాఘవపురం తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాము గోతి నుండి బయటకు వచ్చేటప్పటికి దాదాపు స్పృహ కోల్పోయే పరిస్థితిలో ఉన్నాడు. అతన్ని ఏదో ఒక గుడిసెలోకి తీసుకు వెళ్లారు. అతని ముగ్గురు మిత్రులు కూడా పూర్తిగా అలసిపోయి ఉన్నారు. ఊరి జనాలు చూపించిన స్థలంలో పడుకున్నారు. ఇలా పడుకున్నారో లేదో అలా నిద్రపోయారు. ఎన్ని గంటల తరువాత మెలకువ వచ్చిందో తెలియదు.

''అయ్యా! మీ వలన నా కూతురు బ్రతికిందయ్యా..." అంటున్నారు పసిపిల్ల తల్లి, తండ్రి.

ఆ వార్త విన్న వారి అలసట ఉప్పున ఊదినట్లు ఎగిరి పోయింది.

"ఇప్పటివరకు నిజమయిన కిక్ కోసం ఎదురు చూశాం. మరో ప్రాణిని కాపాడటంలో ఉన్న ఆనందం ముందు ఏ కిక్ అయినా బలాదూరే..." అనుకున్నారు వారు ఒకరితో ఒకరు. ★

జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

జాగృతి

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నెమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.
3. మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.
4. Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.
5. Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.
6. Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలో మీకు కాల్ చేస్తాము.
7. మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

– మేనేజర్

భాగం-23

మార్క్సిజం-శ్రీరామరాజ్యం



ఆధునికుల విచారధార

ప్రాచీన కాలం నుంచి రాజనీతి శాస్త్రం ఏ విధంగా మెరుగులు దిద్దుకుంటూ వచ్చిందో... కరపాత్రీస్వామి వివరించారు. ఇటుపైన ఆధునిక కాలంలో అంటే 16, 17, 18 శతాబ్దాలలో రాజనీతిశాస్త్రంలో వచ్చిన కొత్త సిద్ధాంతాలను మనకు పరిచయం చేస్తున్నారు.

ప్రజలందరూ కలిసి చేసుకున్న పరస్పర ఒప్పందం కారణంగా... తమను పాలించేందుకు తగిన అధికారాన్ని ప్రతిజ్ఞా పూర్వకంగా ఒక వ్యక్తికి అప్పగించారు. దీనినే సోషల్ కాంటాక్ట్ థియరీ అని పిలుస్తారు. సామంతులకు – రైతులకు, రాజులకు – సమ్రాట్టుకు మధ్యనున్న ఇలాంటి సంబంధాలన్నీ పరస్పర ఒడంబడికపై ఆధారపడి జరుగుతాయి. రాజులు తన సచ్చరిత్రను నిలుపుకుంటాననీ, న్యాయ పరాయణతను కొనసాగిస్తానని సామంతులు ఇంకా ప్రజల సమక్షంలో శపథం చేస్తాడు. ఈ పద్ధతి ఇప్పటికీ ప్రజాస్వామ్యంలో కొనసాగుతోంది.

13వ శతాబ్దానికి చెందిన ఎక్వానస్ ఇలా చెప్పాడు... 'రాజ్యం పుట్టుక, అధికారం, పాలన, నిర్వహణ అనేవి ఒడంబడికల ద్వారా... లేదంటే ప్రజలకు, రాజుకు మధ్య అనుబంధాలపై ఆధారపడి ఉంటాయి. తన మొట్టమొదటి అనుబంధం చేతనే ఈశ్వరుడు రాజసత్తను, రాజ్యాన్ని స్థాపించాడు. రెండో అనుబంధం వల్ల ప్రజలు రాజ్యవిధాన స్వరూపాన్ని నిర్ధారించారు. మూడో అనుబంధం కారణంగా రాజులు తమ సత్త కోసం ప్రజల ఇష్టాన్ని అనుసరించారు. ఒకవేళ రాజు ఈ అనుబంధాలను ఉల్లంఘిస్తే జనులు అతడిని పదవీచ్యుతుడిని చేసి, వేరొక కొత్తరాజును ఎన్నుకుంటారు. సువ్యవస్థను స్థాపించడమే రాజ్యం తాలూకు ముఖ్యకార్యం. సమాజం అన్నింటికంటే ఉత్తమమైనది. రాజ్యాధికారం లేదా పాలన అనేది పరివర్తన చెందేది.'... ఇట్టి ఆలోచనా విధానం మధ్యయుగానికి చెందింది.

పదహారో శతాబ్దిలో మతానికి ప్రాధాన్యం ఉండేదని, అందువల్ల రాజులు కూడా మతాన్ని ఆశ్రయించే వారని చెప్పుకుంటారు. 'రాజు దైవాంశ సంభూతుడు. రాజ్యాధికారం పరంపరగా కొనసాగుతూ వస్తోంది...' అనే సిద్ధాంతానికి ప్రాచుర్యం ఉండేది. 16వ శతాబ్దిలో యూరప్‌లో ప్రాచీన సంప్రదాయాన్ని అనుసరించే రోమన్ కాథలిక్కులు, ప్రొటస్టెంట్లు అనే రెండు మతాలుండేవి. ప్రొటస్టెంట్లలో మళ్లీ ప్యూరిటన్లు, ప్రెసగైటేరియన్లు, హుగెనౌజన్లు వంటి అనేక ఉప సంప్రదాయాలు ఉండేవి. ఫ్రాన్సులో 36 సంవత్సరాలపాటు జరిగిన అంతర్యుద్ధాలలో... రోమన్ క్యాథలిక్కులు ఒక పక్షాన్ని వహిస్తే... మరోపక్షంలో హ్యుగెనౌజ్ వ్యాపారులు, అలాగే కొంతమంది సామంతులు నిలబడి, పరస్పరం కలహించుకున్నారు. మొదటిపక్షంవారు రాజును సమర్థించాలని బోధించేవారు. రెండోపక్షంలో ఉన్నవారు వేరొక కొత్త ప్రభుత్వం ఏర్పడితే ఎంత లాభమో చెబుతుండేవారు.

17వ శతాబ్దిలో బ్రిటన్‌లో అంతర్యుద్ధాలు చెలరేగాయి. వారిలో ఒక పక్షంలోని వారు రాజతంత్రంలోని అధికారులు, రాజు పక్షం వహించేవారు. రెండోపక్షం వారు పార్లమెంటును సమర్థించేవారు. మొదటిపక్షం వారు రాజుని ఈశ్వరుని ప్రతినిధిగా భావించేవారు. స్టువర్ట్ జేమ్స్ ఈ సిద్ధాంతంలో మొదటి దార్శనికుడు. అతడు, అతడి కుమారుడైన చార్లెస్‌లు ముందునుంచి కూడా, 'దైవ ప్రతినిధి అయిన కారణంగా రాజుకు ప్రజల జీవితాలపై–సంపదలపై అధికారం ఉంటుంది' అని వాదించేవారు.

చట్టసభల పక్షంలో వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉండేవారు. ఈ పక్షంవారు రాజు కొన్ని పరిమితులకు లోబడిన అధికారాలనే కలిగి ఉంటాడని చెప్పేవారు. రాజైనవాడు లౌకిక నియమాలను, చట్టసభలు రూపొందించే నియమావళిని ఎన్నడూ ఉల్లంఘించకూడదు అనేవారు. ప్రజల పరోక్ష లేదా ప్రత్యక్ష అనుమతి లేకుండా రాజు వ్యక్తిగత సంపదలను పోగేసుకోకూడదు. ఈ పక్షంవారు 'హ్యూగనైజ్' చెప్పిన అనుబంధాలను అంశాలవారీగా ఆధారాలుగా స్వీకరించానికి ఇష్టపడేవారు.

ఈ పక్షంవారికి రాజ్యపరమైన అనుబంధాలు మతం నుంచి వేరుపడడానికి ఇష్టపడేవారు కాదు. కానీ 'హాబ్స్' ఈ అనుబంధవాదాన్ని మతం నుంచి విముక్త పరిచాడు. దానికి రాజనీతి శాస్త్ర రూపాన్ని కల్పించాడు. లాంక్, రూసో కూడా ఈ సిద్ధాంతాన్ని విభిన్న దృష్టికోణంలో తమ సిద్ధాంతాలలో జొప్పించారు. హాబ్స్ నిరపేక్ష రాజతంత్రాన్ని, లాంక్ పరిమితులకు లోబడిన రాజతంత్రాన్ని, రూసో ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని న్యాయసంగతాలుగా చెప్పారు.

థామస్ హాబ్స్ (1588–1679) బ్రిటన్‌లో అంతర్యుద్ధాలు (1642–49) చెలరేగిన కాలంనాటి దార్శనికుడు. అతడి తల్లి ప్రసవభయం చేత పూర్తిగా నెలలు నిండకముందే అతడిని కన్నదని, అతడు కూడా జీవితాంతం అలాగే భయంతోనూ భీతితోనూ గడిపేవాడని చెప్పుకుంటారు. 1640లో ఇంగ్లండ్‌లో దీర్ఘకాలంపాటు కొనసాగిన పార్లమెంట్ పాలన కాలంలో, ఇంగ్లండ్ నుంచి పారిపోయిన వారిలో ఇతడే మొదటి వ్యక్తి అని చెప్పుకుంటారు.

ఆ సమయంలో రాజ్యనియమాలు, రాజసత్త, నాగరికతలకు సంబంధించిన విభిన్న తాత్త్విక విశ్లేషణలు ప్రముఖంగా వినబడుతూ ఉండేవి. రాజసత్తపై వేస్తున్న ప్రశ్న వాటిలో ముఖ్యమైనది. స్టువర్ట్ మొదలైన వారి అభిప్రాయంలో, 'రాజు అనేవాడు ఈశ్వరునికి ప్రతినిధిగా నియమితుడైన ఉత్తరాధికారి; నాగరికులకు ప్రతిగా ఎన్నుకైనవాడు కాదు.' ఈ రకమైన ఆలోచన రాజును నిరపేక్ష సత్తను ధరించినవాడిగా భావిస్తుంది. చట్టసభలు వేరుగా ఉండాలని భావించే వారి దృష్టిలో, 'రాజసత్త, రాజు కూడా పార్లమెంటుకి లోబడి ఉండాలి. రాజు అధికారం పరిమితమైనది.' దార్శనికుల ప్రకారం, 'నైసర్గిక నియమాలు అన్నింటికంటే ఎత్తయిన స్థానంలో ఉంటాయి. ఏ సంస్థలు అయినా వాటిని ఉల్లంఘించలేవు.'

(వచ్చేవారం... మానవుడి ప్రాకృతిక స్థితి)

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

ప్రపంచ టెన్నిస్‌లో ముగ్గురు మొనగాళ్ల కథ ముగిసింది. నవతరం ఆటగాడు, స్పానిష్ కోడెగిత్త కార్లోస్ అల్ కరాజ్ శకానికి తెరలేచింది. 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్ విజయంతో 22 సంవత్సరాల అల్ కరాజ్.. 88 సంవత్సరాల చరిత్రను తిరగరాశాడు. కాలం మారుతూ, క్రీడారంగం కొత్తపుంతలు తొక్కుతోంది. యువక్రీడాకారులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. విశ్వవిజేతలుగా నిలవటానికి, సరికొత్త రికార్డులు నెలకొల్ప టానికి కేవలం ప్రతిభ మాత్రమే ఉంటే చాలునని, అనుభవం, వయసుతో పనేలేదని చెప్పకనే చెబుతున్నారు.

ప్రపంచ టెన్నిస్ యువరాజు అల్ కరాజ్..!

మేధో క్రీడ చందరంగం, పెద్దమనుషుల క్రీడ క్రికెట్‌లోనే కాదు...రాయల్ గేమ్ టెన్నిస్‌లోనూ నూనూగు మీసాల తరం ఆటగాళ్లు చెలరేగి పోతున్నారు. ఉరకలేసే ఉత్సాహానికి కోడెవయసులోని తమ శక్తిసామర్థ్యాలను జోడించి అబ్బురపరచే విజయాలు, కళ్లు ఛెదిరే రికార్డులతో కుర్రాళ్లోయ్ కుర్రాళ్లు అనుకొనేలా చేస్తున్నారు. చదరంగంలో గ్రాండ్ మాస్టర్లు గుకేశ్, ప్రజ్ఞానంద, క్రికెట్‌లో వైభవ్ సూర్యవంశీ, టెన్నిస్‌లో స్పానిష్ యువకెరటం కార్లోస్ అల్ కరాజ్ వయసును మించిన ప్రతిభ, పరిణతితో ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నారు.

టెన్నిస్ అంటే గ్రాండ్ స్లామ్ వీరుల త్రయం రోజర్ ఫెదరర్, రాఫెల్ నడాల్, నొవాక్ జోకోవిచ్ మాత్రమే అనుకొనే రోజులు పోయాయి. ముందుగా ఫెదరర్, ఆ వెంటనే నడాల్ టెన్నిస్‌కు వీడ్కోలు పలకడం, అదే దారిలో 24 గ్లాండ్ స్లామ్ టైటిల్స్ విజేత జోకోవిచ్ పయనించడంతో వారి వారసుడిగా స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్ కరాజ్ తెరమీదకు వచ్చాడు. కేవలం 19 సంవత్సరాల వయసులోనే ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ సాధించడమే కాదు.. 23వ పుట్టినరోజుకు ముందే గ్రాండ్ స్లామ్ కొట్టిన తొలి, ఏకైక, కుర్రచాంపియన్ గా చరిత్ర సృష్టించాడు. అత్యంత పిన్నవయస్కుడైన నంబర్ వన్ ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.

ప్రపంచ టెన్నిస్‌లో టాప్ ర్యాంక్ సాధించాలంటే తలపండిపోవాలనుకొనే రోజులు పోయాయి. యుక్త వయసులోనే ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ సాధించ గలనని కార్లోస్ అల్ కరాజ్ నిరూపించాడు. స్పానిష్ బుల్ రాఫెల్ నడాల్, సెర్బియన్ థండర్ నొవాక్ జోకోవిచ్, సిటిస్ పాస్, రుబులేవ్, మెద్వదేవ్, సిన్నర్ లాంటి పలువురు మేటి ఆటగాళ్లతో కూడిన ప్రపంచ పురుషుల టెన్నిస్‌లోకి కరాజ్ చిచ్చరపిడుగులా దూసుకొచ్చాడు. తన ప్రో కెరియర్ తొలి సీజన్లోనే అమెరికన్ ఓపెన్ టైటిల్ నెగ్గడం ద్వారా వార్వేవ్వా! అనిపించుకొన్నాడు. అంతటితోనే సరిపెట్టుకోకుండా ఏకంగా ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌ను సైతం సాధించాడు. 19 సంవత్సరాల 214 రోజుల వయసులోనే టాప్ ర్యాంక్ కు చేరుకొన్న ఏకైక, మొట్టమొదటి, ఒకే ఒక్క టెన్నిస్ ప్లేయర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటి వరకూ ఆస్ట్రేలియా ఆటగాడు లీటన్ హెవిట్ పేరుతో ఉన్న 20 సంవత్సరాల 275రోజుల వయసు రికార్డును అధిగమించాడు.

32వ ర్యాంక్ నుంచి...

అల్ కరాజ్ తన ప్రో కెరియర్ తొలిసీజన్‌ను 32వ ర్యాంక్‌తో ప్రారంభించి, కొద్ది మాసాలలోనే 32వ ర్యాంక్ నుంచి ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ చేరుకొని చరిత్ర సృష్టించాడు. టెన్నిస్ దిగ్గజాలు ఫెదరర్, నడాల్, జోకోవిచ్, ముర్రే లకు సాధ్యంకాని రికార్డు నెలకొల్పాడు. 2003లో యాండీ రాడిక్ తన ర్యాంక్‌ను అనూహ్యంగా మెరుగు పరచుకోగా.. ఇప్పుడు అల్ కరాజ్ సైతం అదే ఘనత సాధించ గలిగాడు. స్పెయిన్‌లోని ఎల్ పామర్ అనే ఓ చిన్న పట్టణంలో తన తండ్రి నడుపుతున్న టెన్నిస్ పాఠశాలలో చిన్ననాటి నుంచి శిక్షణ పొందుతూ వచ్చిన అల్ కరాజ్.. 2022 సీజన్ నుంచే సీనియర్ సర్క్యూట్ బరిలో నిలిచాడు. 2021 మేలో జరిగిన మాడ్రిడ్ ఓపెన్‌లో దిగ్గజ ఆటగాళ్లు నడాల్, జోకోవిచ్‌లను కంగు తినిపించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. న్యూయార్క్ వేదికగా ముగిసిన 2022 యూఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గడం ద్వారా తన సత్తా చాటుకొన్నాడు.

88 ఏళ్ల ఆస్ట్రేలియన్ ఓపెన్ రికార్డు బద్దలు...

మెల్బోర్న్ రాడ్ లేవర్ ఎరీనా వేదికగా ముగిసిన 2026 సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్ లో విజేతగా నిలవడం ద్వారా అల్ కరాజ్ రికార్డుల మోత మోగించాడు. 88 ఏళ్ల చరిత్ర కలిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ చరిత్రలో అతిచిన్నవయసులో విజేతగా నిలిచిన తొలి ఆటగాడిగా రికార్డుల్లో చేరాడు. టైటిల్ సమరంలో తనకంటే 16 ఏళ్ల పెద్ద వాడైన మేటి చాంపియన్, 24 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విజేత నొవాక్ జోకోవిచ్‌ను నాలుగుసెట్ల పోరులో చిత్తు చేశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను పదిసార్లు నెగ్గి 11వ టైటిల్‌తో అరుదైన రికార్డుతో చరిత్రలో నిలిచిపోవాలని కలలుగన్న 38 ఏళ్ల జోకోవిచ్ ఆశలను అల్ కరాజ్ అడియాసలు చేశాడు.

అల్ కరాజ్ ఇప్పటి వరకూ సాధించిన మొత్తం ఏడు గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్స్‌లో రెండేసి అమెరికన్, ఫ్రెంచ్, వింబుల్డన్ టైటిల్స్‌తో పాటు ఒకే ఒక్క ఆస్ట్రేలియన్ ఓపెన్ ట్రోఫీ ఉన్నాయి. స్పానిష్ ఆల్ టైమ్ గ్రేట్ నడాల్ 24 ఏళ్ల వయసులో గ్రాండ్ స్లామ్ సాధిస్తే..నడాల్ వారసుడు అల్ కరాజ్ 22 సంవత్సరాల వయసులోనే సాధించడం విశేషం. ప్రపంచ టెన్నిస్ పురుషుల విభాగంలో రానున్నది కార్లోస్ అల్ కరాజ్ శకమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

సేవాభారతి క్యాన్సర్ స్క్రీనింగ్, నేత్ర ఉచిత వైద్య శిబిరాలు

సూర్యాపేట : వైద్యం, విద్య సామాన్యులకు భారంగా మారకూడదనీ, మారుమూల గ్రామంలో ఇంతటి అత్యాధునిక వసతులతో ఆసుపత్రిని పునఃప్రారంభించడం గొప్ప విషయమనీ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ సేవా భారతిని అభినందించారు. కొక్కిరేణి గ్రామంలోని డాక్టర్ పోటు పుల్లయ్య ఆసుపత్రిలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. గ్రామీణులు మూఢ నమ్మకాలకు పోకుండా, ఇక్కడ అందుబాటులో ఉన్న

నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. పేదవాడికి న్యాయం, అలాగే ఆరోగ్యం అందుబాటులో ఉండాలని ఉద్ఘాటించారు. నేటి కాలంలో వైద్యం వ్యాపారంగా మారుతున్న తరుణంలో, సేవాభారతి వంటి సంస్థలు రూపాయి లాభం ఆశించకుండా సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు. జబ్బులు వచ్చాక ఆసు పత్రికి వెళ్లడంకంటే, ఈ శిబిరాల ద్వారా ముందస్తుగా పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. బసవతారకం హాస్పిటల్ వారు ఇక్కడ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం ద్వారా ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించే అవకాశం కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.

బీపీ, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ ఆసుపత్రి పునర్నిర్మాణానికి ఆర్థికంగా, వస్తురూపంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన వేదికపై గౌరవించారు.

డాక్టర్ పోటు పుల్లయ్య 1975లో వివేకానంద వైద్యశాలను ప్రారంభించారు. ఎంతోకాలం నిర్విఘ్నంగా సేవలందించిన ఈ ఆసుపత్రి, కొన్ని కారణాల వల్ల ఆగిపోయింది. కరోనా కాలంలో ఈ ప్రాంత వైద్య అవసరాలను గుర్తించిన 'సేవాభారతి' సంస్థ, ఎన్నో ఆటంకాలను అధిగమించి ఈ ఆసుపత్రిని అత్యాధునిక సౌకర్యాలతో పునఃప్రారంభించింది. మారుమూల గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో సూర్యాపేట జిల్లా మునగాల మండలంలో కొక్కిరేణి గ్రామంలో ఫిబ్రవరి 7న పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల, సేవాభారతి, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, నేత్ర వైద్య శిబిరాలు జరిగాయి. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి వాటిని ముందస్తుగా గుర్తించే పరీక్షలతో పాటు, కంటి చూపు సమస్యలు, క్యాటరాక్ట్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ మారుమూల గ్రామీణ ప్రాంత ఆసుపత్రిలో ప్రస్తుతం ఐసీయూ, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ డయాగ్నోస్టిక్ సెంటర్ అందుబాటులోకి వచ్చాయి.

సూర్యాపేట డిఎంహెచ్ఓ డాక్టర్ పెండం వెంకటరమణ సూర్యాపేట ప్రభుత్వజనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్‌కుమార్ హాజరై తమ సహకారం ఎల్లవేళలా (24×7) ఉంటుందని హర్షాతిరేకాలతో సభాముఖంగా ప్రకటించారు.

దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ ప్రసంగిస్తూ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. సేవాభారతి దేశవ్యాప్తంగా దాదాపు లక్ష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, తెలంగాణలో కూడా అనేక ఆవాసాలను, మహిళా వికాస కేంద్రాలు, వైద సేవలను అందిస్తోందని చంద్రశేఖర్ తెలిపారు.

కరోనా సమయంలో 39 వేల మంది రోగులకు 100 మంది వైద్యుల సహాయంతో సేవలు అందించినట్లు పేర్కొన్నారు. చుట్టుపక్కల ఉన్న 35 గ్రామాల ప్రజలు ఈ వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని పాల్గొన్న అతిథులు కోరారు. ఈ ఆసుపత్రిని గ్రామస్థులు తమ సొంత ఆస్తిగా భావించి అభివృద్ధి చేయాలని, వైద్యసేవల గురించి అందరికీ తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాల్లో వైద్య సేవల ఆవశ్యకతను, సేవా సంస్థల కృషిని చక్కగా వివరించడం జరిగింది.

ఈ ఆసుపత్రి లాభాపేక్ష లేనిదని, ఇక్కడ వచ్చే ఆదాయాన్ని తిరిగి ఈ ప్రాంత అభివృద్ధికి, పేదల వైద్యానికే ఖర్చు చేస్తారని స్పష్టం చేశారు.

వైద్య ఆరోగ్య శాఖ అధికారి (MHO & Superintendent) మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గించడానికి ఇలాంటి ప్రైవేటు సేవా సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు తెలిపారు.

మునగాల మండలంలోని గ్రామ సర్పంచులు, స్థానిక నాయకులు ఈ ఆసుపత్రిని కాపాడుకోవాలని, చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలకు దీని సేవలు అందేలా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమం కేవలం ఒక ఆసుపత్రి ప్రారంభోత్సవంలా కాకుండా, ఒక గ్రామ పునరుజ్జీవన వేడుకలా సాగింది. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ఆసుపత్రిని కేవలం ఒక చికిత్సాలయంగానే కాకుండా, ఆరోగ్య అవగాహన కేంద్రంగా మార్చాలని సేవాభారతి భావిస్తోంది. భవిష్యత్తులో ఇక్కడ రక్త నిధి (Blood Bank), మొబైల్ క్లినిక్ సదుపాయాలు కూడా తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు ప్రసంగాలలో ప్రస్తావించారు. ★

వివేకానంద ఆరోగ్య కేంద్ర సేవలు అపూర్వం

రాజమండ్రి : ఒకప్పుడు కళంకంగా భావించే కుష్టి వ్యాధి నివారణకు యువత ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో 50 ఏళ్లుగా చేసిన కృషి కారణంగా వ్యాధి తగ్గుముఖం పట్టడం అభినందనీయమని ఆర్ఎస్ఎస్ సహసర్ కార్యవాహ సిఆర్ ముకుంద అన్నారు. రాజమండ్రి శివారులోని బొమ్మూరులో శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఫిబ్రవరి 1న నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య కేంద్ర అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షత వహించారు.

ముకుంద మాట్లాడుతూ డ్రగ్స్ వలన ఒక తరం నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు సమాజంలో రుగ్మతల నివారణకు యువత కృషి చేయాలని, ఆరోగ్య ప్రదాత అయిన సూర్యభగవానుని దేవాలయం, 33 కోట్ల దేవతలకు కొలువైన గోమాతలతో గోశాల ఇక్కడ నిర్వహిస్తుండటం శుభపరిణామం అన్నారు.

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ సంస్థద్వారా ఇక్కడి వ్యక్తులతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వ్యాధి తగ్గుముఖం కోసం విశేషంగా సేవలు అందిస్తూనే సనాతన ధర్మం కోసం అనువైన కార్యక్రమాలు చేపడుతున్నారని, ఈ కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తూ 50 ఏళ్ల ప్రస్థానానికి చేరుకోవడం అభినందనీయమని అన్నారు.

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ హిందూ ఐక్యత కోసం కృషి చేస్తూనే అనేక సేవాకార్యక్రమాల్లో ఆర్ఎస్ఎస్ ఆదర్శంగా ఉంటుందని ప్రశంసించారు. కుష్ఠు రోగుల కోసం ఏర్పాటైన ఈ కేంద్రం 50 ఏళ్లుగా కుష్ఠురోగుల నివారణకు చేసిన ప్రయత్నాల్ని ఆయన కొనియాడారు.

పరమేశ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆనంద్ స్వరూప్ అధవాని మాట్లాడుతూ ఈ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అద్వితీయమని మెచ్చుకున్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహకారం సేవ రూపంలో ఇక్కడ అందించాలని అన్నారు. శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం 50 ఏళ్లుగా చేస్తున్న సేవలు నిరూపమానమని పలువురు వక్తలు కొనియాడారు. ఒక సంస్థ 50 ఏళ్ల నుంచి నిరంతరాయంగా సేవలు అందించడం సామాన్య విషయం కాదన్నారు.

ప్రాంత సద్భావనప్రముఖ్ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పేదల వైద్యం కొరకు సేవలందిస్తున్న శ్రీ వివేకానంద చారిటబుల్ క్లినిక్ 20 పడకల హాస్పటల్ గా రూపాంతరం చెందుతుందని అనేకమైన వ్యాధులు నయం చేయుట కొరకు తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందించాలని సంకల్పంతో పునర్నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఒకటి ఏర్పాటు చేయాలని, గ్రామంలోని పేదలు పెళ్లిళ్లు మొదలైన శుభకార్యాలు చేసుకోవడానికి వీలుగా ఒక సామాజిక భవనం నిర్మించాలని భావిస్తున్నామని, అలాగే ఔషధ మొక్కలు కూడా పెంచే ఆలోచన ఉందని వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ సంఘచాలక్ సుంకవల్లి రామకృష్ణ, ప్రాంత ప్రచారక్ విజయ ఆదిత్య, విభాగ్ సంఘచాలక్ రామచంద్ర రాజు, కేంద్రం నిర్వాహణ సమితి సభ్యులు, హితైషులు, దాతలు, గ్రామ ప్రజలు 1100 మంది పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

తెలుసుకుందాం

జ్యోతిష విదుషీమణి ఖానాదేవి



జ్యోతిశ్శాస్త్రంలో గొప్ప విద్వాంసుడిగా పేరు పొందిన మిహిరుడి భార్య ఖానాదేవి. పరులకోసమే జీవిస్తూ కుటుంబ సంప్రదాయం గౌరవ మర్యాదలు కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన సద్గుణవతి. చిన్నతనం నుంచి జ్యోతిశ్శాస్త్రంలో అపారమైన నైపుణ్యం సాధించిన ఆమె, విక్రమార్క చక్రవర్తి ఆస్థాన జ్యోతిష్కునిగా ఉన్న భర్తకు అవసరమైన సమయాలలో సలహా ఇచ్చేవారు. ఆ సంగతి తెలిసిన చక్రవర్తి ఆమెను కూడా సభకు రప్పించి, ఆమె విజ్ఞానాన్ని ప్రజలకు పంచాలనుకున్నాడు. కానీ మిహిరుడు, ఆయన తండ్రి వరాహదేవుడు అందుకు అంగీకరించలేదు. అటు చక్రవర్తి మాటను కాదనలేక, అలాఅని ఆమెను రాజసభకు పంపేందుకు ఇష్టపడక ఘోర నిర్ణయం తీసుకొన్నారు. 'ఆమె మాట్లాడగలిగితే కదా ఆస్థానం ప్రవేశం, ప్రసంగం. అసలు మాట్లాడకుండా చేస్తే...' అనుకున్నారు. వారి మనసెరిగిన ఖానాదేవి, మామగారి యోచన ప్రకారం, భర్తతో నాలుక కోయించుకొని వీర నాయకిగా మరణించింది.

కథ

పనికిరాని విద్య

ఒక ఊళ్లో నలుగురు స్నేహితులు ఉండేవారు. వాళ్లు ఒక ముని దగ్గరకు వెళ్లి, ఎవ్వరు నేర్వని విద్యను ఏదైనా నేర్పమని కోరారు. అయితే అటువంటి విద్యలతో ఇబ్బందే తప్ప ఉపయోగం ఉండదని ఆ ముని చెప్పాడు. అయినప్పటికీ నేర్పాలంటూ పట్టుపట్టారు. తప్పేది లేక ముని ఆ నలుగురికీ నాలుగు ప్రత్యేక విద్యలను నేర్పాడు. ఆ విద్యలను నేర్చుకుని వారు ఊరికి ప్రయాణమయ్యారు.

ఒక అడవిగుండా ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో వాళ్లకి కొన్ని ఎముకలు కనిపించాయి. వాటిని చూడగానే ఆ నలుగురికీ తమ తమ విద్యలను ప్రదర్శించే అవకాశం దొరికిందనుకుని సంతోషం కలిగింది.

మొదటివాడు ఎముకల వాసన చూసి 'ఇవి సింహం ఎముకలు' అన్నాడు. రెండవవాడు 'నేను నా విద్యతో వీటన్నిటినీ కలిపి అస్థిపంజరం చేస్తాను' అని అలాగే చేశాడు.

మూడవవాడు, 'నా విద్యతో ఈ అస్థిపంజరంపై మాంసాన్ని, చర్మాన్ని

పద్యం

ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱగున గలుగనేర్చు నెయ్యడలం దా
నెత్తిచ్చి కఱిగిపోసిన
నిత్తడి బంగార మగునె యిలలో సుమతీ!

భావం : ఓ సుమతీ! బంగారానికి సమానమైన ఇత్తడిని తీసుకొని ఎన్నిసార్లు కరిగించి పోసినా బంగారం ఎలా కాదో. అలాగే లోకంలో నీచునకు ఎక్కడా ఏ విధంగానూ మంచి గుణాలు కలుగనేరవు.

శ్లోకం

ఉదయే సవితా రక్తో రక్తశ్చాస్తమయే తథా!
సంపత్తౌ చ విపత్తౌ చ మహతాం ఏక రూపతా!!

భావం : సూర్యుడు ఉదయించేటప్పుడు, అస్తమించేటప్పుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు. అలాగే మహాపురుషులు సంపదలు కలిగినా, ఆపదలు ఎదురైనా ఒకే విధంగా ఉంటారు. సంపదలకు పొంగిపోవడం, కష్టాలకు కుంగిపోవడం ఉండదు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

అత్యున్నత పౌర పురస్కారం	ఆసియా
అతిపెద్ద ఖండం	డా. బి.ఆర్. అంబేద్కర్
కంప్యూటర్ పితామహుడు	భారతరత్న
సూర్యరశ్మి	చార్లెస్ బాబేజ్
రాజ్యాంగ నిర్మాత	విటమిన్-డి

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు



ప్రశాంత చంద్ర మహలనోబిస్

ప్రముఖ సాంఖ్యాక శాస్త్రవేత్త, ఆయనను భారతదేశ సాంఖ్యాక శాస్త్ర పితామహుడు అంటారు. భారీ పరిశ్రమల్లో పెద్దఎత్తున పెట్టుబడులు అవసరమని భావించారు. హీరాకుడ్, దామోదర్ వ్యాలీ ప్రాజెక్టులను సాంఖ్యాక పద్ధతుల ఆధారంగా నిర్మించారు. 2వ పంచవర్ష ప్రణాళిక రూపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించారు.

తెస్తాను' అని మంత్రం చదివి సింహాన్ని తయారుచేశాడు.

చివరివాడు 'ఇప్పుడు నా విద్యను ప్రదర్శిస్తాను చూడండి' అంటూ మంత్రం చదివి ఆ సింహానికి ప్రాణం పోశాడు.

వెంటనే సింహం లేచి కూర్చుంది. తమ తమ విద్యలు విజయవంతమైనందుకు ఆ నలుగురు సంతోషించారు. ఇంత మంచి విద్యలని ఇంతకాలం నేర్చుకోకుండా ఉన్నందుకు బాధపడ్డారు. తమ వల్ల ప్రాణం పోసుకున్న సింహం తమనేమీ చేయదనుకున్నారు నలుగురు స్నేహితులు. 'ఇక బయలుదేరదాం' అనుకుంటూ ఉండగా సింహం అమాంతం వారి మీదకు దూకింది. నలుగురూ హతులయ్యారు. ★

జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అతిపెద్ద పుష్పం ఏది?
2. చదరంగం ఆట ఏ దేశంలో పుట్టింది?
3. ఏ జంతువు నిలబడి నిద్రపోతుంది?

జవాబులు : 1. రఫ్లేసియా; 2. భారతదేశం; 3. గుర్రం.

మెదడుకు మేత

ముగ్గురు రాజులకి కలిపి ఒక్కటే టోపి.. ఏమిటది?

జవాబు : జూజు

మంచిమాట

నీతో అవసరం ఉన్నప్పుడు పొగిడి, అవసరం లేనప్పుడు నిన్ను విమర్శించే మనుషులను ఎప్పటికీ నమ్మకు

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

స్నేహితులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. మీ నిర్ణయాలను అందరూ స్వాగతిస్తారు. వివాహ యత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. పారిశ్రామికవర్గాలకు ఆహ్వానాలు అందుతాయి. రచయితలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 20,21 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. రుణఒత్తిడులు. దుర్గాస్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కాంట్రాక్టర్లు, రియల్టర్లకు లాభదాయకంగా ఉంటుంది. ఆలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయం. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారులకు మరింత అనుకూల సమయం. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. కళాకారులకు సన్మానయోగం. రచయితలు, క్రీడాకారులు నైపుణ్యతను చాటుకుంటారు. 16,17 తేదీల్లో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

చిన్ననాటి విషయాలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. కుటుంబంలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాహనయోగం. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగస్తులు కొత్త హోదాలు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, రచయితలకు మరింత ఆదరణ లభిస్తుంది. 17,18 తేదీల్లో వృథా ఖర్చులు. దూర ప్రయాణాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఒక సంఘటన ఆకట్టు కుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు. ఆరోగ్యం కుదుటపడి ఉపశమనం పొందుతారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. పారిశ్రామికవర్గాలకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, క్రీడాకారులకు మంచి గుర్తింపు 19,20 తేదీల్లో దూరప్రయాణాలు. ఒప్పం దాలు వాయిదా. శ్రమ అధికం. ఇంటాబయటా సమస్యలు దక్షిణా మూర్తి స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

నూతన ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది. ఆస్తుల విషయంలో చిక్కులు తొలగుతాయి. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు లేదా ఇంక్రిమెంట్లు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. 21,22 తేదీల్లో దూరప్రయాణాలు. అనుకోని ఖర్చులు. ఆదిత్య హృదయం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఇంట్లో శుభకార్యాలు నిర్వహిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సజావుగా పూర్తి. వ్యాపారులు సంస్థలను విస్తరిస్తారు. కొత్త భాగస్వాములను చేర్చుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. పారిశ్రామిక వర్గాలకు ఉత్సాహవంతంగా ఉంటుంది.కళాకారులు, రచయితలకు అవార్డులు. 20,21 తేదీల్లో దూరప్రయాణాలు. అనుకోని ఖర్చులు. ఆంజనేయ దండకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన. కొన్ని సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపా రస్తులకు అనుకున్నలాభాలు. ఉద్యోగస్తులు కోరుకున్న మార్పులు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు విశేషంగా కలసివస్తుంది 16,17 తేదీల్లో దూర ప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వాహనసౌఖ్యం. మీ నిర్ణయాలపై కుటుంబంలో ఆమోదం లభిస్తుంది. వ్యాపారస్తులు గతం కంటే మరింత పుంజుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ఆటంకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఊరటనిచ్చే ప్రకటన రావచ్చు. 19,20 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో తగాదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

మీ ప్రతిపాదనలను కుటుంబసభ్యులు వ్యతిరేకిస్తారు. కొన్ని సమస్యలు సహనాన్ని పరీక్షిస్తాయి. వ్యాపారులకు కొంత గందరగోళంగా ఉంటుంది. ఉద్యోగులకు మరింత పనిభారం తప్పదు. కళాకారులకు ఒత్తిడులు పెరుగుతాయి. పరిశోధకులు, రచయితలకు విదేశీ పర్యటనలు వాయిదా. 18,19 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. విష్ణుధ్యానం చేయండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

వివాదాలు కొలిక్కి వస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగస్తులకు కొత్త హోదాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, పరిశోధకులకు అరుదైన ఆహ్వానాలు అందుతాయి. 20,21 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధువులతో విభేదాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ప్రముఖులతో చర్చలు సఫలమవుతాయి. నిరుద్యోగులకు ఒక సమాచారం మరింత ఊరట నిస్తుంది. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు అందు కుంటారు. ఉద్యోగు లకు ఉన్నతస్థితి దక్కుతుంది. రాజకీయ వర్గాలకు పదవీయోగం. కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 17,18 తేదీల్లో వ్యయ ప్రయాసలు. బంధువులతో వివాదాలు. శివపంచాక్షరి పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

జీవిత భాగస్వామి తరఫున ఆస్తిలాభం ఉంటుంది. కాంట్రాక్టర్లు, రియల్టర్లకు కలసివచ్చే కాలం. వ్యాపారులు తగినంత లాభాలు అందు కుంటారు. ఉద్యోగులకు ఉన్నతస్థితితో పాటు, మంచి గుర్తింపు లభిస్తుంది. రాజకీయవేత్తలు, కళాకారులకు అనుకూల సమయం. రచయితలు, క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 20,21తేదీల్లో అనుకోని ప్రయాణాలు. అనారోగ్యం. కాలభైర వాష్టకం పఠించండి.

పదరసం-551



ఆధారాలు

1. మంగళసూత్రం (2)
2. వధూవరులు నుదుటిన ధరించేది (3)
4. తరువాత (3)
6. వృత్తి, క్రియ (2)
7. గడ్డం (3)
9. లావు కాదు...అటు నుంచి (2)
10. సగం, సొరుగు (2)
11. మృగరాజుకు వికృతి (2)
12. ఇది చేసి పప్పుకూడా? (2)
13. వ్యాకరణంలో ఒక అంశం (3)
14. దప్పిక (2)
15. అడవి, వాన (2)
16. గొడవ, అల్లరి (3)
17. భయంతో పాటే...(2)
18. అనుమానం, సందేహం (2)
21. ఒక శాకం....పొడుగు కాయ (2)
23. లక్ష్మి, సంపద (2)
25. మొదటి రాశి (2)
26. జాజి, స్త్రీ (3)
28. పట్టణమే (2)
29. వదంతి (3)
31. స్వప్నాలు చెల్లాచెదరు (3)
33. వేడి, ఉష్ణం (2)
34. ఈ దేవుడు దాత (2)
35. రంధ్రం, చిల్లు (2)
36. విన్నపం, విజ్ఞప్తి (3)

నిలువు

1. ఇది హస్తభూషణమట (3)
2. దాసి, సేవకురాలు (3)
3. కనకం దీనిలా మోగదట (2)
4. కోకిల (2)
5. ఈ శీర్షిక పేరు (4)
6. సర్పం (3)
8. అన్నం, భోజనం (2)
10. అమావాస్యను ఇలానూ అంటారు (3)
11. ఈ పత్రికలో వారఫలాల కర్త ఇంటి పేరు (4)
12. ఎల్లవేళలా (3)
13. సమావేశాల వంటివే (3)
19. కోపం, అల్పం (2)
20. తెనాలి రామకృష్ణను ఇలానూ అంటారు (5)
21. ఆదా చేయడం (3)
22. వేటగాడు/జాలరి వేసేది (2)
24. పగవారు (3)
26. మారుతాత్మజుడు (3)
27. బొట్టు (3)
30. ఆరు రుచుల్లో ఒకటి (2)
32. కథకు వికృతి (2)
33. కాబట్టి, అరణ్యం (2)

పదరసం - 550 సమాధానాలు

1 ప్రా	సా	2 దం	■	3 ఏ	■	4 భా	5 ను	మ	6 తి
కా	■	ప	■	7 కై	క	■	దు	■	మ్మ
రం	■	8 తు	9 న	క	■	10 నూ	రు	గు	రు
■	11 ప	లు	కు	■	12 సం	త	■	■	సు
13 పొ	గ	■	14 లు	15 పా	■	16 నం	17 ద	నం	■
త్తు	■	18 వే	డు	క	■	19 గా	రి	■	20 మే
■	21 రే	గు	■	■	22 ఎం	■	■	23 జా	న
24 దా	పు	■	■	25 ప	డ	26 మ	ర	■	మా
యా	■	27 తె	28 ర	■	29 మా	డ	■	30 చీ	మ
31 ది	వం	■	32 సం	జీ	వి	■	33 సు	ర	లు

రెండేళ్ల క్రితం ప్రముఖ కథానాయకుడు కిరణ్ అబ్బవరం హీరోగా చింతా గోపాల కృష్ణారెడ్డి, చింతా వినీష రెడ్డి 'క' చిత్రాన్ని నిర్మించారు. వైవిధ్య కథనం కారణంగా ఆ సినిమా చక్కని విజయాన్ని అందుకుంది. మళ్లీ ఇప్పుడు ఆ నిర్మాతలు, వైకల్యం శరీరానికి తప్పితే మనసుకు కాదనే సందేశంతో 'చిదంబరం' మూవీని నిర్మించారు. వంశీ తుమ్మల, సంధ్య వశిష్ఠ జంటగా నటించిన ఈ సినిమాతో వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయం అయ్యారు.

వశిష్ఠకు చిదంబరం అంటే ఇష్టం. కానీ తన కంటి లోపాన్ని అతను కూలింగ్ గ్లాసెస్‌తో కవర్ చేయడం ఆమెకు ఇష్టం ఉండదు. 'తనను తాను ప్రేమించుకోని వ్యక్తి'తో జీవితాన్ని ఎలా గడపాలనే సందేహం లీలకు కలుగుతుంది. దాంతో చిదంబరం, లీల మధ్య ఊహించని దూరం పెరుగుతుంది. మెల్లకన్నుకు చికిత్స తీసుకుందామని రూ. లక్ష అప్పు చేసి మరీ రాజమండ్రి వెళ్లిన చిదంబరానికి అక్కడ ఎలాంటి చేదు అనుభవాలు ఎదుర య్యాయి? అతనికి ఆ సమయంలో లీల ఎలా అండగా నిలిచింది? చిదం బరంగా బలపడిపోయిన తన పేరును తిరిగి సాల్మన్‌గా ఎలా పొందాడు? అనేది మిగతా కథ.

వైకల్యం మనసుకు కాదన్న

చాలామంది శారీరక దివ్యాంగులు సమాజం తమ పట్ల జాలిని చూపడాన్ని తట్టుకోలేరు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని ఎలాగైనా జయించాలనే పట్టుదల వారికి ఉంటుంది. అయితే కొంతమంది మాత్రం సమాజం నుంచి ఎదురయ్యే సూటిపోటి మాటలకు తట్టుకోలేక ఆత్మన్యూనతకు లోనవుతుంటారు. తమలో తాము మధన పడుతుంటారు. అలాంటి ఓ కుర్రాడి కథే 'చిదంబరం' సినిమా.

కథ విషయానికి వస్తే చాలా చిన్నది. కానీ దీని ద్వారా దర్శకుడు ఇవ్వాలనుకున్న సందేశం మాత్రం పెద్దది, గొప్పది. గోదావరి జిల్లాలోని ఓ గ్రామంలో నివసించే చిదంబరం (వంశీ తుమ్మల) అసలు పేరు సాల్మన్! కానీ అతనికి మెల్లకన్ను ఉండటంతో ఊళ్లో వాళ్లంతా 'కళ్ళు' చిదంబరంను దృష్టిలో పెట్టుకుని చిదంబరం అని పిలుస్తుంటారు. రానురానూ సాల్మన్‌కూ అలా పిలిస్తేనే పలకడం అలవాటై పోతుంది. తన అసలు పేరు ఏమిటో తనే మర్చి పోయే పరిస్థితికి వచ్చేస్తాడు. మెల్లకన్ను కారణంగా అవమానం ఎదురైన ప్రతిసారీ దేవుడు ఎందుకు తనని ఇలా పుట్టించాడా? అని బాధపడుతూ ఉంటాడు. అతని చిన్నప్పుడే అప్పులు తీర్చలేక తండ్రి ఆత్మహత్య చేసుకుంటాడు. దాంతో తల్లి (కల్పలత), కొడుకులే ఆ అప్పులు తీర్చుతూ జీవితాన్ని గడుపు తుంటారు. తండ్రి మరణం కారణంగా చిన్నప్పుడే చిదంబరం తాపీ పనికి వెళ్లడం మొదలు పెడతాడు. ఎప్పటికైనా మేస్త్రీ అవ్వాలని, చిన్నచిన్న కాంట్రాక్టులు చేస్తూ జీవితంలో ఎదగాలని అతను కోరుకుంటాడు. తన మెల్లకన్ను ఎదుటివారికి కనిపించకుండా ఎప్పుడూ కూలింగ్ గ్లాసెస్ పెట్టుకునే తిరుగు తుంటాడు. అదే ఊరికి చెందిన లీల (సంధ్య

గోదావరి జిల్లాలోని ఓ గ్రామంలో రెండు క్రైస్తవ కుటుంబాల మధ్య సాగే కథ ఇది. హీరో, హీరోయిన్లు ఇద్దరివీ క్రైస్తవ మూలాలున్న కుటుంబాలే. అయితే వాటిని అలా దర్శకుడు ఎందుకు చూపించాడనేది ద్వితీయార్ధంలో కానీ ప్రేక్షకులకు తెలియదు. సువార్త కూటములు, స్వస్థత కూటములు పేరుతో కొందరు క్రైస్తవ పాస్టర్స్ చేసే మోసాలను ఇందులో దర్శకుడు చూపించాడు. నడవలేని వారిని నడిపిస్తామని, అన్ని రకాల అనారోగ్యాలకు ప్రార్థనతో పరిష్కారాలు చూపిస్తామని అమాయకులైన వారిని పాస్టర్స్ ఎలా మోసం చేస్తుంటారో తెలిపారు. అలాంటి ఓ దొంగ పాస్టర్ మాయలో పడి హీరో తలకు మించిన భారం అని తెలిసి కూడా అప్పుగా తెచ్చిన రూ. లక్ష ఇచ్చి, ప్రార్థన ద్వారా తన మెల్లకన్ను పోగొట్టాలని కోరతాడు, డబ్బులు తీసుకున్న పాస్టర్ తనను మోసగించాడని తెలిసి, చివరి గోదాట్లో దూకి ఆత్మహత్యాయత్నం చేస్తాడు. అతన్ని కొందరు కాపాడతారు. ఆ తర్వాత తన స్నేహితుడి జీవితంలోని ఓ సంఘటన చూసిన తర్వాత సమస్యలకు పరిష్కారం చావు కాదని తెలుసు కుంటాడు. ఊరికి వెళ్లి తన తప్పుని తల్లికి, ప్రేమించిన లీలకు చెబుతాడు. వారు ధైర్యం చెప్పడంతో తిరిగి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తాడు. ఈ కథను దర్శకుడు వినయ్ రత్నం రాసుకున్న తీరు, తెరకెక్కించిన విధానం రెండూ హృద్యంగా ఉన్నాయి. పల్లెటూరి నేపథ్యంలో కథ సాగటంతో ఎలాంటి హంగు, ఆర్భాటాల జోలుకి వెళ్లాల్సిన అవసరం రాలేదు. ఆ రకంగా నిర్మాతలు పరిమితమైన బడ్జెట్‌లోనే ఈ చిత్రాన్ని నిర్మించారు.

నటీనటుల కొత్త వారైనా వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ తమ పాత్రలను చాలా సహజంగా పోషించారు. హీరో తల్లిగా కల్పలత, హీరోయిన్ తల్లిగా తులసి ఆ పాత్రల్లో ఒదిగి పోయారు. ఇతర ప్రధాన పాత్రలను గోపీనాథ్, శివ కుమార్ మట్టా, అరుణ్ కుమార్, నాయుడు మోరమ్, శంకరరావు తదితరులు పోషించారు. చందు రవి అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం చక్కగా ఉన్నాయి.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి పాడిన పాట సినిమాకు హైలైట్. పాటల సాహిత్యం ఎంతో అర్థవంతంగా ఉంది. మనిషి తనలోని లోపాలకు వెరవకుండా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనే మంచి సందేశం ఈ చిత్రంలో ఉంది. చిన్న చిన్న సమస్యల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడే వారికి ఈ చిత్రం మనో ధైర్యాన్ని ఇస్తుంది. పతాక సన్నివేశం ఊహకు అందేదే అయినా... మొత్తంగా సినిమా నడిచిన తీరు చక్కగా ఉంది. ఇటీవల కాలంలో ఓటీటీలో మలయాళ చిత్రాలు చూడటం అలవాటు పడిన వారికి అలాంటి ఓ సినిమాను చూస్తున్న భావనే కలుగుతుంది.

ఇందులోని నటీనటులు, సాంకేతిక నిపుణులు పెద్దంత పేరున్న వారు కాకపోవడంతో థియేటర్లలో ఈ సినిమా ఎంతకాలం ఆడుతుందన్నది అనుమానమే! అయితే ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన ప్పుడు కచ్చితంగా వీక్షకుల ఆదరణకు నోచుకునే అస్కారం ఉంటుంది. 'చిదంబరం' ద్వారా ఓ మంచి సందేశాన్ని ప్రేక్షకులకు ఇవ్వడానికి ప్రయత్నించిన దర్శకుడు జీవన రత్నం, నిర్మాతలు చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణారెడ్డి, పంపిణీ దారుడు వంశీ నందిపాటిని అభినందించాలి.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

1857
స్వరాజ్య
సమరానికి పునాది
ఆ నెత్తుటి
తర్పణకు నూరేళ్లు
RSS స్ఫూర్తితో
ఈ గ్రామం చేసిన
అద్భుతం ఇది
శివాజీ విగ్రహావిష్కరణకు
రాకుండా నెహ్రూని
అడ్డుకోవాలనుకుం
గురూజీ చేసారో
అమ్మ భాషకు
ఆదరణ
ఎంత?
జానకిరాముల
పరిణయం
ఆధ్యాత్మికతతోనే
ఆరోగ్యం
ఉగాది సారం
జాగృతి
TV
చేరండి
మిమ్మల్ని ఆలోచింపజేసే ఇంటర్వ్యూలు,
ఆసక్తిని రేకెత్తించే సామాజిక, సాంస్కృతిక అంశాలను
జాగృతి ఇప్పుడు యూట్యూబ్ ద్వారా అందిస్తోంది.
జాతీయ దృష్టికోణంతో వివిధ అంశాలపై
మంచి ఆలోచనలు మన ముందుంచుతోంది.
రండి, జాగృతి యూట్యూబ్ ఛానల్‌ను చూడండి, సబ్‌స్క్రైబ్
చేయండి, మీ అభిప్రాయాలు అందరితో పంచుకోండి.
www.youtube.com/@Jagrititv
చెప్పండి
మెచ్చండి
పంచండి

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 18

G. PULLA REDDY
DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

MEHDIPATNAM, HYDERABAD - 28

Ph : 23513154

English Medium Estd 1994 Co-Education

(A College Striving for Excellence in Quality Education)

COURSES OFFERED

- B.Sc (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)
- B.B.A
- B.Com (Computers Applications)
- M.Sc (Mathematics) (Physics)

WE HAVE : ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

For Details contact office between *10.00 A.M. & 5.00 P.M*

PRINCIPAL